అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
శుక్రవారం 21-7-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com
సంపుటి : 9 సంచిక : 201 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

ఆటవిక రాజ్యం..!

నగ్నంగా ఊరేగింపు...ఆపై లైంగికదాడి

- విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, మహిళా కమిషన్
- నష్ట నివారణ చర్యలలో రాష్ట్ర ప్రభుత్వం
- ప్రధాన నిందితుడి అరెస్ట్

మణిపూర్ ఘటనపై భారతావని దిగ్భ్రాంతి

హింసాకాండతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఉదంతంపై భారతావని యావత్తూ తీవ్ర దిగ్భ్రాంతిని, ఆందోళనను వ్యక్తం చేసింది. ఈ ఘటనను ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. ఈ దారుణంపై స్పందించిన సుప్రీంకోర్టు, జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా విచారణకు స్వీకరించాయి. రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమై 79 రోజులు గడిచినా స్పందించని ప్రధాని నరేంద్ర మోడీ ఎట్టకేలకు పెదవి విప్పారు. సంఘటనకు బాధ్యులైన వారిని వదిలి పెట్టబోమన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో మణిపూర్ ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు చేపట్టింది.

న్యూఢిల్లీ/ఇంఫాల్: మణిపూర్ మంటలు చల్లారటంలేదు. బీజేపీ మరింత ఆజ్యం పోస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే తాజా ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారికి ఉరిశిక్ష పడేలా చేస్తామని ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చెప్పారు. ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. మరోవైపు మహిళలను నగ్నంగా ఊరేగించిన దృశ్యాల వీడియోను సామాజిక మాధ్యమాల ...3లో



చురన్‌చంద్‌పూర్‌లో భారీ నిరసన

అసలేం జరిగిందంటే..

- వివస్త్రలను చేసి ఊరేగించారు
- ఒకరిపై సామూహిక లైంగికదాడి
- పోలీసులే అప్పగించారు !
- మణిపూర్ బాధిత మహిళల వెల్లడి

గువహటి : రెండు మాసాలుగా హింసాకాండ, అల్లర్లతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో బుధవారం రాత్రి వెలుగు చూసిన ఒక వీడియోపై దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు రగిలాయి. రాజకీయ పార్టీలు, నేతలే కాకుండా సుప్రీం కోర్టు కూడా తీవ్రంగా ...13లో

ఎట్టకేలకు పెదవి విప్పిన ప్రధాని

పార్లమెంట్ వెలుపల మీడియా ముందుకు..



13లో..



మణిపూర్ భవన్‌ను ముట్టడించిన ఐద్వా

న్యూఢిల్లీ : మణిపూర్‌లో కుకీ మహిళలను వివస్త్రను చేసి సామూహిక ఘోరాన్ని నిరసిస్తూ మహిళా సంఘాలు న్యూఢిల్లీలోని మణిపూర్ భవన్‌కు ర్యాలీ నిర్వహించాయి. గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ మార్గ్‌లోని ...13లో

చర్య తీసుకోండి.. లేకపోతే మేమే ఆ పనిచేస్తాం : సుప్రీం



మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన దృశ్యాలు బుధవారం సాయంత్రం ట్విటర్ సహా సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. బాధ్యులపై చర్య తీసుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ప్రభుత్వానికి సూచించారు. ఈ ఘటన తనను కలవరపరిచిందని అంటూ వీడియోను ప్రదర్శించడం రాజ్యాంగ వైఫల్యమేనని ...13లో

మోడీ మౌనమే కారణం : కాంగ్రెస్

మోడీ మౌనం, చేతకానితనం కారణంగానే మణిపూర్‌లో ఇలాంటి అరాచకాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్విట్టర్‌లో ...3లో

మణిపూర్‌పై చర్చించాల్సిందే

దద్దరిల్లిన పార్లమెంట్

ఉభయ సభలు వాయిదా


లోక్‌సభలో..

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజైన గురువారం మణిపూర్ హింసాకాండ, అమానవీయ ఘటనలపై నిరసనలతో ఉభయ సభలూ దద్దరిల్లాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించినట్టు కనిపిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో మోడీప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మణిపూర్ హింస సహా ఇతర అంశాలపై పట్టుబడుతూ ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగడంతో ఉభయసభలు అట్టుడికాయి. ఇతర సభా కార్యక్రమాలన్నీ రద్దు చేసి మొదటి అంశంగా మణిపూర్ హింసపైనే చర్చించాలని ప్రతపక్షాలన్ని పట్టుబట్టడంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగింది.లోక్ సభ సమావేశాలు ప్రారంభమైన తరువాత పంజాబ్‌లోని జలందర్ నుంచి ఎంపీగా గెలిపొందిన ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన సుశీల్ కుమార్ రింకూ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల దివంగతులైన సభ్యులకు నివాళులర్పించిన తరువాత లోక్ సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు "మణిపూర్, మణిపూర్..మణిపూర్ కాలిపోతుంది" అంటూ నినాదాల హెూరెత్తించాయి. ప్రతిపక్షాల ఆందోళన మధ్య సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

రాజ్యసభలో...

ఇటీవల మరణించిన ఎంపీ హరిద్వార్ దూబేకు రాజ్యసభలో నివాళులర్పించిన తరువాత సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కాంగ్రెస్ సహా అన్ని ప్రతిపక్ష పార్టీల సభ్యులు మణిపూర్ హింసపై చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ నిరాకరించడంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అత్యంత సున్నితమైన ఈ అంశం ప్రాధాన్యతగా తీసుకోవాలని, దీనిపై ప్రధాని సమాధానమివ్వాలని ప్రతిపక్ష నేత మల్లికార్జునఖర్గే డిమాండ్ చేశారు. ప్రధాని నోరు విప్పాలన్నారు. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో సభ మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. సభ తిరిగి మొదలైన తరువాత కూడా ...13లో

మణిపూర్‌లో శాంతి నెలకొల్పండి

హింసాకాండకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మణిపూర్‌లో గత ఎనిమిది వారాలుగా అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్న జాతుల హింస పరాకాష్టకు చేరిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. అందులో భాగంగా గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగికదాడికి పాల్పడి, ఇద్దరిని దారుణంగా హత్య చేయడాన్ని ఆ పార్టీ తీవ్రంగా ఖండించింది. దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు, ఆ రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించి శాంతియుత, సాధారణ పరిస్థితులు నెలకొనేలా సకల చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హింసాకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మణిపూర్‌లో పరిస్థితిని అదుపుచేయడంలో డబుల్ ఇంజన్ల బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇక్కడి పరిస్థితులపై వ్యాఖ్యానించడానికి, స్పందించడానికి కూడా దేశ ప్రధానికి ఇన్ని రోజులు పట్టడం శోచనీయమని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు సుప్రీంకోర్టు స్పందించి హింసను నివారించడానికి 'మీరు చర్యలు తీసుకుంటారా? మేము తీసుకోవాలా?' అంటూ ...13లో

కాంగ్రెస్‌లోకి గద్వాల

జడ్పీ చైర్‌పర్సన్ సరిత

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే



న్యూఢిల్లీ: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్‌లో పలువురు బీఆర్ఎస్ నేతలు చేరారు. గురువారం నిజామాబాద్‌కి చెందిన సునీల్ రెడ్డి, గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ...13లో

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మెన్‌గా రేవంత్

ప్రకటించిన ఏఐసీసీ వివరాలు 13లో


మాట్లాడుతున్న తపన్‌సేన్...

మోడీ దేశ విరోధి

మెజార్టీ మీడియా కార్పొరేట్ల చేతుల్లోనే

పేదలను లూటీ చేసి కార్పొరేట్లకు పంచుతున్న ప్రధాని

- క్రాస్ సబ్సిడీల పేరుతో పేదల సంక్షేమంలో కోత
- స్మార్ట్‌మీటర్లు పెట్టాలంటూ రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి
- మోడీ సర్కారు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 9,10 తేదీల్లో మహాపడావ్
- కార్మికులంతా జయప్రదం చేయాలి : సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ వివరాలు 5లో

ప్రకటనల కోసం

రూ.3,064.42 కోట్లు

మోడీ విదేశీ పర్యటనల కోసం రూ. 254.87 కోట్లు

- ఐదేండ్లలో ప్రజాధనం ఖర్చు : రాజ్యసభలో కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఐదేండ్లలో ప్రచారం చేసుకోవడానికి మోడీ సర్కార్ రూ.3,064.42 కోట్ల ప్రజాధనాన్ని ప్రకటనల కోసం ఖర్చు చేసింది. గురువారం రాజ్యసభలో ఒక ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2018-19 నుంచి 2023-24 (జులై 13 వరకు) మోడీ సర్కార్ ప్రకటనల కోసం ప్రింట్ మీడియాకు రూ.1,338.56 కోట్లు, ఎలక్ట్రానిక్ మీడియాకు రూ.1,273.06 కోట్లు, హెూర్డింగ్‌లు వంటి అవుట్ డోర్ ప్రకటనలకు రూ.452.8 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు.

ప్రధాని మోడీ విదేశీ పర్యటన ఖర్చు రూ. 254.87 కోట్లు

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత ఐదేండ్లలో విదేశీ ...5లో

రాష్ట్రాలతో సంబంధం లేదు

ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఓఎస్ పెన్షనర్లపై కేంద్రానికే అధికారం

- నిబంధనలను సవరించిన మోడీ సర్కారు

న్యూఢిల్లీ : ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, పెన్షనర్ల పదవీ విరమణ ప్రయోజనాలకు సంబంధించిన నిబంధనలను కేంద్రం సవరించింది. ఘోరమైన దుష్ప్రవర్తనకు పాల్పడినట్టు లేదా తీవ్రమైన ...13లో

విద్యాసంస్థలకు నేడూ సెలవు



- జీహెచ్ఎంసీ పరిధిలో ఎల్లుండి వరకు...
- విద్యాసంస్థలు,కార్యాలయాలకు వర్తింపు : సీఎం కేసీఆర్ ఆదేశం వివరాలు 5లో

జలకళ..

ప్రాజెక్టుల్లోకి భారీ వరద నిండుకుండల్లా చెరువులు

- పొంగి పొర్లుతున్న వాగులు, రాకపోకలకు అంతరాయాలు
- పునరావాస కేంద్రాలకు గిరిజన ముంపు ప్రాంతాల ప్రజలు
- గోదావరి ఉధృతితో భద్రాద్రిలో మొదటి ప్రమాద హెచ్చరిక
- నిలిచిన బొగ్గు ఉత్పత్తి

నవతెలంగాణ-విలేకరులు

రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలన్నీ నిండుకుండలా మారాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లన్నీ గండ్లు పడి రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది. పలుచోట్ల పొలాల్లో నీరు చేరడంతో మొక్క దశలో ఉన్న పంటలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో వరి నారుమడులు వరద నీటితో నిండిపోయాయి.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయయ్యాయి. ముఖ్యంగా నగరంలోని చందానగర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, నార్సింగి, గండిపేట, బండ్లగూడ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. శేరిలింగంపల్లిలోని రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తిగా వర్షపు నీటితో నిండిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ...13లో


ఏడుపాయల ఆలయం వద్ద...



అలసత్వం తగదు

భారీవర్షాల నేపథ్యంలో సీఎం కేసీఆర్ హెచ్చరిక

- భద్రాచలంలో సహాయచర్యల కోసం హైదరాబాద్ కలెక్టర్‌కు బాధ్యతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో అలసత్వం తగదని,గతంలో వరదల సమయంలో సమర్థవంతంగా పని చేసిన ...6లో

గ్రేటర్‌లోను భారీ వర్షాలు

లోతట్టు ప్రాంతాలు జలమయం


జంట నగరాల్లో ట్రాఫిక్ జామ్‌లతో కష్టాలు..

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో నగరం తడిసి ముద్దైంది. లోతట్టు కాలనీలు, శివారు బస్తీ ప్రాంతాలు జలమయమయ్యాయి. అపార్టుమెంట్ల సెల్లార్లలోకి వరద నీరు పోటెత్తింది. డ్రయినేజీలు, మ్యాన్‌హెూల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడగా, కవాడీగూడలో శిథిలావస్థకు చేరిన ఓ ఇల్లు కుప్పకూలింది. కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బేగంబజార్‌లోనూ పాత ఇండ్లు వర్షానికి నాని కూలిపోయాయి. రోడ్లన్నీ వర్షం నీటితో నిండటంతో ఎక్కడికక్కడ ...6లో

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము కొడంగల్: వికారాబాద్ జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు
ఎన్ఐటి.నెం.యంసికె/ఇ1/47/2022 తేది: 18.07.2023
పనిపేరు: వాటర్ సప్లయ్ నిర్వహణ (1) నెం. పనికి అంచనా మొత్తం రూ. 7.00 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం 19.07.2023 ఉదయం 11.00 గంటలకు బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం 24.07.2023 సాయంత్రం 4.00 గంటలకు అధికారి పేరు మున్సిపల్ కమీషనర్, మొబైల్ నెం. 9160999007, కొడంగల్ పురపాలక సంఘం, తదుపరి వివరాల కోసం-ప్రొక్యూర్‌మెంట్ @http://tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- కమీషనర్
పురపాలక సంఘం కొడంగల్
DIPR R.O.No. 4464-PP/CL/ADVT/1/2023-24, Dt. 20-07-2023

తెలంగాణ ప్రభుత్వం
నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్టేట్ యాక్ట్ ప్రకారం స్థాపితమైన యూనివర్సిటీ)
ఫోన్:040-23489000/9244, 040-23396552 పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ. www.nims.edu.in
పత్రికా ప్రకటన
నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
ఆర్‌సి నెం.పిఎల్-2/02/2022/ఎక్విప్‌మెంట్స్ టు ఎన్ఎస్ డిపార్ట్‌మెంట్/టెండర్ ఫైల్ తేది:15-07-2023
దిగువ పేర్కొన్న ఎండోస్కోపికల్ ఎక్విప్‌మెంట్స్ అనగా పీడియాట్రిక్ విభాగానికి న్యూరో ఎండోస్కోప్, న్యూరో సర్జరీ విభాగానికి అదర్ మరియు స్టీల్ ఆధారిత పిట్యూటరీ ప్రొక్యూర్‌మెంట్ కోసం నిమ్స్, హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ (www.eprocurement.gov.in) విధానం ద్వారా బిడ్లను ఆహ్వానిస్తున్నారు. ఒకవేళ తమరి సంస్థ పాల్గొనేందుకు ఆసక్తి కనబర్చినట్లయితే దయచేసి http://www.eprocurement.gov.in వెబ్‌సైట్ వద్ద సందర్శించగలరు.
సం/- మెడికల్ సూపరింటెండెంట్
DIPR R.O.No. 1073-DP/CL/ADVT/1/2023-24, Dt. 20-07-2023

ఫెరాన్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్
(CIN: U85100TG2008PTC059290)
Registered office address:Flat No. G-3, Ground Floor, H.No. 1-20-268 Kaizen Mirza White House, Rasoolpura, Begumpet, Secunderabad, Hyderabad, Telangana, India - 500003 ("The Company")
Email: saimummadims@gmail.com, Phone: +91 -9849025655
ప్రజలకు ప్రకటన ద్వారా సమాచారం
కంపెనీ యొక్క డైరెక్టర్ అయినటువంటి దిగువ సంతకందారు ఈ దిగువ నోటీసును ప్రజా సమాచారం నిమిత్తం జారీ చేయుటకు అధీకృతులని తెలియజేయునది.
ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క యాజమాన్యం మరియు నిర్వహణ 09, ఫిబ్రవరి,2023 ("ఎఫెక్టివ్ డేట్") తేదీ నుంచి మారినది.
శ్రీ మురళీ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ అండ్ షేర్‌హోల్డర్ మరియు శ్రీ సదానంద్ చావడి, డైరెక్టర్ అండ్ షేర్‌హోల్డర్ యొక్క పరస్పర చర్చ ద్వారా అవసరమైన మార్పులను లిఖితపూర్వకంగా సమ్మతిని పొందిన తదనంతరం శ్రీ సదానంద్ చావడికి, కంపెనీతో ఎటువంటి సంబంధం లేదు. 09, ఫిబ్రవరి,2023 [illegible]
[illegible]
ఇతర వర్తింపదగిన చట్టబద్ధమైన విభాగాలకు తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క యాజమాన్యం మరియు నిర్వహణ మారిందనే విషయాన్ని గమనించగలరని తెలియజేయనైనది.
ఫెరాన్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
సం/-
ముమ్మడి మధుసూధన్ రెడ్డి
డైరెక్టర్ (DIN 09845589)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 20-07-2023

VISHNU CHEMICALS LTD
CIN: L85200TG1993PLC046359
Regd off: H.No. 8-2-293/82/F/23-C, Plot No. 23, Road No. 8, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana – 500096, India Tel: +91-40-23327723, 040-23396817 Fax: +91-40-23314158.
Email: investors@vishnuchemicals.com, website: www.vishnuchemicals.com
30వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్, పుస్తక ముగింపు & డివిడెండ్
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఏజియం నోటీసులో ఇవ్వబడిన వ్యాపారాల సమీక్షకు విష్ణు కెమికల్స్ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క సభ్యుల ముప్పయవ (30వ) వార్షిక సర్వసభ్య సమావేశం ('ఏజియం' లేదా 'సమావేశం'), అనునది, రెండు విధాల ద్వారా, వీడియో కాన్ఫరెన్స్ ('వీసి') సదుపాయం/ ఇతర ఆడియో విజువల్ మాధ్యమాలు ('ఓఎవిఎం') ద్వారా శుక్రవారం, ఆగస్టు 11, 2023న ఉ॥ 11.00గం. (భా.కా.ప్ర)లకు, ఎంసిఎ సర్క్యులర్స్& సెబీ సర్క్యులర్స్ ఆధారంతో ఏజియం నోటీసు యొక్క భౌతిక కాపీల పంపుట కావలసినప్పటి నుండి కంపెనీ లేదా రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ('ఆర్‌టిఏ') మరియు డిపాజిటరీస్‌తో ఎవరి ఇమెయిల్ చిరునామాలు రిజిస్టర్‌చేసిన అట్టి సభ్యులకు, ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే బుధవారం, జులై 19, 2023 (డిస్పాచ్ పూర్తి అయిన తేది)న ఆర్థిక సం॥ 2022-23 కొరకు సమీకృత వార్షిక నివేదికకు లింకుతోపాటు 30వ ఏజియం యొక్క నోటీసును కంపెనీ పంపించింది. మే 12, 2020, జనవరి 15, 2021 మరియు మే 13, 2022 [illegible]
[illegible] www.bseindia.com & www.nseindia.com [illegible] www.evotingindia.com [illegible] helpdesk.evoting@cdslindia.com [illegible] 1800 22 55 33 [illegible] www.bigshareonline.com [illegible] https://www.bigshareonline.com/investorRegistration.aspx [illegible] bsshyd@bigshareonline.com/ investors@vishnuchemicals.com [illegible]
For Vishnu Chemicals Limited
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: జులై 20, 2023
M.No. F8466

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, వరంగల్, 2-6-1045/1/బి, KLN రెడ్డి కాలనీ, హనుమకొండ.
నోటిఫికేషన్
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయము వరంగల్ వారు మెదక్, నల్గొండ మరియు వరంగల్ పూర్వపు జిల్లాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన (03 పోస్టులు) బిజినెస్ కరస్పాండెంట్‌లను పర్యవేక్షించడానికి బిజినెస్ కరస్పాండెంట్ సూపర్‌వైజర్‌ను నియమించుట కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. దరఖాస్తులను సమర్పించుటకు చివరి తేది: 28.07.2023. దరఖాస్తు ఫారం, ఎంపిక ప్రక్రియ మరియు నిబంధనల కొరకు www.centralbankofindia.co.in లో "రిక్రూట్‌మెంట్"ను సందర్శించండి. దరఖాస్తులను rdwararo@centralbank.co.in కు మెయిల్ ద్వారా సమర్పించవలెను. లేదా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, వరంగల్‌కు పోస్ట్ ద్వారా పంపవలెను. Note: Interview Tentative date: 03.08.23 సం/- రీజనల్ హెడ్

AUROBINDO
A fully integrated pharma company, Aurobindo Group is recognized among the top 2 companies in India in terms of consolidated revenues. Aurobindo Group exports to over 150 countries across the Globe with more than 90% of its revenues derived from international operations. To work at various Units situated in Andhra Pradesh and Telangana, Aurobindo Group of Companies and Its Subsidisers requires:
Welfare Officer: Graduates with Post-Graduate Degree / Diploma in Industrial Relations, Personnel Management & Labour Welfare and should be qualified under Sec. 49 of Factories Act 1948 and Rule 76 (b) of Factories Rules 1950, applicable for both Telangana and Andhra Pradesh.
Suitable candidates can send their CVs to
hrapi@aurobindo.com with in 15 days.

కార్పొరేట్ డెటార్‌ను గోయింగ్ కన్సర్న్ విధానం ద్వారా విక్రయించేందుకు ప్రకటన
మెసర్స్ ఆస్టర్ ప్రయివేట్ లిమిటెడ్
ప్లాట్ నెం.141/1, ఫేజ్-2, ఐడిఎ, చర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500051.
లిక్విడేటర్: నరేన్‌షెత్, నెం. IBBI/IPA-001/IP-P00133/2017-18/10275
లిక్విడేటర్ కార్యాలయం: టాటా రోడ్ నెం.1, ఒపేరా హౌస్, చార్నీ రోడ్డు (ఈస్ట్), ముంబయి-400004.
Email: cirp@asterco.in / mkindia58@gmail.com / nvsheth@mkindia.com
ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 32(ఇ)& 32ఎ ప్రకారం మెసర్స్ ఆస్టర్ ప్రయివేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) కార్పొరేట్ డెటార్ యొక్క విక్రయాన్ని గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి ద్వారా నియమించబడిన లిక్విడేటర్ ద్వారా ఐఎ(ఐబిసి)/259/2021లో సిపి(ఐబి) నెం. 199/7/హెచ్‌డిబి/2019, తేది:22-09-2021 ప్రకారం గోయింగ్ కన్సర్న్ విధానం ద్వారా నిర్వహించనున్నారు. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ https://eauctions.co.in ద్వారా విక్రయాన్ని నిర్వహించనున్నారు.
కార్పొరేట్ డెటార్ యొక్క విక్రయం గోయింగ్ కన్సర్న్ విధానం ద్వారా 19, ఆగస్టు,2023 (మ.గం.12-00 నుంచి గం.1-00 వరకు) అపరిమితమైన 5 నిమిషాల విడిలో ఒక్కొక్కటి నిర్వహించబడును.

క్ర. సం.	ఆస్తుల యొక్క వివరాలు	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్)	ధరావత్తు (ఇఎండి) రూ.	బిడ్ పెంపు మొత్తం రూ.ల్లో
1	ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 32(ఇ)& 32ఎ ప్రకారం కార్పొరేట్ డెటార్ యొక్క విక్రయం "ఎక్కడ ఎలా ఉందో" ప్రాతిపదికన నిర్వహించబడును.	263,00,00,000	26,30,00,000	25,00,000

అర్హతకు సంబంధించిన డాక్యుమెంట్ల యొక్క సమర్పణకు చివరి తేది: 04, ఆగస్టు, 2023
సమాచారం పంచుకునేందుకు, సైట్ సందర్శన, చర్చా సమావేశాలకు చివరి తేది: 12, ఆగస్టు, 2023
ఇఎండి సమర్పణకు చివరి తేది: 17, ఆగస్టు, 2023
ఇ-వేలం యొక్క షరతులు మరియు నిబంధనలు దిగువ విధంగా ఉన్నవి:
1) ఇ-వేలాన్ని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" "ఎక్కడైతే ఉన్నదో అదేవిధంగా" ప్రకారం ఎలాంటి రకాలైన వారంటీలు మరియు ఇండెమినిటీలను సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ లింక్‌స్టార్ ఇన్ఫోసిస్ ప్రయివేట్ లిమిటెడ్ (https://eauctions.co.in/) శ్రీ ఇష్తియాక్ అహ్మద్ & శ్రీ కమలేష్ పిపాలియా, ఇ-మెయిల్: admin@eauctions.co.in సంప్రదించాల్సిన నెంబర్: 9870099713.
2) ప్రాసెస్ మెమోరాండమ్‌లో పేర్కొన్న విధంగా బిడ్ డాక్యుమెంట్లను లిక్విడేటర్‌కు ఇ-మెయిల్ ద్వారా మరియు హార్డ్ కాపీతో పాటుగా సమర్పించాల్సి ఉంటుంది. బిడ్ ఫామ్ మరియు ప్రాసెస్ మెమోరాండమ్‌లో ఇ-వేలం యొక్క విధానం పొందుపర్చబడినది మరియు దీన్ని https://eauctions.co.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ https://eauctions.co.in ద్వారా [illegible]
3) [illegible] cirp@asterco.in/nvsheth@mkindia.com [illegible]
4) [illegible] 921020044126539 [illegible]
5) [illegible] cirp@asterco.in/nvsheth@mkindia.com [illegible]
6) ఇ-వేలం యొక్క టైమ్‌లైన్‌తో పాటుగా ప్రాసెస్ మెమోరాండమ్‌లోని షరతులు మరియు నిబంధనలను పొడిగించవచ్చును/డిఫర్ చేయడం/రద్దు మరియు/లేదా సవరించడం వంటి కార్యకలాపాలు చేయాలంటే లిక్విడేటర్‌కు హక్కు ఉంటుందని తెలియజేయనైనది. లిక్విడేషన్ విధానంలో సజావుగా నిర్వహించే క్రమంలో వేలం యొక్క ఏదైనా క్రమంలో ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే బిడ్లకు సంబంధించి ఎలాంటి కారణం చూపకుండానే రద్దు చేసే అధికారం కూడా లిక్విడేటర్‌కు ఉంటుందని తెలియజేయనైనది.
సిఎ నరేన్ షెత్
లిక్విడేటర్-ఆస్టర్ ప్రయివేట్ లిమిటెడ్
తేది:21, జులై, 2023
ప్రదేశం: హైదరాబాద్
Reg.No. IBBI/IPA-001/IP-P00133/2017-18/10275

'ఉమ్మడి వరంగల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ని గల ఐదు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీల తో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్ దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం రెడ్ అలెర్ట్ ప్రకటించిన తరుణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నమోద వుతున్న వర్షపాతం, అత్యవసర పరిస్థి తుల్లో రెస్క్యూ టీమ్స్, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు అంశాలపై సమీక్షించారు.

GRANULES
Granules India Limited
Reg Off: 2nd Floor, 3rd Block, My Home Hub, Madhapur, Hyderabad - 500 081 (TS) Phone: +91-40-69043500 Fax: +91-40-23115145 URL: www.granulesindia.com E-mail: investorrelations@granulesindia.com CIN: L24110TG1991PLC012471
సవరణ
తేది: 20.07.2023న ప్రచురించిన గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ప్రకటనలో 32వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) తేది: 10 ఆగస్టు, 2023 (గురువారం మ. 3.00 గంటలకు (ఐఎస్‌టి)గా సాంకేతిక కారణాల ప్రచురించబడినది. కావున దీనిని (గురువారం మ. 3.30 గంటలుగా) సవరించి చదువుకొనగలరు. ఈ ప్రకటనలోని ఇతర వివరాలలో ఎలాంటి మార్పు లేదు.
గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ కొరకు
సం/- చైతన్య తుమ్మల
కంపెనీ సెక్రటరీ

NETTLINX
YOUR POWER TO COMMUNICATE
NETTLINX LIMITED, # 5-9-22, Flat No. 303, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad-500 063, Telangana, India. Tel: 23232200, Fax: +91-40-23231610
E-mail: secretarial@nettlinx.org
Website: www.nettlinx.com
CIN Number: L67120TG1994PLC016930
ప్రకటన
[illegible] 27.జులై, 2023 [illegible] www.Nettlinx.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్, బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద, ఎంఎస్ఇఐ లిమిటెడ్ వెబ్‌సైట్: www.msei.in పై కూడా అందుబాటులో ఉంటాయి.
For M/s. NETTLINX LIMITED
సం/- సాయిరామ్ గుండిబోట
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 20-07-2023

PUBLIC NOTICE
This is to inform the public in general that my client P. Siva Mohan Reddy, R/o. Alphine Towers, Raj Bhavan Road, Hyderabad, Cell No. 98495 20207, he have lost my original sale deed bearing document No.3618/1989-90, dt:26-03-1990 in in respect of my property in situated in Sy.No.1059/2A1 Bin Ootacarnundalam Town, Neelagiri District, having purchased the same from Mrs. Manickammal, W/o. K.Kulla Gowder of Kundha Bockatty village, while travelling from Gandhi Nagar to RTC X Road on two wheeler he lost his Original Sale Deed 13-07-2023. If any person find the said original sale deed kindly hand over the same to the undersigned at the above mentioned address.
T. Deepak Raj Reddy, Advocate
3-6-355, Papa Reddy Plaza, Basheerbagh, Hyderabad – 500029. Cell : 9848933567

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
ORIX
(ఇంతకుముందు ఒఎఐఎస్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నెం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి (ఈస్ట్), ముంబయి-400 059
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో విఫలం అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారికే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదీల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం	నోటీసు తేది	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు
1	LN000000016075	ఎస్ఎంఇ సెక్యూర్డ్ లోన్	1. తల్లారి సునీత 2. రాధా మణి ముక్కా 3. సాయి వసుధ ఫిల్లింగ్ స్టేషన్	రూ. 34,54,183.39/-	17.07.2023	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.202,రెండో అంతస్తు, విస్తీర్ణం 997చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణం 30చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 721చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 1302చ.గ. ఇంటి నెం.3-6-680, 10వ వీధి, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029 మరియు హద్దు లు: తూర్పు: మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్& ఫ్లాట్ నెం.201, దక్షిణం: ఓపెన్ టు స్కై

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా,ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొదలగు వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధించబడినారు.
సం/-
అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
తేది:17-07-2023
ప్రదేశం: హైదరాబాద్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన
ICICI Bank
బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.
ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మురికినేత్ వి నర్సింహ బాబు/ దడితోట మంజుల/ LBANA00001468195	ఆస్తికి సంబంధించి ఆర్‌డి అండ్ ఎస్ఆర్‌డి అనంతపూర్, కక్కలపల్లి గ్రామ పొలం, అనంతపూర్ మున్సిపల్ ఏరియా, అనంతపూర్ మండలం& జిల్లా, వార్డు టిఎస్ నెం.విస్తీర్ణం విస్తీర్ణం విస్తీర్ణం హెచ్.ఎస్. ప్లాట్ ఎ.-గు. ఎ.-గు. ఎ.-గు. ప్లాట్ నెం.4 53-2 1-72 పికి 0.08శాతం పికి 0-04.40 0.0176 13-14, న్యూ-4 ప్రస్తుతం-6 రెండు ప్లాట్లు, దీని యొక్క హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.14లోని మిగతా విస్తీర్ణంలోని రామాంజనేయులు యొక్క ప్లాట్, దక్షిణం: రోడ్డు, పడమర: అదే ప్లాట్‌లోని మిగతా విస్తీర్ణం, సదరు ప్లాట్ డోర్ నెం.6-1-990 షేక్ కరీముల్లాకు విక్రయించడం జరిగింది, ఉత్తరం: సుందరం యొక్క స్థలం, కొలతలు: తూర్పు-పడమర: 27 అడుగుల వెడల్పు లేదా 8.23మీటర్లు, దక్షిణం-ఉత్తరం: 71 అడుగులు లేదా 21.64మీటర్లు/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:15-07-2023	29.12.2022 Rs. 9,27,056.00/-	అనంతపూర్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్
తేది:21, జులై, 2023
ప్రదేశం: హైదరాబాద్

ఉత్తర తెలంగాణ జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎస్ శాంతికుమారి అత్యవసర సమావేశం



ఉన్నతాధికారులు, కలెక్టర్లతో అత్యవసర సమావేశంలో సీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రానున్న 48 గంటల్లో రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సంబం ధిత జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉం డాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందనీ, దక్షిణ తెలంగాణ జిలాల్లో ఒక మోస్తరు వర్షం ఉంటుందని ఆమె తెలిపారు.

అందువల్ల అత్యవసర పరిస్థితుల్లో, సహాయపడేందుకు వీలుగా వరంగల్, ములుగు, కొత్త గూడెం జిల్లాల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందా లను అందుబాటులో ఉంచామని వివ రించారు. హైదరాబాద్‌లోనూ 40 మందితో కూడిన ఒక బందం సిద్ధం గా ఉందని సీఎస్ తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏవిధమైన నష్టం వాటిల్లలేదని, ముఖ్యంగా చెరువులు, కుంటలకు నష్టం వాటిల్లలేదని, గ్రామీణ ప్రాంతాలలో రహదారుల పరిస్థితి కూడా మెరుగ్గానే ఉందని వివరించారు. భారీ వర్షాల నేపథ్యం లో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై సీఎస్ గురువారం హైదరాబాద్‌లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లోనూ 50 శాతం నీటి నిల్వలు మాత్రమే ఉన్నందున భారీ వరద వచ్చినా ఇబ్బందిలేదని అన్నారు.

అన్ని రిజర్వా యర్లు, చెరువుల వద్ద ముందు జాగ్రత్త చర్యలను చేపట్టినట్టు ఆమె తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి 41.3 అడుగుల మేర ప్రవహిస్తున్నదని, రాత్రికి ఒకటో ప్రమాద సూచీ జారీ అయ్యే అవకాశం ఉందని, అప్రమత్తం గా ఉండాలని సూచించారు. సమా వేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్య దర్శులు అథర్ సిన్హా, రజత్ కుమార్, సునీల్ శర్మ, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగ రేణి సీఎండి శ్రీధర్, విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘు నందన్ రావు, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ శాఖ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, ఈఎన్ సీ గణపతి రెడ్డిలతోపాటు ట్రాన్స్‌కో, నీటిపారుదల, పంచా యితీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఈఎన్‌సీలు పాల్గొన్నారు.

అమిత్ షా జోక్యం చేసుకోవాలి

మణిపూర్‌ను పరిరక్షించాలి : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని మణిపూర్‌ను పరిరక్షించాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కె.తారకరామారావు డిమాండ్ చేశారు. ఆ రాష్ట్రంలో కుకీ మహిళల పట్ల సంఘవిద్రోహ శక్తులు భయానక హింసకు పాల్పడటం పట్ల ఆయన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ట్వీట్ చేశారు. అక్కడి పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయనీ, వెంటనే వాటిని చక్కదిద్దేందుకు కార్యాచరణ చేపట్టాలని కోరారు.' తాలిబన్లు.... మహిళలు, చిన్నారుల పట్ల అగౌరవంగా వ్యవహరించినప్పుడు భారతీయులుగా ఆ చర్యలను వ్యతిరేకించాం. మన సొంత దేశంలో మెయితీ సంఘవిద్రోహ శక్తులు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ, లైంగికంగా వేధిస్తున్న అనాగరిక చర్య సాధారణ ఘటనగా ఇక్కడ కనిపిస్తున్నది. మణిపూర్‌లో భయంకరమైన హింస, శాంతి, భద్రతలు పూర్తిగా క్షీణించిన పరిస్థితి పట్ల కేంద్ర ప్రభుత్వం మౌనం వహించింది. ఆ రాష్ట్రంలో ప్రతిదీ ధ్వంసమవుతుంటే ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్కడున్నారు?. మణిపూర్‌ను రక్షించేందుకు మీ పూర్తి సమయాన్నీ, శక్తిని వెచ్చించాలి.....' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

మణిపూర్‌లో నెలకొన్న తీవ్రమైన అత్యవసర పరిస్థితిని వెంటనే చక్కదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. నాగరిక సమాజంలో ఎంత మాత్రం సహించలేని విధంగా కుకీ మహిళల పట్ల దాడులు, వారి గౌరవానికి భంగం కలిగించే ఘటనలను వెంటనే నిలువరించాలని సూచించారు. మణిపూర్‌లో శాంతి, భద్రతల పునరుద్ధరణకు ప్రాధాన్యతనివ్వాలని కేటీఆర్ కోరారు. కేంద్ర ప్రభుత్వ మౌనం ప్రభావిత సామాజిక వర్గం, పౌరుల నిస్పృహకు కారణమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యత గల భారతీయ పౌరులుగా, హింసకు వ్యతిరేకంగా బాధితుల మతం, సామాజిక వర్గంతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరి భద్రత, గౌరవాన్ని కాపాడటం అందరి సమిష్టి బాధ్యత అని గుర్తుచేశారు. మణిపూర్‌ను కాపాడేందుకు, అక్కడి ప్రజలకు న్యాయం, భద్రత కల్పించేందుకు ఉన్నతస్థాయి అధికార యంత్రాంగ జోక్యం తక్షణావసరమని కేటీఆర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

బహిరంగ ప్రకటన
ICICI Home Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400 051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400 059.
బ్రాంచ్ చిరునామా: పార్-ఎ, రెండో అంతస్తు, ఎంబిఐ, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియూ ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072.
బ్రాంచ్ చిరునామా: హైదరాబాద్ ఎన్‌డిఎంఎ-బ్రాంచ్.
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. అయితే, అవి బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్ & చిరునామా	సెక్యూర్డ్ అసెట్ యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి	నోటీసు పంపిన తేది/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	ఎస్. నిరంజన్‌కుమార్ దామోజిపురపు (రుణగ్రహీత), దామోజిపురపు పల్లవి (సహ-రుణగ్రహీత), ఇంటి నెం.6 95 18 92, హుడా కాలనీ, ఓల్డ్ పోలీస్ స్టేషన్ దగ్గర, చందానగర్, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500050. LHKKY00001321905	6-95/18/ఎ1, ఎ1 ఫ్లోర్, ఫ్లాట్ నెం.ఎ1, శ్రీ నిలయం, ప్లాట్ నెం.295, ఎంఐజి, ఫేజ్-2, హుడా కాలనీ, శేరిలింగంపల్లి మండలం, జిహెచ్‌ఎంసి సర్కిల్, చందానగర్ గ్రామం, 366 మరియు 367, హైదరాబాద్-500050. హద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: పార్కింగ్ ఏరియా, తూర్పు: కారిడార్, పడమర: కారిడార్.	15-06-2023 Rs. 26,05,484/-	03/06/ 2023
2.	సిహెచ్. వెంకట కృష్ణా రెడ్డి (రుణగ్రహీత), చింతపల్లి శేషరత్నం (సహ-రుణగ్రహీత),ఫ్లాట్ నెం.1102, శ్రీ సాయి క్షేత్ర నిలయం, బాచుపల్లి,హైదరాబాద్, తెలంగాణ-500090. LHHDA00001475655	ఫ్లాట్ నెం.305, మూడో అంతస్తు, శ్రీ సాయి బాలాజీ ఎన్‌క్లేవ్, ప్లాట్ నెం.202, దుండిగల్ గండిమైసమ్మ మేడ్చల్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ ఎస్ఎ, హైదరాబాద్, తెలంగాణ-500019.	15-06-2023 Rs. 1,17,390	08/06/ 2023
3.	సిహెచ్. వెంకట కృష్ణా రెడ్డి (రుణగ్రహీత), చింతపల్లి శేషరత్నం (సహ-రుణగ్రహీత),ఫ్లాట్ నెం.1102, శ్రీ సాయి క్షేత్ర నిలయం, బాచుపల్లి,హైదరాబాద్, తెలంగాణ-500090. LHHDA00001475652	ఫ్లాట్ నెం.305, మూడో అంతస్తు, శ్రీ సాయి బాలాజీ ఎన్‌క్లేవ్, ప్లాట్ నెం.202, దుండిగల్ గండిమైసమ్మ మేడ్చల్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ ఎస్ఎ, హైదరాబాద్, తెలంగాణ-500019.	15-06-2023	08/06/ 2023

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది:21,జులై, 2023
ప్రదేశం : హైదరాబాద్

MIC Electronics Limited
CIN: L31909TG1988PLC008652
Regd. Off: Plot No. 192/B, Phase-II, IDA, Cherlapally, Rangareddi, Hyderabad, Telangana-500051.
Ph: +91 40 27122222, +91 40 27133333., Website: www.mic.co.in, Email id: cs@mic.co.in.
30 జూన్ ,2023తో ముగిసిన త్రైమాసికం యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు
(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-06-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30-06-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥ 31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	8.48	11.73	2.66	24.85
2	కాలపరిధి కోసం నికర లాభం(నష్టం) (పన్ను ముందు,అసాధారణ ఐటెమ్స్)	1.23	2.43	(1.24)	0.26
3	కాలపరిధి కోసం నికర లాభం(నష్టం) (పన్ను ముందు,అసాధారణ ఐటెమ్స్ తర్వాత)	1.23	2.43	(1.24)	0.26
4	కాలపరిధి కోసం నికర లాభం(నష్టం) (పన్ను తర్వాత,అసాధారణ ఐటెమ్స్ తర్వాత)	1.24	2.43	(1.24)	0.25
5	కాలపరిధి కోసం సమగ్ర ఆదాయం (కంప్రైజింగ్ లాభం/ నష్టం)కాలపరిధి కోసం (పన్ను తర్వాత)మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)	1.24	2.43	(1.24)	0.25
6	పెయిడ్‌అప్ ఈక్విటీ వాటా మూలధనం (ఒక్కో వాటా ముఖ విలువ రూ.2/- చొప్పున)	44.29	44.29	44.29	44.29
7	ఇతర ఈక్విటీ	NA	NA	NA	18.73
8	వాటా ఒక్కింటికి ఆదాయం రూ.2/-చొప్పున (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్లు) బేసిక్, డైల్యూటెడ్ (రూ.ల్లో)	0.06	0.11	(0.06)	0.01

ఎంఐసి ఎలక్ట్రానిక్ లిమిటెడ్ యొక్క స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ డేటాకు సంబంధించి

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-06-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30-06-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥ 31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుంచి మొత్తం ఆదాయం	7.19	3.73	1.43	7.80
2	పన్ను కంటే ముందు లాభం	1.24	2.43	(0.79)	0.15
3	పన్ను వ్యయాలు	-	-	-	-
4	పన్ను తర్వాత నికర లాభం	1.24	2.43	(0.79)	0.15

ముఖ్యాంశాలు:
1. 30,జూన్,2023తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షింపబడినవి మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 20,జులై,2023 తేదీన నిర్వహించిన వారి యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క సమావేశంలో ఆమోదించబడినవి. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33ప్రకారం చట్టబద్ధమైన ఆడిటర్లు వీటి యొక్క ఫలితాలపై పరిమిత రివ్యూ నిర్వహించారు.
2) ఎల్ఓడిఆర్ రెగ్యులేషన్స్‌లోని నిబంధన 33 ప్రకారం త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌వద్ద దాఖలు చేయబడినవి, వీటికి సంబంధించిన సారాంశం పైవిధంగా చూపబడింది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద మరియు www.nseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.mic.co.in వద్ద చూపబడినవి.

By order of the Board
For **MIC Electronics Limited**
Sd/-
Mr Kaushik Yalamanchili
Managing Director
DIN: 07334243
Place : Hyderabad
Date : 20.07.2023

60 శాతానికి పైగా అద్దె భవనాలే..

బాత్రూంలు, స్నానాల గదుల్లేక విద్యార్థుల అవస్థలు



- మెనూ ప్రకటించినా విడుదలలో జాప్యం
- నోట్ బుక్స్, దుప్పట్లు ఇతర సౌకర్యాల కోసం ఎదురు చూపులు
- ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందులు
- వంట సరుకులకూ టెండర్లు పిలవని వైనం
- పట్టించుకోని ప్రభుత్వం
- ఇదీ రాష్ట్రంలో గురుకులాల దుస్థితి

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

రాష్ట్రంలో 60శాతానికి పైగా సంక్షేమ గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల వసతి గృహాల స్వభావం లేని భవనాలు కావటంతో అవి సమస్యలకు నిలయాలుగా మారాయి. ఈ సమస్యలు విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్నాయి. పరిష్కారానికి పూనుకోవాల్సిన సర్కార్ మీనమేషాలు లెక్కిస్తున్నది. మాటలు ఘనం..చేతలు శూన్యమన్నట్టుగా గురుకులాల నిర్వహణ ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొన్నటి దాకా అధికారులు, సిబ్బంది దశాబ్ది ఉత్సవాల్లో నిమగ్నం కావటం మూలంగా ఈ ఏడాది చేయాల్సిన రిపేర్లు చేయలేకపోయామని కొన్ని చోట్ల నిర్వహకులు చెబుతున్నారు. దీంతో ఊడిపోయిన బాత్రూం తలుపులు, పగిలిన కిటికీలు, తిరగని ఫ్యాన్లు, పాడైన నల్లా ట్యాపులు, సెప్టిక్ ట్యాంకు సమస్యలు..ఇలా ఒక్కటేమిటి? ఇలా అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయి.

అద్దె భనాలే దిక్కా..?

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకుల సొసైటీల పరిధిలోని సుమారు 650 గురుకులాలు అద్దెభవనాల్లోనే ఉన్నాయి. నిర్వహణ కోసం ఒక్కో గురుకులానికి నెలకు రూ. 20వేల చొప్పున ఇస్తున్నా.. అవి విద్యార్థుల కనీస అవసరాలను తీర్చలేకపోతున్నాయి.ఈ విషయం ఇప్పటికే సర్కారు దృష్టిలో ఉన్నది. ఇదిలా ఉంటే..ప్రతి ఏటా తరగతులను అప్‌గ్రేడ్ చేస్తూ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా మారుస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటిస్తున్నది. అయితే ఆయా కళాశాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఆడంబరంగా నిర్ణయాలు తీసుకోవటం వల్ల ప్రయోజనం చేకూరటం లేదని విద్యార్థులు చెబుతున్నారు.

ఘనమైన మాటలు..

'రాష్ట్రంలో గురుకులాల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. ఒక్కోవిద్యార్థిపై ఏటా రూ. లక్షా 25 వేలు ఖర్చు చేస్తున్నాం' సంక్షేమ పథకాలపై చర్చ సందర్భంగా ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాటలివి. ఏడాదికి సుమారు రూ. 5వేల కోట్లకు పైగా విద్యార్థులపై ఖర్చు చేస్తున్నట్టు వారు వెల్లడిస్తున్నారు. అయితే కొన్ని గురుకులాలపై కేంద్రీకరించి, అక్కడ తగిన రిజల్ట్ రాబట్టి, వాటిని చూపించి.. మొత్తం గురుకులాలు వాటిలాగే ఉన్నట్టు ప్రభుత్వం ప్రచారం కల్పిస్తున్నదనే విమర్శలున్నాయి. వాస్తవంలో కూడా ఎక్కువ గురుకులాలు సమస్యల కేంద్రాలుగా మారాయి. అద్దె భవనాల్లో ఇరుకు గదులు, విశాలంగా గదులు లేకపోవటంతో పిల్లలు అవస్థలు పడుతున్నారు. ఒక్కో గదిలో ఒక్కో గదిలో 12 నుంచి 20మంది విద్యార్థులు ఉంటున్నారు. ఆటస్థలాలు లేకపోవటంతో పాటు . బాత్రూంల ఇక్కట్లు, మరుగుదొడ్ల కష్టాలు.. మంచినీటి వెతలు, ఆరుబైట స్నానాలు, బోధకుల లేమి, నియమ బద్ధంగా సాగని చదువులు... వెరసి గురుకుల హాస్టళ్లలో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు.

పెరిగిన ధరలు.. నాణ్యత లేని మెనూ...

గురుకులాలకు సంబంధించి మెనూ చార్జీలను పెంచుతున్నట్టు ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. కానీ..ఆచరణలో మాత్రం అది అమలు కావటం లేదు. ఇదేందని అడిగితే..ప్రభుత్వం ఇంకా జీవో విడుదల చేయలేదని నిర్వహకులు చెబుతున్నారు. రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయి. 2014 నాటి ధరలతో పోల్చి చూస్తే..ఇప్పుడు 300శాతానికి పైగా ధరలు పెరిగాయి. పెరగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని విద్యార్థులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. పైగా 2014లో ఉన్న ధరల ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నది. దీంతో ఆహారంలో నాణ్యత తగ్గింది. పౌష్టికాహారం ప్రచారపటాటోపంగా మారింది. నీళ్ల చారు, పలచటి పప్పు, అప్పుడప్పుడు కూరగాయల భోజనం, ఎక్కువగా సాంబారు, పప్పు వండి వారుస్తున్నారని విద్యార్థులు వాపోతున్నారు. మాంసం ధరలు బాగా పెరిగాయి. దీంతో వారానికి రెండు సార్లు పెట్టాల్సిన మాంసాహారాన్ని కూడా కనా కష్టంగా పెట్టాల్సి వస్తున్నదని నిర్వాహకులు చెబుతున్నారు.మరో పక్క వంట సరుకులకు నేటికీ టెండర్లు పిలవలేదు. దీంతో నిర్వహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉపాధ్యాయుల కొరత..బోధన సమస్యలు..

సాధారణ పాఠశాలలకంటే..గురుకులాల్లో ఉపాధ్యాయుల కొరత మరింత ఎక్కువగా ఉంది.ముఖ్యంగా బీసీ గురుకులాలను ఈ సమస్య ఎక్కువగా వేదిస్తున్నట్టు తెలుస్తున్నది.పార్ట్‌టైం, గెస్ట్‌ఫ్యాకల్టీల రిక్రూట్ మెంట్‌ను కూడా ఇప్పటి వరకూ చేయలేదు. దీంతో అన్ని తరగతులకు సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు సతమతమవుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేస్తున్నట్టు ప్రకటించింది. కానీ..ఇప్పటికే తరగతులు ప్రారంభం కావటంతో విద్యార్థులకు తగిన విధంగా బోధన అందటం లేదని వారు వాపోతున్నారు. మరో పక్క నేటికీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, దుప్పట్లు, పెట్టెలు, అందలేదు. వర్షాలు కురుస్తుండటంతో చలికి విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. సర్కారు నిర్లక్ష్యం మూలంగా పిల్లల గోసను చూడలేక తల్లిదండ్రులే..కప్పుకోవటానికి చద్దర్లు.. పెట్టెలు, తక్షణం కావాల్సిన నోట్ పుస్తకాలు కొని ఇస్తున్నట్టుగా తెలిసింది. ప్రభుత్వం నుంచి రావాల్సిన స్టడీ మేటీరియల్ ఎప్పుడొస్తాయా? అని ఎదురు చూస్తున్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం.. తాళ్ల నాగరాజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రాష్ట్రంలోని గురుకులాల్లో ఎక్కువ శాతం అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచటం లేదు. ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. గురుకులాల సమస్యలు గుర్తించటంలో సర్కార్ మాటలకే పరిమిత మైంది. అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన లేదు. అద్దె వ్యవహారంలో అవినీతి జరుగుతున్నదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటిని నివత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. గోరంత చేసి కొండంత చేసినట్టు ప్రచారం చేసుకోవటం వల్ల విద్యార్థులకు జరిగే ప్రయోజనం ఏమీ లేదు. ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహిస్తున్నాం. త్వరలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తాం.

ఆటవిక రాజ్యం..!

(మొదటిపేజీ తరువాయి)

నుండి తొలగించాలని కేంద్రం ఆదేశించింది. నిబంధనలకు విరుద్ధంగా వీడియోను ప్రసారం చేసిన ట్విట్టర్‌పై చర్యలకు ఉపక్రమించింది. కాగా మణిపూర్ ఘటనపై వెంటనే చర్చించాలంటూ విపక్షాలు చేపట్టిన ఆందోళనతో పార్లమెంట్ ఉభయసభలు స్తంభించాయి. ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే శుక్రవారం నాటికి వాయిదా పడ్డాయి.

శిక్షిస్తాం : బీరేన్

మణిపూర్ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌పై విమర్శల జడివాన కురుస్తోంది. ఆయనను వెంటనే పదవి నుంచి తప్పించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. అయితే దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. దోషులకు మరణశిక్ష పడేలా చేస్తామంటూ ట్వీట్ చేశారు. కాగా ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు.

సోషల్ మీడియాపై ఆగ్రహం

వీడియోను వైరల్ చేసిన సామాజిక మాధ్యమాలపై కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. వాటిని తక్షణమే తొలగించాలని ట్విట్టర్ సహా అన్ని మాధ్యమాలనూ ఆదేశించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ట్విట్టర్‌పై చర్యలకు కేంద్రం ఉపక్రమించిందని తెలుస్తోంది.

మండిపడిన విపక్షం

ఈ నెల 4న మణిపూర్‌లో జరిగిన దారుణానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో ప్రతిపక్షాలు ఘాటుగా స్పందించాయి. మోడీ మౌనం, చేతకానితనం కారణంగానే మణిపూర్‌లో ఇలాంటి అరాచకాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్విట్టర్‌లో మండిపడ్డారు.

మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దుండగుల చేతిలో పెట్టిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో మానవత్వం చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రాష్ట్రంలో జరుగుతున్న హింసపై మోడీ పార్లమెంటులో ప్రకటన చేయాలని, ఏం జరుగుతోందో జాతికి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మౌనాన్ని దేశం ఎన్నటికీ క్షమించదని అన్నారు. రాజ్యాంగ బాధ్యతలను మోడీ గాలికి వదిలేశారని చెప్పారు.

పాత మిత్రులను, స్నేహ సంబంధాలను మరిచిపోలేం !

- కిస్సింగర్‌తో జిన్‌పింగ్ భేటీ



బీజింగ్ : చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గురువారం అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిస్సింగర్‌తో భేటీ అయ్యారు. కిస్సింగర్ ఇటీవలే వందో పుట్టిన రోజును జరుపుకున్నారని అంటూ ఇన్నేళ్ళలో వందకు పైగా సార్లు ఆయన చైనాలో పర్యటించారని జిన్‌పిం గ్ గుర్తు చేసుకున్నారు. ఈ రెండు వందలు కలిసి ఈ పర్యటనకు ఒక ప్రత్యేక ప్రాధాన్యతను కలిగించాయని వ్యాఖ్యానించారు. "52ఏళ్ళ క్రితం చైనా, అమెరికాలు కీలక దశలో వున్న సమయంలో చైనా నేతలు మావో జెడాంగ్, ప్రధాని ఝూవూ ఎన్‌లాయ్, అమెరికా నేతలు రిచర్డ్‌నిక్సన్, డాక్టర్ కిస్సింగర్ లు తమదైనఅసాధారణ వ్యూహాత్మక దార్శనికతతో ఇరు దేశాల మధ్య సహకారానికి సంబంధించి సరైన నిర్ణయం తీసుకున్నారని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణీకరించే క్రమాన్ని ప్రారంభించారన్నారు. ఆనాటి నిర్ణయం ఇరు దేశాలకు ప్రయోజనాలు చేకూర్చిందని, ప్రపంచాన్ని మార్చిందని అన్నారు. స్నేహ సంబంధాలకు చైనా ప్రజలు విలువిస్తారన్నారు. "మా పాత మిత్రులను మేం ఎన్నటికీ మరిచిపోం, అలాగే ఇరు దేశాల మధ్య సంబంధాల వృద్ధికి కృషి చేసిన మీ విలువైన చారిత్రక సేవలను కూడా మరిచిపోలేం." అని జిన్‌పింగ్ పేర్కొన్నారు. శతాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతగా ప్రపంచం చాలా వేగంగా మార్పు చెందుతోందని అన్నారు.అంతర్జాతీయంగా చాలా మార్పులు వస్తున్నాయన్నారు. చైనా, అమెరికాలు మళ్ళీ క్రాస్ రోడ్‌లో నిలుచున్నాయన్నారు. ఈ తరుణంలో మళ్ళీ ఇరు పక్షాలు మరో చారిత్రక నిర్ణయాన్ని తీసుకోవాల్సిన అవసరం వుందని అన్నారు.

ఓటుకు నోటు కేసు విచారణ ఆగస్టు 28కి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు నోటు' కేసు విచారణను ఆగస్టు 28కి వాయిదా పడింది. 'ఓటుకు నోటు కేసు అవినీతి నిరోధక చట్టం పరిధిలో రాదంటూ నిందితులుగా ఉన్న ఎంపీ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేయడంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేదితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. సీనియర్ న్యాయవాది లేనందున మూడు వారాల పాటు కేసు వాయిదా వేయాలని రేవంత్ రెడ్డి తరపున జూనియర్ న్యాయవాది ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది హరీన్ రావల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతేడాది జనవరిలో చివరి సారిగా పిటిషన్ విచారణకు వచ్చిందని, అప్పుడు వాయిదా కోరారని, 2015లో ఈ ఘటన చోటు చేసుకుందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

మోడీ విధానాలపై ఏడు దశల్లో పోరాటాలు

- వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి
- సంక్షేమం, అభివృద్ధిలో కేరళ అగ్రస్థానం
- ఆగస్టు 26, 27వ తేదీల్లో దళిత సమస్యలపై జాతీయ ఉద్యమం : అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎన్.చంద్రన్



నవతెలంగాణ-మిర్యాలగూడ

"కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూరుస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతున్న బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో పోరాటాలు నిర్వహించబోతున్నాం.." అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎన్.చంద్రన్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో గురువారం ఆ సంఘం ప్రతినిధుల బృందంతో కలిసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 18, 19 తేదీల్లో నాగార్జునసాగర్‌లో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు నిర్వహించామన్నారు. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో సంఘం చేపట్టిన ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నాటికి గ్రామ గ్రామాన తిరిగి కేంద్రం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలని, ప్రజలను చైతన్యపరిచేందుకు ఏడు దశల్లో ఉద్యమాలు చేయాలని సమావేశాల్లో నిర్ణయించామన్నారు.

గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాదీ బడ్జెట్‌లో ఈ చట్టానికి 30 శాతం నిధులను కోత విధిస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, గ్రామీణ ప్రాంత పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పని దినాలు పెంచడంతోపాటు ఉపాధి కూలి రేట్లను పెంచాలని కోరారు. ఇందుకు బడ్జెట్‌లో నిధులు పెంచి విడుదల చేయాలన్నారు.ఆగస్టు 26, 27వ తేదీల్లో దళిత సమస్యలపై జాతీయస్థాయిలో హైదరాబాద్ కేంద్రంగా పెద్ద ఉద్యమం చేపట్టబోతున్నట్టు తెలిపారు. దీనికి అన్ని రాష్ట్రాల నుంచి దళితులను పెద్దఎత్తున సమీకరిస్తామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించి పేదలకు సబ్సిడీలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు సేవ్ ఇండియా పేరుతో ఆగస్టు 14న సాయంత్రం ఐదు గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఫ్రీడం విజిట్ పేరుతో దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కేరళలో పాఠశాలలకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని తెలిపారు. కేరళ వామపక్ష ప్రభుత్వం 3.20 లక్షల మంది పేద కుటుంబాలకు సొంత ఇండ్లు నిర్మించి ఇచ్చినట్టు చెప్పారు. సుమారు మూడు లక్షల మంది పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేసిందన్నారు. 1010 గ్రామపంచాయతీలు, 156 మున్సిపాలిటీలు, 40 జిల్లా పంచాయతీలకు అధికారాలు ఇచ్చి ప్రతి ఏడాదీ 40 శాతం నిధులను రాష్ట్ర బడ్జెట్ నుంచి కేటాయిస్తున్నట్టు తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలోనే సమావేశాలు నిర్వహించుకొని సమస్యలను పరిష్కరించుకుని అభివృద్ధి చేసుకునేలా అవకాశం కల్పించినట్టు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ కూలీలకు కూలి రేట్లు పెంచాలని, కనీస వేతనం అమలు అయ్యేవిధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగ, కార్మిక సమస్యలపై భవిష్యత్‌లో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం జాతీయ సహాయ కార్యదర్శి నిర్మదసర్దాస్, ఉపాధ్యక్షులు కోమల కుమారి, కేంద్ర కమిటీ సభ్యులు దేవా దర్శనన్, రామకృష్ణ, హిమాన్సుదాస్, నారి ఐలయ్య, లలితాబాలన్, బాన్యటుడు, సుకుమార్ చక్రవర్తి, మింజనూరు రామన్, ఏడి గుంజ అర్జున్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు భవాండ్ల పాండు, అవుతా సైదులు తదితరులు ఉన్నారు.

మోడీ మౌనమే కారణం : కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దుండగుల చేతిలో పెట్టిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో మానవత్వం చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రాష్ట్రంలో జరుగుతున్న హింసపై మోడీ పార్లమెంటులో ప్రకటన చేయాలని, ఏం జరుగుతోందో జాతికి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మౌనాన్ని దేశం ఎన్నటికీ క్షమించదని అన్నారు. రాజ్యాంగ బాధ్యతలను మోడీ గాలికి వదిలేశారని విమర్శించారు.

అమానవీయం, ఆటవికం : మమత

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఆటవిక చర్యగా అభివర్ణించారు. దేశం యావత్తు ఒక తాటిపై నిలబడి ఇటువంటి అమానుషమైన ఘటనలను ఖండించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆ సమయంలో బాధిత మహిళల మనోవేదన, బాధ మాటల్లో చెప్పలేనిదని అన్నారు. ఈ సంఘటనను కప్పిపుచ్చేందుకు కాషాయ శిబిరం ప్రయత్నాలు చేస్తోందని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ విమర్శించింది.

కేంద్రానిదే బాధ్యత : కేజ్రీవాల్

మణిపూర్‌లో పరిస్థితులకు కేంద్రమే కారణమని, ఇటువంటి ఘటనలపై ప్రధాని మోడీ మౌనంగా వున్నారంటే ఆయన బలహీన నేత అని అర్థమవుతోందని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ విమర్శించారు. రెండు మాసాలకు పైగా రాష్ట్రంలో హింస చోటు చేసుకుంటున్నా ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోకపోవడం అత్యంత సిగ్గుచేటైన విషయమని అన్నారు. రాష్ట్రంలో శాంతి నెలకొల్పడానికి ముందుగా అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఈనాడు ప్రధాని స్పందిస్తూ ఈ ఘటన పట్ల ఆగ్రహంతో వున్నానని చెప్పారు. ఈ కోపాన్ని వ్యక్తం చేయడానికి 77 రోజులు పట్టిందా అని ఆప్ ప్రశ్నించింది.

ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రుల విమర్శ

ఇదొక కించపరిచే చర్య అని మేఘాలయ ముఖ్యమంత్రి సి.సంగ్మా వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో పరిస్థితులు చేయి దాటిపోతున్నపుడు మౌనంగా వుండడం సమస్యకు పరిష్కారం కాదని మిజోరాం ముఖ్యమంత్రి జోరామ్‌తంగా అన్నారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలను మన సమాజం సహించలేదన్నారు. దిగ్భ్రాంతి కలిగించే ఘటన అని జేడీయూ అధ్యక్షులు రాజీవ్ రంజన్ సింగ్ వ్యాఖ్యానించారు. ఇదొక దురదృష్టకరమైన సంఘటన అని మాజీ సిజెఐ రంజన్ గగోయ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రధాని మౌనం వీడినందుకు సంతోషమని కాంగ్రెస్ నేత శశిథరూర్ వ్యాఖ్యానించారు.

యావత్ దేశం ఆందోళన చెందుతోంది : మాయావతి

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులు ఇంతలా దిగజారిపోయినా బిజెపి ఇంకా అటువంటి ముఖ్యమంత్రిని కాపాడేందుకు ప్రయత్నిస్తుందా? అని ఆమె ప్రశ్నించారు. దేశం యావత్తు ఈ ఘటనపై తీవ్రంగా ఆందోళన చెందుతోందని అన్నారు.

బీజేపీ ఓటు రాజకీయాలే ఇవి : అఖిలేశ్ యాదవ్

మణిపూర్‌లో పరిస్థితులకు బీజేపీ ఓటు రాజకీయాలే కారణమని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ విమర్శించారు. మణిపూర్ వీడియోతో విపరీతమైన, అల్లకల్లోలమైన అంశాలు బయటపడ్డాయని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తి అన్నారు. పార్లమెంట్‌లో మణిపూర్ వీడియోపై చర్చ జరగాలని శివసేన ఎంపి ప్రియాంక చతుర్వేది డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు ప్రాధాన్యతనివ్వాలని శరద్‌పవార్ కోరారు. అమానవీయమైన ఈ ఘటనను కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతి ఇరానీ ఖండించారు. మణిపూర్ ముఖ్యమంత్రితో మాట్లాడారు.

తీస్తా సెతల్వాద్ పిటీషన్‌ను తిరస్కరించిన అహ్మదాబాద్ కోర్టు



అహ్మదాబాద్ : 2002 గోద్రా అల్లర్లకు సంబంధించి కల్పిత సాక్ష్యాలను సృష్టించారనే కేసు నుంచి తనను తప్పించాలని హక్కుల ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద దాఖలు చేసిన పిటీషన్‌ను అహ్మదాబాద్‌లోని సెషన్స్ కోర్టు గురువారం తిరస్కరించింది. అదనపు సెషన్స్ జడ్జి ఎ ఆర్ పటేల్ ఈ పిటీషన్‌ను తిరస్కరించారు. ఈ పిటీషన్‌కు వ్యతిరేకంగా గుజరాత్ ప్రభుత్వం వాదనలు వినిపించింది. ఈ కేసులో సుప్రీంకోర్టు బుధవారం తీస్తా సెతల్వాదకు బెయిల్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సెతల్వాదతో పాటు ఐపిఎస్ మాజీ అధికారులు ఆర్‌బి శ్రీకుమార్, సంజీవ్ భట్‌లను గుజరాత్ పోలీసులు అరెస్టు చేశారు.

వర్క్‌ఫ్రమ్ హెూమ్ జాబ్ ఇస్తామని మోసం

- రూ.1.25 లక్షలు అకౌంట్‌లో వేయించుకుని బురిడీ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

నవతెలంగాణ-శంషాబాద్

వర్క్ ఫ్రమ్ హెూమ్ ఉద్యోగం కోసం వాట్సాప్ ప్రకటన చూసి వారిని ఆన్‌లైన్‌లో సంప్రదించిన యువతి.. పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుంది. చివరికి మోసపోయానని తెలుసుకుని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మండలం ఊట్‌పల్లిలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన సి.మౌనిక ప్రయివేటు ఉద్యోగి. ఈ నెల 18న సాయంత్రం 6 గంటలకు తన మొబైల్‌కు నంబర్ (7970135848) నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అందులో ఫ్రీ లాన్సింగ్ కంపెనీ వర్కింగ్ ఫర్ హెూమ్ జాబ్ ఆఫర్ ఉంది. ఇంటి వద్దనే ఉంటూ జాబ్ చేసుకోవచ్చన్న ఆశతో తాను ఆ జాబ్ చేస్తానని ఆ మెసేజ్‌కు బదులు ఇచ్చింది. అయితే కంపెనీకి సంబంధించిన వాటిపై ఒక రివ్యూ ఇచ్చి దాన్ని నోటుగా పంపాలని వాళ్లు సూచించారు. వాళ్ల సూచన మేరకు ఆమె రివ్యూ రాసి పంపింది. జాబ్ కావాలంటే మొదట రూ.2000 పంపాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ 747600210000 1301 వాట్సాప్ మెసేజ్ పంపారు. అందుకు ఆమె రూ. రెండు వేలు పంపగా.. తిరిగి వాళ్ల రూ.2,800 ఆమెకు తిరిగి పంపించారు. ఇది నమ్మిన ఆమెను రూ.5వేలు వేయమని అకౌంట్ నంబర్ ఇచ్చారు. అలా.. ఒకసారి రూ. 5వేలు, మరోసారి రూ. 30 వేలు, చివరకు రూ.90వేలు.. ఇలా మొత్తం రూ.1.25లక్షలు వారి అకౌంట్‌లో పంపించింది. చివరికి జాబ్ గురించి అడిగితే ఇంకా రూ.1.50 లక్షలు వేయాలని అప్పుడే జాబ్ ఇస్తామని వారు చెప్పారు. దాంతో తాను మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సైబర్ క్రైమ్ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బోధన, బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు
- నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ - నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ మినీ గురుకుల బాలికల పాఠశాలల కాంట్రాక్టు బోధన, బోధనేతర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు డిమాండ్ చేశారు. త్రిపురారం, పెద్దవూర, చందంపేటలోగల మూడు మినీ గురుకుల బాలికల పాఠశాలల్లో కాంట్రాక్టు బోధన, బోధనేతర ఉద్యోగులు 24 ఏండ్ల నుంచి పనిచేస్తున్నారని చెప్పారు. వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మినీ గురుకుల ఉద్యోగుల సంఘం నాయకులు జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నాకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకుల ఉపాధ్యాయులు విమల, స్వర్ణలత, ఝాన్సీ సరోజ, శ్వేత, శైలజ, రోజా కుమారి, లక్ష్మి, అనూష, కవిత, ఉమాదేవి, నీలా తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులపై ఖండన

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ వెంకటేశం ఒక ప్రకటనలో ఖండించారు. మినిమం బేసిక్ పే, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, కేర్ టేకర్, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు, నగదు రహిత వైద్యం, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి మృతి

- నాలుగు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రిగా సేవలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాజకీయ కురువృద్ధుడు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిల్కూరి రాంచంద్రారెడ్డి(78) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరగా.. గురువారం మృతిచెందారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో నాలుగు సార్లు శాసనసభ్యునిగా, రెండు సార్లు మంత్రిగా సేవలందించిన ఆయన ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. తన జీవిత చరమాంకం వరకు ప్రజల్లోనే ఉన్న ఆయన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించారు. ఉమ్మడి జిల్లాలో రాజకీయ దురంధరుడిగా పేరుగాంచిన ఆయనకు పార్టీలకు అతీతంగా అభిమానులను కలిగి ఉన్నారు. రాంచంద్రారెడ్డి మరణవార్త విని పార్టీ శ్రేణులు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. 1978లో తొలిసారి స్వతంత్రుడిగా బరిలోకి దిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1985లోనూ స్వతంత్ర ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1989లోనూ ఎమ్మెల్యేగా గెలిచి 1991-1992 వరకు మాజీ ముఖ్యమంత్రులు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి హయాంలో చిన్ననీటి పారుదల, మార్కెటింగ్‌శాఖ మంత్రిగా సేవలందించారు. చివరిసారి 2004లోనూ ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈయన హయాంలోనే ఆదిలాబాద్ జిల్లాలో రిమ్స్ ఆస్పత్రితో పాటు మత్తడివాగు ప్రాజెక్టులు నిర్మితమయ్యాయి. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో..నేత కార్మికుని ఆత్మహత్య





(ఫైల్)

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ నేత కార్మికుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మానగర్ గ్రామానికి చెందిన నేత కార్మికుడు అంబటి సురేష్ (35)కి భార్య కీర్తన, ఇద్దరు కొడుకులు బానుష్(8)విష్ణుశ్(5) ఉన్నారు. పవర్‌లూమ్ కార్మికునిగా పనిచేస్తే కూలీ తక్కువగా వస్తుందని, ఇలాగైతే ఇల్లు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చేదని నిత్యం తన తల్లి, భార్య కీర్తనతో చెబుతూ మనస్తాపానికి గురయ్యే వాడు. కాగా మూడు రోజుల నుంచి సాంచల పనికి వెళ్లడం లేదని, వేరేచోట పని చూసుకుంటానని, గతంలో చేసిన టెక్స్‌టైల్ పార్కుకు వెళతానని భార్యకు చెప్పాడు. ఎప్పటిలాగే గురువారం కూడా ఉదయం ఇద్దరు కొడుకులను పాఠశాలకు పంపించి, తానూ పనికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు కీర్తన తెలిపింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సంపాదకీయం

ఆహార సంక్షోభానికి అమెరికా నాంది!

ఉక్రెయిన్‌కు ప్రమాదకర క్లస్టర్ బాంబులు ఇచ్చి సంక్షోభాన్ని మరింతగా ఎగదోస్తున్న అమెరికా ప్రపంచానికి మరొక ముప్పు తలపెట్టింది. అమెరికా చర్యకు ప్రతిగా ఉక్రెయిన్ ఆహార ధాన్యాలు, ఖాద్యతైల ఎగుమతుల అనుమతిపై కుదిరిన ఒప్పందం నుంచి రష్యా వైదొలిగింది. దాంతో అనేక దేశాల్లో ధరల పెరుగుదల ఆహార సంక్షోభానికి

> పశ్చిమ దేశాల కుట్రలను దాచి పెట్టి ధరల పెరుగుదల, ఆహార సంక్షోభం తలెత్తితే దానికి రష్యాదే బాధ్యత అని ఎదురుదాడి ప్రారంభించారు. గత సంవత్సరం ఐదు నెలల పాటు ఉక్రెయిన్ నుంచి నౌకల దిగ్బంధం కారణంగా అనేక దేశాల్లో ధరలు పెరిగాయి, కొన్నిచోట్ల ఆ పేరు చెప్పి పెంచిన ఉదంతాలు కూడా ఉన్నాయి. ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాలకు వెళ్లాల్సిన లక్షల టన్నుల ధాన్యం ఇప్పుడు నిలిచిపోయింది. గతంలో రష్యా చమురు, గాస్ ఎగుమతులపై ఆంక్షలతో పాటు నగదు లావాదేవీల మీద కూడా పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే.

అమెరికా, నాటో కూటమి తెరతీసింది. రాగల ముప్పును గ్రహించిన మన దేశం గురువారం నాడు బాసుమతి రకం మినహా మిగిలిన రకాల బియ్యం ఎగుమతులపై నిషేధం ప్రకటించింది. ఉక్రెయిన్ నుంచి పొద్దుతిరుగుడు పువ్వు నూనె దిగుమతులపై అనిశ్చితి ఏర్పడటంతో నూనెల ధరలకు మరింతగా రెక్కలొచ్చే ప్రమాదం పొంచి ఉంది. అమెరికా ఇచ్చిన క్లస్టర్ బాంబుల దమ్ముతో ఉక్రెయిన్ దళాలు రష్యాలోని క్రిమియాలో వంతెన పేల్చివేతకు విఫల దాడి చేశాయి. దానికి ప్రతీకారంగా పుతిన్ సేనలు విరుచుకుపడుతున్నాయి. గత మూడు రోజులుగా ఉక్రెయిన్‌లోని మూడు రేవుల మీద పుతిన్ సేనలు దాడులు జరుపుతున్నాయి. ప్రధానమైన ఒడెసా, మరో రేవులో అరవైవేల టన్నుల ధాన్యం పనికిరాకుండా పోయిందని వార్తలు.




గతంలో తమతో అంగీకరించిన షరతులను అమలు జరిపితే తిరిగి ఒప్పందం మేరకు నౌకలను అనుమతిస్తామని పుతిన్ బుధవారం నాడు ప్రకటించాడు. తలెత్తే పరిస్థితికి పశ్చిమ దేశాలదే బాధ్యత అన్నాడు. అందువలన దీనికి పూర్తి బాధ్యత అమెరికాదే అన్నది స్పష్టం. ఐరాస, టర్కీ, ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఉమ్మడిగా తనిఖీ జరిపి ఉక్రెయిన్ వైపు వెళ్లే నౌకల్లో ఆయుధాలు లేవని నిర్ధారించిన తరువాత అనుమతించే విధంగా ఒక ఒప్పందం కుదిరింది. ఇప్పుడు దాన్ని పొడిగించేందుకు రష్యా నిరాకరించటంతో మరో సంక్షోభం తలెత్తింది.

నల్లసముద్ర ప్రాంతంలో తిరుగాడే నౌకలను మిలిటరీ ముప్పు తెచ్చేవిగా పరిగణిస్తామని అటు రష్యా ఇటు ఉక్రెయిన్ ప్రకటించాయి. దీంతో నౌకల రవాణాను అడ్డుకోనున్నట్లు స్పష్టమైంది. ఇదే జరిగితే ఆహార ధాన్యాలతో పాటు రష్యా, బెలారస్ నుంచి జరిగే ఎరువుల ఎగుమతుల మీద కూడా నీలి నీడలు కమ్ముకున్నట్లే. మూడు రోజుల్లో అమెరికా, ఐరోపాలో గోధుమల ధరలు తొమ్మిదిశాతం, మొక్కజొన్న ధరలు నాలుగుశాతం పెరిగాయి. 2012 నుంచి ఒక్కసారిగా ఇంత ఎక్కువగా పెరిగిన ఉదంతం ఇదే.

మరోవైపున ఉక్రెయిన్ నుంచి దిగుమతి చేసుకుంటున్న గోధుమలతో తమకు దక్కాల్సిన ధరలు రావటంలేదని పోలాండ్, హంగరీ, స్లోవాకియా, బల్గేరియా, రుమేనియా రైతులు గత కొద్ది నెలలుగా ఆందోళనలకు దిగారు. దీంతో ఐరోపా సమాఖ్య కొన్ని ఆంక్షలను విధించక తప్పలేదు. రైతులకు చెల్లించేందుకు పదికోట్ల యూరోలను చెల్లించింది. రైళ్ల ద్వారా ఉక్రెయిన్ ధాన్యం దిగుమతులకు జర్మనీ, తదితర దేశాలు చూస్తున్నాయి.

పశ్చిమ దేశాల కుట్రలను దాచి పెట్టి ధరల పెరుగుదల, ఆహార సంక్షోభం తలెత్తితే దానికి రష్యాదే బాధ్యత అని ఎదురుదాడి ప్రారంభించారు. గత సంవత్సరం ఐదు నెలల పాటు ఉక్రెయిన్ నుంచి నౌకల దిగ్బంధం కారణంగా అనేక దేశాల్లో ధరలు పెరిగాయి, కొన్నిచోట్ల ఆ పేరు చెప్పి పెంచిన ఉదంతాలు కూడా ఉన్నాయి. ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాలకు వెళ్లాల్సిన లక్షల టన్నుల ధాన్యం ఇప్పుడు నిలిచిపోయింది. గతంలో రష్యా చమురు, గాస్ ఎగుమతులపై ఆంక్షలతో పాటు నగదు లావాదేవీల మీద కూడా పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అవేవీ పెద్దగా పని చేయలేదు. దీంతో ఇప్పుడు రష్యాను మరింతగా రెచ్చగొట్టేందుకు క్లస్టర్ బాంబులు, ఇతర అధునాతన మారణాయుధాలను ఉక్రెయిన్‌కు అందిస్తున్నారు. అందువలన ఏ విధంగా చూసినా తాజా పరిస్థితికి అమెరికా, నాటో కూటమిదే బాధ్యత. ఆహారం, చమురు, గాస్‌లను ఆయుధాలుగా చేసుకుంటోందని రష్యాను ఒక బూచిగా చూపేందుకు మరోమారు ప్రారంభించిన ప్రచారంతో సంక్షోభం పరిష్కారం కాదు. తమ ముంగిటకు విస్తరించబోమని నాటోకూటమి హామీ ఇస్తే సైనిక చర్యనిలిపి వేస్తామని సంక్షోభ ప్రారంభం నుంచి పుతిన్ చెబుతూనే ఉన్నాడు. దాని గురించి ప్రస్తావించకుండా దాని సరిహద్దులోని ఫిన్లండ్, స్వీడన్‌లను చేర్చుకొని రష్యా సరిహద్దులకు చేరారు. ఈ పరిణామం కూడా సంక్షోభం మరింతగా ముదరటానికి దారితీసింది. అందువలన ఏ విధంగా చూసినా వర్తమాన పరిణామాలు, వివిధ దేశాల్లో తలెత్తే ధరల, ఆహార సంక్షోభం తదితర పర్యవసానాలకు పశ్చిమ దేశాలు, ప్రత్యేకించి అమెరికాదే పూర్తి బాధ్యత.



లే.. లేలే ఇండియా

లే.. ఇండియా.. లేలే ఇండియా
దేశపు మానాన్ని ఉన్మాదపు వీధుల్లో ఊరేశాక
అమ్మతనాన్ని ఉన్మాదపు హేళనల్లో తగలేశాక
కళ్ళుండీ చూడని కబోది పాలన సాగుతున్నాక
ఇంకా మౌనమా? లేక ఇది చేతగానితనమా?

తలల్లో తుట్టెలు కట్టిన ఉన్మాదం ఊరేగుతున్నాక
అమ్మలను నగ్నంగా కొమ్మలకు వేలాడదీసి
దేశాన్ని 'పరువు హత్య'చేసి నడి వీధిలో పాతాక
పాలనుందనీ, పాలకులున్నారనీ నమ్ముతున్నావా?
ఆర్నెల్లుగా మండుతున్న మణిపూర్ ఉన్మాదాన్ని
ఆర్పని పాలనను ప్రజా పాలనే అంటావా?
ఉన్మాదంలో కరిగి పోయిన నికష్టం అంటావా ?
ఇంకా మౌనమా? లేక ఇది చేతగాని తనమా?

లే.. ఇండియా లేలే.. ఇండియా
చెవుల్లో సీసం పోసుకున్న ఈ పాలకుల కపటత్వాన్ని
పార్లమెంట్ మైకుల్లో చాటినంతనే ఆగని ఉన్మాదాన్నీ
చితుల్లో తగలేసి .. జాతీయ గీతం గానం చేస్తూ
అమ్మ భారతి 'పరువు రక్షణ' పోరాటానికీ
భరత జాతి వారసత్వమే మనదని చాటడానికీ
ప్రజాక్షేత్రంలో నిలబడి తలపడి సమాధానం అడగడానికీ
నిలేసి కడగడానికీ.. దులపడానికీ.. ఇదే సమయం
ఇంకా మౌనంగా ఉందామా? తలెత్తుకు నిలుద్దామా?

లే .. ఇండియా లేలే .. ఇండియా

- ఉన్నం వెంకటేశ్వర్లు,
సెల్:8790068814

నాస్తికత్వం నిర్మాణాత్మక జీవన విధానమన్న 'గోరా'

దేవుడు అబద్ధం. మనిషిలో నీతి పెరగాలంటే అతని మనసులో దైవ భావన పోవాలి. ప్రజల మధ్య జాతి, మతం, కులం పేరుతో విషం పెరుగుతూ ఉంది. దానితో విద్వేషాలు పెరుగుతున్నాయి. దేవుడు కర్మ పునర్జన్మ లాంటి భావాలు పోతే మనిషి మతస్తుడిగా కాకుండా స్వచ్ఛమైన నీతిమంతుడైన మానవుడిగా మిగులుతాడు. ప్రజల మధ్య అడ్డుగోడలుండవు. అందరం ఒకటే అన్న భావనలోకి వచ్చినప్పుడు సోదరభావం దానంతట అదే వెల్లివిరుస్తుంది. ప్రేమ, ఆప్యాయత, ఒకరికి ఒకరం ఉన్నామన్న ధీమా పెరుగుతుంది! - అనేవి గోపరాజు రామచంద్రరావు (గోరా) ఆలోచనలు.



డాక్టర్ దేవరాజు మహారాజు

ఎవరీ గోరా? తెలుగు ప్రజలకు ఎందుకు ప్రియతముడయ్యాడూ? ఒరిస్సాలో పుట్టి, తమిళనాడులో చదివి, శ్రీలంకలో ఉద్యోగం చేసి, ఇటు క్విట్ ఇండియా ఉద్యమంలోనూ, అటు సర్వోదయ ఉద్యమంలోనూ పనిచేస్తూ జాతీయ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తగా ఢిల్లీ, అలహాబాద్‌లలో తిరిగిన తెలుగువాడు - గోరా. కృష్ణాజిల్లా విజయవాడను నాస్తిక కేంద్రంగా మలిచిన మొనగాడు - గోరా. ప్రపంచ నాస్తిక సభల్ని తెలుగునాట నిర్వహించిన ఒకే ఒక్కడు గోరా. భారతీయ సనాతన సంస్కృతి అయిన చార్వాకుల స్ఫూర్తిని మళ్ళీ ఈ ఆధునిక కాలానికి అందించిన ఘనుడు - గోరా. పూర్తిపేరు గోపరాజు రామచంద్రరావు. ప్రపంచ దేశాలు పర్యటిస్తూ అంతర్జాతీయ నాస్తికోద్యమానికి ఊపిరినిచ్చిన గోరా, ఒకేసారి అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువయ్యారు. ఒకవైపు మనువాదులు అలవాటు చేసిన అంధ విశ్వాసాలకు ప్రజలు బలై గిలగిల కొట్టుకుంటూ ఉన్నప్పుడు - మరోవైపు పరాయి పాలనలో దేశం దాస్య శృంఖలాలలో మగ్గిపోతున్నప్పుడు - ఈ రెండింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని పోరాడటం ఎలాగో నేర్పించిన ధీరోదాత్తుడు - గోరా! స్వాతంత్ర్య పోరాటంలో గణనీయమైన పాత్ర పోషించినవారు చాలా మంది ఉన్నారు. కానీ వారు బతుకుల్ని నిర్వీర్యం చేసిన బ్రాహ్మణిజంపై పోరాడలేదు. గోరా ప్రత్యేకత ఏమిటంటే, వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా సమాజంలో వెళ్ళూనుకుని ఉన్న మూఢ విశ్వాసాలకు చికిత్స - ఆ వేరు మూలాల నుండే ప్రారంభించాలని తీర్మానించారు. పోరాటాలు, ఉద్యమాలు, విప్లవాలు అంటూ పిడికిళ్ళు బిగించిన వారు ఎవరూ దేవుణ్ణీ, దెయ్యాన్నీ పక్కనపెట్టి అసలైన మనిషిని వెతికి పట్టుకోలేదు. అందుకే చెప్పేది, మనిషిని గుర్తించిన వారందరూ మహనీయులే అయ్యారు. అవుతారు కూడా!

మూఢనమ్మకాల్లో మునిగిపోయి ఉన్న ఈ దైవ కేంద్ర సమాజాన్ని మానవ కేంద్ర సమాజంగా మార్చడానికి జీవితాంతం కృషి చేసిన మహోన్నతుడు గోపరాజు రామచంద్రరావు (గోరా). వృక్షశాస్త్ర అధ్యాపకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధీజీ అనుచరుడు, జాతీయ స్థాయి కాంగ్రెస్ కార్య నిర్వాహకుడు. అస్పృశ్యతా నివారణకు, ఆర్థిక సమానత్వ సాధనకు కృషి చేస్తూనే - ప్రజల్లో కులమతతత్వ నిర్మూలనకు నడుం బిగించిన కార్యకర్త. సమిష్టి భోజనాలను నిర్వహిస్తూ జనాన్ని మతాంతర వివాహాల వైపు నడిపించిన కార్యశీలి. దేశంలో ఉన్నత విద్య సులభంగా అందుబాటులో లేని రోజుల్లో దాని కోసం తపించి, శ్రమించి స్నాతకోత్తర పట్టా సాధించిన వైజ్ఞానిక విద్యార్థి. ఉన్నత విద్యావంతుడై కూడా తన సుఖం తాను చూసుకోకుండా జనం కోసం జనం మధ్యలో తిరుగుతూ వారిలో వివేకాన్ని పెంచిన బాధ్యతగల పౌరుడు. గోరా నవ యువకుడిగా ఉన్నప్పటి నుండే - అంటే దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుండే, సామాజిక కార్యాచరణకు పూనుకున్నారు. అనతి కాలంలోనే ఆయన చేపట్టిన సానుకూల నాస్తికత్వ (POSITIVE ATHEISM) ప్రచారం అనేక మందిని ఆకర్షించింది. స్వచ్ఛందంగా అనేక మంది ముందుకొచ్చి ఆయన కార్యకలాపాల్లో పాలు పంచుకున్నారు. క్రమంగా వాళ్ళే వాలంటర్లయి ఆయనకు తోడు నిలిచారు.


ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా ఛత్రపురంలో గోరా 1902 నవంబర్ 15న జన్మించారు. వీరి తల్లిదండ్రులు రాజ్యలక్ష్మి, వెంకట సుబ్బారావు. పుట్టింది ఉన్నత వర్గంలోనైనా ఆయన దానికి ఎన్నడూ విలువ ఇవ్వలేదు. పైగా కుల మతాల అడ్డుగోడలు తొలగించడానికే ఉద్యమించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్య, పిఠాపురం రాజా కళాశాలలో ఇంటర్మీడియట్ చదువు పూర్తిచేసి, మద్రాసు (తమిళనాడు) ప్రెసిడెన్సీ కళాశాలలో డిగ్రీ, మాస్టర్ డిగ్రీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే విజయనగరానికి చెందిన సరస్వతిని పెండ్లి చేసుకున్నారు. అప్పుడు ఆమె వయస్సు పదేళ్ళు మాత్రమే. గోరా అనేక చోట్ల అనేక ఉద్యోగాలు చేశారు. మధురలోని మిషన్ కళాశాలలో తొలుత అధ్యాపకుడయ్యారు. ఆ తరువాత కోయంబత్తూర్ వ్యవసాయ కళాశాలలో పత్తి పరిశోధక సహాయకుడిగా పనిచేశారు. కొంతకాలం శ్రీలంక వెళ్లి కొలంబోలోని ఒక కళాశాలలో జీవశాస్త్ర అధ్యాపకుడయ్యారు. తిరిగి వచ్చి మళ్ళీ కాకినాడ కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. స్వతంత్ర భావాలు గల గోరా ఎక్కడా ఏ ఉద్యోగంలోనూ ఎక్కువ కాలం స్థిరంగా ఉండలేకపోయేవారు. నాస్తికుడిగా మారుతున్న దశలో ఆయన - ఇంట్లో ఉండే సంప్రదాయాలు, ఆచారాలతో రాజీపడేవాడు కాదు. తను నడిచే మార్గం సంప్రదాయ వాదులైన తన తల్లిదండ్రులకు ఇష్టం లేదని గ్రహించుకుని, భార్య పిల్లలతో ఇల్లు వదిలి బయటికి వచ్చేశాడు. స్వతంత్ర జీవనం ప్రారంభించాడు.

సమాజంలో మార్పు తేవడానికి ఏదో ఒక కేంద్రం ప్రారంభించాలని గోరా అనుకున్నారు. ఆ ఆలోచనను ఆయన భార్య సరస్వతీ గోరా బలపరిచారు. సంపూర్ణ గ్రామీణాభివృద్ధి సాధించడానికి కులమతాలకు అతీతంగా మానవవాద మూలాలపై నడిచే ఒక జీవన శైలిని రూపొందించడానికి 1940లో కృష్ణాజిల్లా ముదునూరు లో 'నాస్తిక కేంద్రం' ఏర్పాటు చేశారు. గాంధీజీ కోరిక మేరకు 1944లో అఖిల భారత

> భారత గ్రామీణ సమాజంలో ఎలా మార్పులు తేవాలి? అనే అంశంపై ఉపన్యసిస్తూనే 1975 జులై 26న గోరా తుది శ్వాస విడిచారు. 2002లో గోరా శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం తపాలా బిళ్ళ విడుదల చేసింది. గోరా మరణానంతరం ఆయన శ్రీమతి సరస్వతీ గోరా - నేతృత్వంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. 1980లో రెండవ ప్రపంచ నాస్తిక మహాసభలు కూడా విజయవాడ కేంద్రం ఆధ్వర్యంలోనే నిర్వహించారు. 2006లో సరస్వతీ గోరా మరణం తర్వాత 2020లో నాస్తిక కేంద్రం ఎనభై సంవత్సరాల మహోత్సవాలు జరుపుకుంది.

కాంగ్రెస్ ఆర్గనైజర్‌గా అలహాబాదు, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధునిగా పనిచేస్తూనే సామాజిక, ఆర్థిక సమానత్వానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కులమతాల నిర్మూలనకు, అస్పృశ్యతా నిరసన్మూలనకు, దళితుల ఆలయ ప్రవేశానికి, కులాంతర - మతాంతర వివాహాలు జరిపించడానికి నిరంతరం కృషి చేశారు - గోరా. నాస్తిక కేంద్రం ముదునూరు నుండి పనిచేస్తున్నప్పుడే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కేంద్రం కార్యకలాపాలు మరింత విస్తృతపరచడానికి దాన్ని విజయవాడకు మార్చారు. ప్రపంచ హేతువాద, నాస్తికోద్యమాలకు గోరా స్థాపించిన ఆ నాస్తిక కేంద్రమే కేంద్ర బిందువయ్యింది. 1972లో తొలి ప్రపంచ నాస్తిక మహాసభలు విజయవాడలో నిర్వహించిన ఘనత గోరా గారిదే! అప్పుడాయన వయసు 70 సంవత్సరాలు.

భారత గ్రామీణ సమాజంలో ఎలా మార్పులు తేవాలి? అనే అంశంపై ఉపన్యసిస్తూనే 1975 జులై 26న గోరా తుది శ్వాస విడిచారు. 2002లో గోరా శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం తపాలా బిళ్ళ విడుదల చేసింది. గోరా మరణానంతరం ఆయన శ్రీమతి సరస్వతీ గోరా - నేతృత్వంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. 1980లో రెండవ ప్రపంచ నాస్తిక మహాసభలు కూడా విజయవాడ కేంద్రం ఆధ్వర్యంలోనే నిర్వహించారు. 2006లో సరస్వతీ గోరా మరణం తర్వాత 2020లో నాస్తిక కేంద్రం



ఎనభై సంవత్సరాల మహోత్సవాలు జరుపుకుంది.

ఊరికే ఉపన్యాసాలివ్వడం కాకుండా, గోరా కార్యాచరణలోకి దిగి చూపించారు. గ్రహణ సమయంలో గర్భిణులు బయట తిరిగితే 'గ్రహణం మొర్రి' రాదని, తన భార్య గర్భిణిగా ఉన్నప్పుడు తప్పనిసరిగా బయట తిప్పేవారు. ఆ దంపతులకు తొమ్మిది మంది పిల్లలు పుట్టినా ఎవరికీ గ్రహణం మొర్రి రాలేదు. జనం ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి! రాహు-కేతువులు ఎక్కడో లేరు సమాజంలోనే ఉన్నారు. వారిని జనం అదుపు చేస్తూ ఉండాలని సరస్వతి గోరా తరచూ చెపుతూ ఉండేవారు.

గోరా దంపతులు తమ పిల్లలకు పెట్టిన పేర్లు ప్రత్యేకంగా ఉన్నాయి. ఉప్పు సత్యాగ్రహం సమయంలో పుట్టిన కొడుక్కి 'లవణం' అని, భారతీయులు చట్ట సభల్లో గెలిచినప్పుడు పుట్టిన కొడుక్కి 'విజయం' అని, రెండో ప్రపంచ యుద్ధ సమయంలో పుట్టిన కొడుకులకు సమరం, నియంత - అనీ తమ తొమ్మిదో సంతానానికి 'నవ్' (నౌ.9) అని, గాంధీ-ఇర్విన్ ఒడంబడిక జరిగిన సందర్భంలో పుట్టిన కూతురికి 'మైత్రి' అని, మరో అమ్మాయికి మనోరమ అనీ పేర్లు పెట్టారు. దేవుళ్ళ పేర్లు పెట్టుకునే జాడ్యం నుండి తెలుగువారిని

> ఊరికే ఉపన్యాసాలివ్వడం కాకుండా, గోరా కార్యాచరణలోకి దిగి చూపించారు. గ్రహణ సమయంలో గర్భిణులు బయట తిరిగితే 'గ్రహణం మొర్రి' రాదని, తన భార్య గర్భిణిగా ఉన్నప్పుడు తప్పనిసరిగా బయట తిప్పేవారు. ఆ దంపతులకు తొమ్మిది మంది పిల్లలు పుట్టినా ఎవరికీ గ్రహణం మొర్రి రాలేదు. జనం ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి! రాహు-కేతువులు ఎక్కడో లేరు సమాజంలోనే ఉన్నారు. వారిని జనం అదుపు చేస్తూ ఉండాలని సరస్వతి గోరా తరచూ చెపుతూ ఉండేవారు.

కాపాడాలన్న ఉద్దేశంతో తమ సంతానానికి ఇలా ప్రత్యేకమైన పేర్లు పెట్టి చూపించారు. వీరి ప్రభావంతో చాలా మంది దంపతులు వారికి పుట్టిన పిల్లలకు దేవుడి పేర్లు పెట్టుకోవడం మానేశారు. అందుకే చూడండి... ఆధునికుల పేర్లు మానవ్, కౌశల్, వాత్సల్య, ప్రేమ, కారుణ్య లాంటివి కనిపిస్తున్నాయి.

సరస్వతి గోరా పూర్తిగా భర్తను అనుసరించి సంఘ సేవికగా మారారు. చిన్న వయసులోనే వివాహమైనా, అనతి కాలంలోనే ఆమె గోరా ఆలోచనల్ని అందుకుని ముందుకు నడిచారు. గోరా శ్రీలంకలో ఉద్యోగం చేస్తున్నప్పుడు ఈమె అక్కడ నిప్పుల మీద నడిచి చూపించారు. అందులో దైవ మహిమలేవీ లేవని నిరూపించారు. అంతే కాదు, దేవదాసీ వ్యవస్థ నుంచి మహిళల్ని బయటికి లాగి, సరస్వతి గోరా వారికి వివాహాలు జరిపించారు. ఆమె క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నప్పుడు కొన్నేళ్ళు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. జీవితాంతం బొట్టు, కాటుక, మంగళసూత్రాలు వంటివి ధరించకుండా మనువాద నియమాల్ని తిరస్కరించారు. గోరా మరణించినప్పుడు కూడా మతానికి సంబంధించిన కార్యక్రమాలేవీ లేకుండా ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. దాంపత్య జీవితాన్ని, కుటుంబ జీవితాన్ని ఆదర్శ ప్రాయంగా తీర్చిదిద్దుకున్నారు. ప్రేమ, ఆప్యాయత, నైతికత మాత్రమే మానవత్వ లక్షణాలని గోరా దంపతులు చాటి చెప్పారు.

నిరంతరం కార్యరంగంలో శ్రమిస్తూనే, ఉపన్యసిస్తూనే గోరా నాస్తికత్వం మీద పత్రికలు - పుస్తకాలు ప్రకటించారు. స్వాతంత్రం లభించిన తొలినాళ్లలో 'సంఘం' పేరుతో ఒక పత్రిక వెలువరించారు. 1968లో 'ద ఎథీస్ట్' అనే ఇంగ్లీషు మానపత్రిక ప్రారంభించి అంతర్జాతీయంగా ప్రపంచ నాస్తికుల ప్రశంసలు పొందారు. ఆయన రచించిన పదహారు పుస్తకాలలో సగం ఇంగ్లీషువి ఉన్నాయి. AN ATHEIST WITH GANDHI (1951) POSITIVE ATHEIST (1972), THE NEED OF ATHEISM (1982) వంటివి చాలా ప్రాచుర్యం పొందాయి. నాస్తికత్వం (1941), దేవుని పుట్టుపూర్వోత్తరాలు (1951), నేను నాస్తికుణ్ణి (1976), సృష్టి రహస్యం (1976), ఆర్థిక సమానత్వం (1980), నాస్తికత్వం - ప్రశ్నోత్తరాలు వంటివి కూడా బహుళ జనాదరణ పొందిన రచనలు. ప్రతి ఒక్కరూ గోరా రచనలు చదవాలి. చదివించాలి. వాస్తవాలు చెప్పేవారు లేక ఈ తరం యువతీ యువకులు దారి తప్పిపోతున్నారు. పైగా, అబద్దాలు ప్రచారం చేసే ప్రభుత్వాలే అధికారం వెలగబెడుతున్నాయి గనుక, బాధ్యత గల పౌరులు చాలా జాగ్రత్తగా మసలుకోవాల్సి ఉంది. వచ్చే తరాలకు సరైన దిశానిర్దేశం చేయాల్సి ఉంది! (జులై 26 గోరా వర్ధంతి)

- వ్యాసకర్త: సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త.

నాడు గుజరాత్ నరమేధం... నేడు మణిపూర్ హింసావాదం!

మణిపూర్ రెండున్నర నెలలుగా మండుతున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పరిష్కారానికి మార్గాలు వెతకడం లేదు. వివిధ జాతి సమూహాలకు, ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపు కలిగిన రాష్ట్రం నేడు భయానక పరిస్థితుల్లోకి నెట్టబడింది. కారణం తెగల మధ్య ఘర్షణ అయితే ఆజ్యం పోస్తోంది మాత్రం మతం. దీన్ని చోద్యం చూస్తూ కాలయాపన చేస్తోంది బీజేపీ ప్రభుత్వం. పైగా అక్కడ హింసను ప్రోత్సహి స్తోందనే విమర్శలు అనేకం. అసలు మణిపూర్ తగలబడిపోవడానికి కారణమేంటి?



సునీల్ నీరడి
9493021021

రాష్ట్రంలో అనేక వనరులమీద ఆధిపత్యాన్ని కలిగి ఉన్నవారు మైతేయిలు. వెనకబడినవారు కుకీలు, నాగాలు. వీరు మెజారిటీగా క్రైస్తవులు కొండ ప్రాంతాల్లో నివసిస్తారు. పల్లపు ప్రాంతాల్లో ఉండే మైతేయిల భూములపై, ఇతర వనరులపై చట్టబద్ధ హక్కు కుకీ, నాగ ప్రజలకు లేవు. వీరు నిరంతరం వివక్షకు గురవుతున్నవారే. మైతేయిలు హిందువులు. ఆధిపత్య పాలకవర్గం ఇప్పటివరకు ముఖ్య మంత్రులుగా చేసిన వారిలో అత్యధికులు మైతేయి వర్గీయులే. ప్రస్తుత ముఖ్యమమంత్రి బిరెన్ సింగ్ కూడా అదే వర్గానికి చెందిన వారు. అంతేకాదు మొత్తం అసెంబ్లీ స్థానాలు 60ఉంటే అందులో 40మంది ఎమ్మెల్యేలు మైతేయిలే ఉన్నారంటే వారి ఆధిపత్యంలో కుకీలు, నాగలు ఎలా నలుగుతున్నారో అర్థంచేసుకోవచ్చు. ఈ తెగల మధ్య రాజుకున్న వివాదం ఈనాటిది కాదు చాలా సుదీర్ఘ చరిత్రనే కలిగి ఉంది. రాజ్యాంగబద్ధంగా పొందాల్సిన ప్రతిఫలాలకంటే ఎక్కువగానే అనుభవించిన మైతేయిలు ఈమధ్య కాలంలో కొత్తగా షెడ్యూల్ ట్రైబ్స్ హోదా, రిజర్వేషన్స్ డిమాండ్‌తో ముందు కొచ్చారు, ఇది ఈ వివాదానికి కేంద్రబిందువు. అనేక సామాజిక-ఆర్థిక అసమానతలను ఎదుర్కొంటున్న కుకీలు, నాగలకి ఇది ఆగ్రహానికి దారితీసింది. వీరికి ఉద్దేశపూర్వకంగా సమాన వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాలు లేకపోవడం, వారు నివసిస్తున్న ప్రాంతాలలో సరిపడా మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా వారి నిరాశకు కారణమైంది. ఈ వివాదం ముదిరి రెండు వందలకు పైగా కుకి, నాగ ప్రజల ప్రాణాలు తీసుకునే స్థాయికి హింస ప్రేరేపించబడింది. వీరిలో కనిపించ కుండా పోయినవారి లెక్క కూడా ఎక్కువే అని అంతర్జాతీయ మీడియా సంస్థలు అంచనా వేశాయి. మణిపూర్ చరిత్రలోనే ఇది అతిపెద్ద మారణహోమం.

మణిపూర్ సమస్య అంతర్గతంగా ఉన్న జాతుల సమస్య అంటే సరిపోదు. దీనికి అనేక సమస్యలు ముడిపడి ఉన్నాయి. ముఖ్యంగా తన సరిహద్దులను నాగాలాండ్, అస్సాం, మిజోరాం వంటి పొరుగు రాష్ట్రాలతో పంచుకుంటుంది. ఇవి భూమి, వనరులు, సరిహద్దులపై నిత్యం వివాదాలను ఎదుర్కొంటోంది. అంతేకాకుండా ఇది మయన్మార్‌తో అంతర్జాతీయ సరిహద్దులో ఉంది. మైతేయిలోని ఒక బలమైన రాజకీయ వర్గం డ్రగ్స్ అక్రమ రవాణా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేస్తూ కుకి, నాగ ప్రజలపై నెట్టి వారిపై దాడులు చేయడం, ఇండ్లను తగలబెట్టడం, జీవనవిధానాన్ని విధ్వంసం చేయడం జరుగుతుంది. ఈ విధ్వంసంలో అదే వర్గానికి చెందిన పోలీస్ వ్యవస్థ శాంతి భద్రతల నిర్వహణలో ఉంటూ మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోంది. వీరు తెర వెనక ఉండి



> ఇద్దరు కూకి తెగకు చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి దారుణంగా హత్యచేసిన తీరు యావత్ దేశాన్ని ఒక్కసారిగా కలవరపరిచింది. ఈ ఉన్మాదచర్య బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదనే సంకేతాన్ని అందించింది. ఇంతటి దారుణాలు జరుగుతున్నా డబుల్‌ఇంజన్ సర్కార్‌కు చీమకుట్టినట్టయినా లేదు. దీన్నిబట్టి చూస్తే హింసను ప్రోత్సహిస్తున్నది, ప్రేరేపించి చోద్యం చూస్తున్నది హిందూత్వ పార్టీ అని ఇట్టే తెలిసిపోతోంది. కానీ ఈ విచ్ఛిన్నానికి, నరమేధానికి కారణమైన పాలకవర్గం ఎంతోకాలం నిలవదని తెలుసుకోలేకపోవడం కాషాయనేతల అవివేకానికి నిదర్శనం.

నడిపించటంతో అక్కడ హింస సజీవంగా కొనసాగుతోంది. పైన చెప్పినట్టుగా వీరి మధ్య ఉన్నది రిజర్వేషన్స్, భూ సమస్యలే కాదు, ఇరు వర్గాల మతాలు, హిందూ, క్రిస్టియన్స్ కావడం కూడా ఒకటి, ఇంతటి హింసాయుత పరిస్థితులకు ప్రధానమైన పాత్రను పోషించింది మతమే. వారి మధ్య ఉన్న అంతర్గత వివాదాలకు తెరలేపింది. వ్యవస్థ చేస్తున్న నేరాల్లో ఈ దేశంలో బాధితులు సగానికి పైగానే ఉన్నారు. వాజ్‌పేయ్, పీవీ నరసింహారావు పాలనలో వీటికి బీజం పడింది. దశాబ్దానికి చేరువవుతున్న బీజేపీ రాజకీయ పాలనలో ఇది మరింత పెరిగింది. అనేక బీజేపీ పాలిత రాష్ట్రాల్లో హింస అనేది ప్రవృత్తిగా మారింది. వారి స్వార్థ పూరిత రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతటి స్థాయికైనా దిగజారతారనేది 2002 గుజరాత్ అల్లర్లతోనే బోధపడింది. ఇప్పుడు మణిపూర్ హింసతో నిరూపితమైంది.

మణిపూర్‌లో ఇంతటి హింస జరుగుతున్నా మోడీ ఎందుకు నోరు మెదపడటం లేదన్న ప్రశ్న పాతదే కావచ్చు కానీ సందర్భం కొత్తది. అయినప్పటికీ గత చరిత్రని చెప్పకతప్పదు. 2002లో గుజరాత్‌లో జరిగిన నరమేధం దాదాపుగా రెండువేల మంది ముస్లింల ఊచకోత కారణమైన ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోడీ అంతటి ఘోరమైన హత్యకాండ జరిగినప్పుడు మౌనంగా ఉన్నాడే తప్ప ఖండించలేదు. ఒక మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ మారణ హోమాన్ని సమర్థిస్తూ మాట్లాడారు కూడా. అ ఘటన తర్వాత ముస్లిలను అనేక చిత్రహింసలకు గురిచేసిన సంఘ్ పరివార్ నాయకులను కోర్టు, సిట్, సిబిఐ లాంటి వాటి శిక్షల నుండి తప్పించటానికి అయన చేసిన సాహసం చాలా గొప్పది! కాబట్టి మణిపూర్ ఇంతటి విషాదఛాయల్లో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్న ప్రజలకు మనోధైర్యం ఇచ్చిన దాఖలాలు ఉండవు. అక్కడి హింసని ఆపటానికి మోడీ ప్రయత్నిస్తారనుకోవడం కూడా పొరపాటే.

రాజనీతి శాస్త్రవేత్త పాల్ అర్ బ్రాస్ "భారతీయ అల్లర్ల వ్యవస్థ సంస్థాగతమైన అల్లర్ల వ్యవస్థ" అని అంటారు. ఆరోగ్యవంతమైన సమాజం హింసను ప్రోత్సహించదు, హింస ఏ రకంగాను సమర్థనీయం కాదు. మణిపూర్‌లో జరిగే హింస యావత్తు వ్యవస్థను కలచివేస్తున్నది ఎన్నికలకు ముందు బీజేపీ కొన్ని హింసాపూరిత ఎత్తుగడ్డలను అవలంభిస్తోంది. మత రాజకీయాలను అడ్డుపెట్టుకొని ఎన్నికల్లో గద్దెనెక్కడానికి దేశభక్తి ముసుగులో మత ఘర్షణలని సృష్టించడం, దానితో వచ్చే సానుభూతితో ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూడటం ఒక అనవాయితీగా అలవర్చుకుంది. మణిపూర్‌లో చాలాకాలంగా రాజకీయ అస్థిరత నెలకొంది. సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడం కూడా అనేక సమస్యలను తెచ్చిపెట్టింది. అక్కడి ప్రభుత్వాలలో తరచుగా మార్పులు, అవినీతి, బలహీనమైన పాలనా వ్యవస్థ, అంతర్గత సమస్యలు శాపంగా మారాయి. దేశం నుండి ప్రత్యేక గుర్తింపు, స్వయంప్రతిపత్తి లేదా వేర్పాటు కోసం నిరంతరం పోరాడుతున్న అనేక తిరుగుబాటు సమూహాల ఉనికిని మణిపూర్ చూసింది. ఈ సాయుధ సమూహాలు తమ రాజకీయ లక్ష్యాలను సాధించుకోవడానికి తరచుగా హింసను ప్రేరేపిస్తునాయి, ఇది భద్రతా దళాలతో ఘర్షణలకు, అంతర్గత సమూహ వివాదాలకు దారి తీస్తున్నాయి.

ఇద్దరు కూకి తెగకు చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి దారుణంగా హత్యచేసిన తీరు యావత్ దేశాన్ని ఒక్కసారిగా కలవరపరిచింది. ఈ ఉన్మాదచర్య బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదనే సంకేతాన్ని అందించింది. ఇంతటి దారుణాలు జరుగుతున్నా డబుల్‌ఇంజన్ సర్కార్‌కు చీమకుట్టినట్టయినా లేదు. దీన్నిబట్టి చూస్తే హింసను ప్రోత్సహిస్తున్నది, ప్రేరేపించి చోద్యం చూస్తున్నది హిందూత్వ పార్టీ అని ఇట్టే తెలిసిపోతోంది. కానీ ఈ విచ్ఛిన్నానికి, నరమేధానికి కారణమైన పాలకవర్గం ఎంతోకాలం నిలవదని తెలుసుకోలేకపోవడం కాషాయనేతల అవివేకానికి నిదర్శనం. ఈశాన్య రాష్ట్రాల సమస్యలు సంక్లిష్టమైనవి. అందులో మణిపూర్ సమస్య చాలా సున్నితమైనది. తెగల మధ్య ఘర్షణతో ప్రజా జీవనం నేడు పూర్తిగా అస్తవ్యస్తమైంది. హింసకు సంబంధించిన మూలకారణాలను వెతికి వాటి పరిష్కరించడానికి ఇరు వర్గాలతో చర్చలు జరపాలి. హింసాయుత ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యత తీసుకోవాలి. సామాజిక, ఆర్థిక అభివృద్ధి, మానవ హక్కుల ఉల్లంఘనల పట్ల సమగ్ర విధానాన్ని ప్రకటించాలి. సర్వం కోల్పోయి ఏ ఆధారం లేకుండా మిగిలిన కూకి, నాగ ప్రజల కుటుంబాలకు ప్రభుత్వం భరోసానిచ్చి చేయూతనివ్వాలి. అప్పుడే రాష్ట్రంలో పరిస్థితి కొంతైనా మెరుగుపడే అవకాశముంది.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,750	▲ 100
22 క్యారెట్లు	- 55,700	▲ 100
కిలో వెండి	- 82,400	▲ 400

ఉద్యోగులకు అన్యాయం జరగదు

- త్వరలోనే భాగ్యనగర్, గచ్చిబౌలి సొసైటీ స్థలాలు అప్పగిస్తాం : మంత్రి కేటీఆర్ హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ప్రభుత్వ ఉద్యోగులకు ఇండ్ల స్థలాల విషయంలో అర్హులైన ఒక్కరికి కూడా అన్యాయం జరగదని రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి సంబంధించిన భూ సమస్య పెండింగ్‌లో ఉందన్నారు. గతంలో వారికి కేటాయించిన భూమి అలాగే ఉందనీ, ఈ భూమిని ఉద్యోగులకు పంచేందుకు సీఎం కేసీఆర్‌తో చర్చిస్తామని హామీ ఇచ్చారు. భాగ్యనగర్ టీఎన్జీఓ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ ఇండ్ల స్థలాల పరిష్కారం కోసం రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో టీఎన్జీఓ కేంద్రం సంఘం అధ్యక్షులు, ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణగౌడ్ గురువారం మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ త్వరలోనే ఉద్యోగులకు చెందాల్సిన స్థలాలను వారికి అప్పగించేలా సీఎం కేసీఆర్‌తో చర్చిస్తామని హామీ ఇచ్చారు. స్వరాష్ట్రంలో ఏ ఒక్క ఉద్యోగికి కూడా అన్యాయం జరగదనీ, ఇప్పటి వరకు ఎంప్లాయి ఫ్రెండ్లీ సర్కారుగా ఉంటున్నామనీ, భవిష్యత్తులోనూ ఇదే కొనసాగుతుందని ఆయన అన్నారు.

సీఎం ప్రకటించిన ఖాళీలతో టీఆర్టీ నోటిఫికేషన్ ఇవ్వాలి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు ప్రకటించిన ఉపాధ్యాయ ఖాళీలతో టీఆర్టీ నోటిఫికేషన్‌ను ఇవ్వాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. గతేడాది అసెంబ్లీలో 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామనీ, అందులో 15 వేల ఉపాధ్యాయ పోస్టులున్నాయని వెల్లడించారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక శాఖకు 9,370 పోస్టులు ఖాళీగా ఉన్నాయంటూ విద్యాశాఖ నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. టెట్‌ను నిర్వహించి టీఆర్టీ ప్రకటన ఇస్తామంటూ ఏడాది కాలంగా ఊరిస్తూ ఇప్పుడు మళ్లీ హేతుబద్ధీకరణ పేరుతో ఉపాధ్యాయ పోస్టులకు కోత విధించడం సరైంది కాదని తెలిపారు. పోస్టులు తగ్గిస్తే ఆందోళన చేస్తామనీ, విద్యాశాఖ కార్యాలయాన్ని మరోసారి ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఒక్క పోస్టుకు 500 మంది పోటీ...

- ప్రభుత్వ ప్రకటనలో అస్పష్టత
- నిలోఫర్ ఆస్పత్రిలో నర్సింగ్ అభ్యర్థుల ఆందోళన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒక్క పోస్టు. అది కూడా కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఉద్దేశించింది. ఆ పోస్టు జోన్ ఆరు పరిధిలోకి వస్తుంది. హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రిలో ఉన్న ఒక్క కాంట్రాక్టు పోస్టుకు సంబంధించి గురువారం నిర్వహించిన వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల నుంచి దాదాపు 500 మంది నర్సింగ్ అభ్యర్థులు హాజరయ్యారు. భారీ వర్షాన్ని లెక్క చేయకుండా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన అభ్యర్థులకు అక్కడ ఒక్కటే పోస్టు ఉందనీ, అది కూడా జోన్ ఆరు పరిధిలోని వారికోసమేనని తెలపడంతో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. దీంతో ఆందోళనకు దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అదుపు చేసేందుకు చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. దీంతో అక్కడే బైఠాయించిన వారి నుంచి ఐదుగురితో ఆస్పత్రి సూపరింటెండెంట్ ఉషారాణి చర్చలు జరిపారు. ఒక్క పోస్టు అయినా సరే పారదర్శకంగా భర్తీ చేయాలనే ఉద్దేశంతో పూర్తి వివరాలతో తాము రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖకు పంపించినట్టు అభ్యర్థులకు నచ్చజెప్పారు. అయితే సమాచార, పౌర సంబంధాలశాఖ పత్రికలకు ఇచ్చిన ప్రకటనలో పోస్టుల సంఖ్య, జోన్ పరిధిపై స్పష్టత లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని వివరించారు. అయితే హాజరైన వారందరి నుంచి అర్హత సర్టిఫికేట్ల జిరాక్స్‌లను తీసుకున్నారు. సర్టిఫికేట్ల వెరిఫికేషన్ అనంతరం ఆ ఒక్క పోస్టును అర్హత ఉన్న వారితో నింపుతామని హామీ ఇచ్చారు. దీంతో అభ్యర్థులు ఆందోళన విరమించారు.

పదోన్నతుల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి : పీఆర్టీయూ తెలంగాణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బదిలీల కేసు మళ్లీ వారం రోజులపాటు వాయిదా వేయడం చూస్తుంటే ఇది కొలిక్కి వచ్చే అవకాశం లేదని పీఆర్టీయూ తెలంగాణ తెలిపింది. అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో కొందరు స్వార్థపూరితమైన ఆలోచనలతో ఉపాధ్యాయులను రెచ్చగొడుతూ పబ్బంగడుపుతున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం అంజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. బదిలీల జీవో చట్టబద్ధతను ప్రశ్నిస్తూ లక్షల రూపాయలు ఖర్చు చేసి ఉపాధ్యాయుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. తొమ్మిదేండ్లుగా ఎలాంటి పదోన్నతుల్లేకుండా ఒకే క్యాడర్‌లో రిటైర్ అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు కేసుతో సంబంధం లేని పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వారంలోపు పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించకుంటే విద్యాశాఖ సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

నేడు జి.కిషన్‌రెడ్డి ప్రమాణస్వీకారం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉదయం 8 గంటలకు భాగ్యలక్ష్మి దేవాలయంలో, ఆ తర్వాత పలు ఆలయాల్లో ఆయన పూజలు నిర్వహించనున్నారు. 9:30 గంటలకు ట్యాంక్‌బండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి, 10 గంటలకు అమరవీరుల స్థూపానికి నివాళ్లర్పిస్తారు. 11:45 నిమిషాలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు.

మోడీ దేశ విరోధి



సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తానని మోసం చేశారు. డీమానిటైజేషన్‌తో సామాన్యుల బతుకులను చితికిపోయేలా చేశారు. ఓవైపు కార్పొరేట్లకు రాయితీలిస్తూ మరోవైపు పేదలపై పన్నుల భారాన్ని మరింత పెంచుతూ పోతున్నారు. జీఎస్టీ పేరుతో రాష్ట్రాల ఆర్థిక హక్కులను లాగేసుకున్నారు. కార్పొరేట్ల కోసం కార్మికుల చట్టాలను కాలరాస్తున్నారు. నేరుగా వినియోగదారుల ఖాతాల్లోకే నగదు బదిలీ అంటూ పేదల సంక్షేమ పథకాల్లోనూ కోత పెడుతున్నారు. ఇలా తన ప్రభుత్వ విధానాలతో ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రజా విరోధి. దేశ విరోధి' అని సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఆగస్టు 9,10 తేదీల్లో తలపెట్టిన మహాపడావ్‌లో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్ర, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలరాజ్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర నాయకులు నర్సయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఎస్ఎల్ పద్మ, బీఆర్‌టీయూ నాయకులు మారయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు అరెల్లి కృష్ణ, టిఎస్‌టియుసి రాష్ట్ర నాయుకులు ప్రసాద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు జనార్దన్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. అఖిల భారత కార్మిక సంఘాల పిలుపులో భాగంగా క్విట్ ఇండియా డే ప్రచార క్యాంపెయిన్‌ను ఆగస్టు 9, 10 తేదీల్లో హైదరాబాద్‌తో సహా అన్ని జిల్లాల్లో జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ఉంచబోతున్న 15 డిమాండ్లను వివరించారు. తీర్మానాన్ని సదస్సు ఆమోదించింది.

సదస్సునుద్దేశించి తపన్‌సేన్ మాట్లాడుతూ ..దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒక్కొక్క దాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగిస్తూ పోతున్నదని విమర్శించారు. దేశ ఉత్పాదనలో కీలక పాత్ర పోషిస్తూ సంపద సృష్టిస్తున్న కార్మికులు, కర్షకులను నిండా ముంచి కార్పొరేట్ల జేబులను మోడీ సర్కారు నింపుతున్న తీరును వివరించారు. కార్పొరేట్లకు మోడీ దళారీగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మణిపూర్ రాష్ట్రం మండిపోతున్నదనీ, స్కూళ్లు, కాలేజీలు ఇలా అన్ని వ్యవస్థలు బంద్ అయిపోయాయని తెలిపారు. ఒక సెక్షన్ మరో సెక్షన్‌పై దాడులకు దిగుతున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం సైలెంట్‌గా ఉండటాన్ని తప్పుబట్టారు. వందేభారత్ రైళ్ల కోసం ఇతర రైళ్లను రెండు, మూడు గంటలు ఆపుతూ సామాన్య ప్రయాణికులను ఇబ్బందికి గురిచేస్తున్నారనీ, అధిక చార్జీలున్న వాటితో సామాన్యులకు ఏమైనా ప్రయోజనమా? కొందరి కోసం అందర్నీ ఇబ్బంది పెట్టడం తగునా? అని ప్రశ్నించారు. విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయకపోతే నిధులు ఇవ్వబోమని కేంద్రం రాష్ట్రాలను బెదిరిస్తున్న తీరును వివరించారు. కరెంటుకు కూడా ప్రీపెయిడ్ రీచార్జి అంటే సామాన్యులపై భారాలు మోపడమేనన్నారు. గ్యాస్ సిలిండర్లకు వినియోగదారులే డబ్బులు చెల్లిస్తే సబ్సిడీ నేరుగా బ్యాంక్ అకౌంట్‌లలో వేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారనీ, స్మార్ట్‌మీటర్ల విషయంలోనూ అదే జరగబోతుందని వివరించారు. షిప్పు యార్డులను, రవాణారంగాన్ని మోడీ సర్కారు కార్పొరేట్లకు కట్టబెడుతున్న తీరును ఎండగట్టారు. కార్పొరేట్లకు అధిక లాభాలు సంపాదించి పెట్టేందుకు కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చారని తెలిపారు. రాబోయే కాలంలో పర్మినెంట్ కార్మికులు ఉండబోరనీ, ఫిక్సడ్‌టర్మ్ ఎంప్లాయీస్ మాత్రమే ఉంటారని తెలిపారు. ఢిల్లీ రైతాంగ రైతాంగ పోరాట విరమణ సమయంలో రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. మెజార్టీ మీడియా కార్పొరేట్ల చేతుల్లోనే ఉందనీ, అంబానీ చేతుల్లోనే ఎక్కువుందని విమర్శించారు. అందుకే మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు, మతం పేరుతో చేస్తున్న రాజకీయాలను మెజార్టీ మీడియా చూపెట్టడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీని తరిమికొట్టేం దుకు కార్మికులు, కర్షకులు ఐక్యమై పోరాటాల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. నిరంకుశత్వం ఎల్లకాలం సాగదంటూ హిట్లర్, ముస్సోలిని గురించి తపన్ సేన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. "ప్రజల్ని రక్షించుకుందాం..దేశాన్ని రక్షించుకుందాం.."అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి వై.నాగన్న, ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు ఎమ్‌డీ.యూసుఫ్, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు, సీనియర్ నేత నర్సయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, బీఆర్‌టీయూ అధ్యక్షులు జి.రాంబాబుయాదవ్, టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంకె.బోస్, ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏఐయూటీయూసీ రాష్ట్ర నాయకులు బాబూరావు, ఇన్సూరెన్ రీజినల్ ప్రధాన కార్యదర్శి నాయకులు రవీంద్రనాథ్ ప్రసంగించారు.

చట్టసభల్లో వ్యాపార, పారిశ్రామికవేత్తలు ఎంపీలు, ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారనీ, అక్కడ కార్మికుల అనుకూల నిర్ణయాలు జరుగుతాయని ఆశించడం భ్రమేనని అన్నారు. అయితే, కార్మికులంతా ఐక్యంగా పోరాటాల్లోకి వచ్చి పాలకులను వెనక్కి కొట్టొచ్చని చెబుతూ పలు సంఘటనలు వివరించారు. ఎన్టీఆర్ హయాంలో ఏడేండ్లలో మూడుసార్లు కనీసవేతనాల జీవోలను సవరించిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదేండ్ల కాలంలో ఒక్కసారి కూడా సవరించలేదని విమర్శించారు. ఇప్పటికే కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 12 గంటల పనివిధానం అమలవుతున్నదనీ, తెలంగాణలోనూ కనిపించని పద్ధతిలో పరిశ్రమలు కార్మికులతో 12 గంటలు పనిచేయిస్తున్న తీరును వివరించారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా కొట్లాడాలన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న మోడీకి ఈ దేశాన్ని పాలించే అర్హత లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని సాగనంపేందుకు కార్మికులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆకలిపెరిగేకొద్దీ పోరాటాలు తీవ్రమవుతాయన్నారు. కార్పొరేట్లు దేశంలోని సహజవనరులను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకోవాలని చూస్తున్నారనీ, దీన్ని తిప్పికొట్టాలని కార్మికులను కోరారు.

రాష్ట్రంలో కూరగాయల విస్తీర్ణం పెంచాలి

- మంత్రి నిరంజన్‌రెడ్డి సూచన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. నెల వారీగా కూరగాయల వినియోగం, సాగు, ఉత్పత్తి, సన్న, చిన్నకారు రైతులపై మరోసారి అధ్య యనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కూరగా యల విత్తనాల ధరలు, మార్కెట్‌లో కూరగాయల ధరలు, రైతులకు అవసరమైన సౌకర్యాలు తదితరాంశా లపై పరిశీలించాలన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో 'కూరగాయల సాగు'పై మంత్రి సమీక్షించారు. సమావేశంలో రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉద్యాన శాఖ సంచాలకులు హన్మంతరావు, వ్యవసాయ శాఖ ఉప కార్యదర్శి సత్య శారద, జాతీయ విత్తన సంస్థ ప్రాంతీయ అధికారి బ్రిట్టో తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, నూతన జిల్లా కేంద్రాల్లో కూరగాయల సాగును పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై సూచనలు చేయాలన్నారు. కూరగాయల సాగులో ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఆచరణాత్మక విధానాలను పరిశీలించాలని కోరారు.

ప్రకటనల కోసం రూ.3,064.42 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

పర్యటనలకు రూ.2,54,87,01,373 ఖర్చు చేసినట్టు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి మురళీధరన్ తెలిపారు. 2019 ఆగస్టు నుంచి తొమ్మిది దేశాల్లో మోడీ పర్యటించారని అన్నారు.

దేశంలో పెట్రోల్, డీజిల్ ధర లీటర్‌కు రూ.27 పెరుగుదల

దేశంలో పెట్రోల్, డీజిల్ ధర లీటర్‌కు రూ.27 పెరిగిందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. 2020 ఏప్రిల్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 69.59 ఉంటే, 2023 జులై నాటికి రూ. 96.72కు పెరిగిందని, అంటే రూ.27.13 పెరిగిందని తెలిపారు. అలాగే డీజల్ ధర రూ.62.29 నుంచి 89.62కి, అంటే రూ.27.33 పెరిగిందన్నారు.

పెట్రోల్ ధర ఏపీలోనే అత్యధికం

దేశంలో పెట్రోల్ ధర ఏపీలోనే అత్యధికంగా ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న వ్యాట్ పన్నులకు అనుగుణంగా చమురు ధరలు ఉన్నాయని తెలిపారు.

ఏపిలో పెట్రోల్ లీటరుకు రూ. 111.87, డీజిల్ రూ. 99.61గా ఉందని అన్నారు. రెండో స్థానంలో కేరళ, తెలంగాణలు ఉన్నాయని అన్నారు. డీజిల్ ధరల్లో లక్షద్వీప్ మాత్రం తొలి స్థానంలో ఉందని, రెండో స్థానంలో ఏపీ ఉందని తెలిపారు. తెలంగాణలో మాత్రం పెట్రోల్ లీటరుకు రూ. 109.66, డీజిల్ రూ. 97.82 ఉన్నట్టు కేంద్రమంత్రి చెప్పారు.

గ్యాస్ సబ్సిడీలో రూ.16,781 కోట్ల కోత

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడిలో భారీగా కోత విధించింది. రూ.16,781 కోట్లు కోత విధించినట్టు కేంద్ర పెట్రోలియం, సహజ వనరుల శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలీ తెలిపారు. ఎంపీలు రఘురామ కష్ణరాజు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మన్నె శ్రీనివాసరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2010-11లో గ్యాస్ సబ్సిడి రూ. 23,746 కోట్లు ఇస్తే, దాన్ని మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2022-23 నాటికి రూ.6,965 కోట్లకు తగ్గించారని తెలిపారు.

కేంద్రప్రభుత్వంలో 9,64,359 పోస్టుల ఖాళీ

కేంద్ర ప్రభుత్వ విభాగాలు, మంత్రిత్వ శాఖల్లో 9,64,359 పోస్టుల ఖాళీగా ఉన్నాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022 మార్చి 1 నాటికి 79 మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో 9,64,359 పోస్టుల ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

మూడేండ్లలో రూ.1,09,859 కోట్ల టోల్ ఫీజు వసూలు

మూడేండ్లలో రూ.1,09,859.02 కోట్ల టోల్ ఫీజు వసూలు చేసినట్టు కేంద్ర రోడ్డు, జాతీయ రహదారుల మంత్రి నితీన్ గడ్కరీ తెలిపారు. లోక్‌సభలో ఒకప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2020-21లో రూ. 27,923.80 కోట్లు, 2021-22లో రూ. 33,907.72 కోట్లు, 2022-23లో రూ. 48,028.22 కోట్ల టోల్ ఫీజు వసూలు చేసినట్టు తెలిపారు.

19,687 చిన్న పరిశ్రమలు మూత

దేశంలో గత మూడేండ్లలో 19,687 చిన్న పరిశ్రమలు మూతపడ్డాయని కేంద్ర మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 01.07.2020 జులై 1 నుంచి 2021 మార్చి 31 మధ్య 175, 2021 ఏప్రిల్ 1 నుంచి 2022 మర్చి 31 మధ్య 6,222, 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 మధ్య 13,290 ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయని తెలిపారు. 1,32,205 ఉద్యోగులు ఉపాధికి దూరం అయ్యారని తెలిపారు.

న్యాయమూర్తుల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రాతినిధ్యానికి ప్రతిపాదన లేదు

న్యాయమూర్తుల నియామకాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం కల్పించడానికి రాజ్యాంగాన్ని సవరించే ప్రతిపాదన ప్రస్తుతం లేదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. దేశంలో హైకోర్టుల్లో 335 న్యాయ మూర్తులు పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అలాగే జిల్లా, సబార్డినేట్ న్యాయస్థానాల్లో 5,375 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. జూలై 1 నాటికి సుప్రీం కోర్టులో 69,766 కేసులు, జులై 14 నాటికి హైకోర్టుల్లో 60,62,953 కేసులు, జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 4,41,35,357 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

ఓటరు కార్డుకు ఆధార్ లింక్ తప్పని సరికాదు

ఓటరు కార్డుకు ఆధార్ లింగ్ తప్పని సరికాదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధార్ చట్టం-2016 ప్రకారం ఓటర్ ఐడీకి ఆధార్ లింక్ చేయడాన్ని తప్పనిసరి చేయలేదని తెలిపారు.

అయితే, ఎన్నికల చట్టాల (సవరణ) చట్టం, 2021, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 23 ఆధారంగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు ఇప్పటికే ఉన్న లేదా కాబోయే ఓటర్లు ఆధార్ కార్డులను అందించాలని కోరు తున్నారు. అది కూడా స్వచ్ఛంద ప్రాతిపదికనే అని అన్నారు.

మూసీ నదిపై స్కైవే నిర్మాణానికి ప్రతిపాదన అందలేదు

మూసి నదిపై స్కైవే నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రతిపాదన అందలేదని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు మాలోతు కవిత, జి. రంజిత్ రెడ్డి అగిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమా ధానం ఇచ్చారు. మూసీ నది సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సవరించిన ప్రతిపాదనలు అందజేయలేదని తెలిపారు.

విద్యాసంస్థలకు నేడూ సెలవు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అయితే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు శనివారం కూడా సెలవు ఉంటుందని స్పష్టం చేసింది. శుక్ర, శనివారాలు రెండురోజులపాటు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. వైద్యం, పాల సరఫరా తదితర అత్యవసర సేలవు కొనసాగుతాయని తెలిపారు. ప్రయివేటు సంస్థలు కూడా వాటి కార్యాలయాలకు సెలవులు ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖను సీఎం ఆదేశించారు. అయితే గురువారం ఉదయం పిల్లలు, ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లాక మంత్రి సబిత ఉదయం 8.30 గంటలకు సెలవులు ప్రకటించడం గమనార్హం. ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వర్షాల కారణంగా బుధవారం రాత్రి లేదంటే గురువారం ఉదయం ఎనిమిది గంటల్లోపే సెలవులు ప్రకటిస్తే బాగుండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకోవైపు గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు ప్రభుత్వ ప్రయివేటు, ఎయిడెడ్ విద్యాసంస్థలన్నింటికీ సెలవులుంటాయన్న ఆదేశాలను విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ గురువారం సాయంత్రం ఏడు గంటలకు విడుదల చేశారు. దీనిపై ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం బడులకు వెళ్లాక సెలవుంటుందని ప్రకటించడం, బడులు ముగిసి ఇంటికి వచ్చాక ఆదేశాలు జారీ చేయడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. శుక్ర, శనివారాల్లో రెండురోజులపాటు జీహెచ్ఎంసీ పరిధిలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

25న మణిపూర్ సంఘీభావ దినం : కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన అంతర్జాతీయంగా భారతదేశాన్ని సిగ్గుతో తలదించుకునేలా చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దీనికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్మే కారణమని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది అత్యంత అనాగరిక, ఆటవిక చర్య అని విమర్శించారు. తక్షణమే ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్టు చేసి అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో, మణిపూర్‌లో ఉన్న బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ స్వార్థ పూరిత రాజకీయాల వల్లే రెండునెలలకు పైగా మణిపూర్ జాతుల ఘర్షణలతో అట్టుడుకుతున్నదని విమర్శించారు. సుప్రీం కోర్టు మణిపూర్ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించేంత వరకు ప్రధాని మోడీ మౌనం వహించారని తెలిపారు. మణిపూర్ ఘటనను ఖండించాలనీ, బీజేపీ ప్రభుత్వాల వైఖరిని వ్యతిరేకించాలని, ఈ నెల 25న సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించే 'మణిపూర్ సంఘీభావ దినం'కు మద్దతు ప్రకటించాలని కోరారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి : పీవోడబ్ల్యూ

మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై జరిగిన దారుణ అఘాయిత్యాన్ని, లైంగిక దాడిని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ వి సంధ్య గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. నేరస్తులను శిక్షించాలని తెలిపారు. మణిపూర్‌లో మానవ హక్కుల హననం జరుగుతున్నదనీ, ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు

దోస్త్ మూడోవిడతలో 72,949 మందికి సీట్ల కేటాయింపు

22 నుంచి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు

- ఇప్పటి వరకు 79,505 మంది ప్రవేశం
- ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి
- ఆగస్టు 1 నుంచి ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడో విడతలో 72.949 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ, వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు దోస్త్ మూడో విడత సీట్లను గురువారం కేటాయించారు. ఇంట్రా కాలేజీ, ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ఒక ప్రకటనలో విడుదల చేశారు. దోస్త్ మూడో విడతలో 79,356 మంది వెబ్‌ఆప్షన్లు నమోదు చేశారని వివరించారు.

మొదటి ప్రాధాన్యత ద్వారా 55,313 మంది, రెండో ప్రాధాన్యత ద్వారా 17,636 మంది విద్యార్థులు సీట్లు పొందారని తెలిపారు. తక్కువ వెబ్‌ఆప్షన్లు నమోదు చేయడం వల్ల 6,407 మంది సీట్లు పొందలేకపోయారని పేర్కొన్నారు. సీట్లు పొందిన వారిలో ఆర్ట్స్ 10,939 మంది, కామర్స్ (బీబీఏ కలిపి) 32,209 మంది, లైఫ్ సైన్సెస్ 16,859 మంది, ఫిజికల్ సైన్సెస్ 12,620 మంది, డీ ఫార్మసీ 235 మంది, ఇతరులు 87 మంది కలిపి మొత్తం 72,949 మందికి సీట్లు కేటాయించామని వివరించారు. సీటు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ శనివారం నుంచి ఈనెల 25 వరకు చేయాలనీ, కాలేజీల్లో సీసీఓటీపీ సమర్పించి సీటును ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఈనెల 27 నుంచి 29 వరకు దోస్త్ ఇంట్రా కాలేజీ విడత ద్వారా వెబ్ ఆప్షన్లను నమోదు చేయాలని తెలిపారు. 31న సీట్లను కేటాయిస్తామని వివరించారు. కాలేజీల్లో సీట్లు ధ్రువీకరించుకున్న విద్యార్థులకే ఇంట్రా కాలేజీ విడతకు అర్హులని స్పష్టం చేశారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ప్రత్యేక విడత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అదేనెల 11 వరకు గడువుందని పేర్కొన్నారు. వచ్చేనెల ఒకటి నుంచి 12 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు ప్రక్రియ ఉంటుందని వివరించారు. 16న సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. 16 నుంచి 19 వరకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. 17 నుంచి 19 వరకు కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. అయితే మొదటి విడతలో 45,690 మంది, రెండో విడతలో 33,815 మంది కలిపి 79,505 మంది సెల్ఫ్‌రిపోర్టింగ్ చేశారని వివరించారు. కాగా ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్ మహమూద్ విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణను గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వి వెంకటరమణ పాల్గొన్నారు. ఉన్నత విద్యామండలి మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు.

నిరంతర వైద్యసేవల కోసం...

- కమాండ్ కంట్రోల్ సెంటర్

040-24651119 ఏర్పాటు:మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకుగాను రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ' 040-24651119' ఏర్పాటు చేసినట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఇదే విధంగా జిల్లా స్థాయి లో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయా లని వైద్యాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో వైద్యా రోగ్య శాఖ సన్నద్ధత, ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై అన్ని విభాగాల ఉన్నతాధికారులు, జిల్లా వైద్యాధికారులతో గురు వారం సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వైద్యసేవలకు అంతరాయం కలగకుండా ఉపకేంద్రం నుంచి హైదరా బాద్‌లోని ప్రధాన ఆస్పత్రుల వరకూ పూర్తి సంసిద్ధతతో ఉండాలని ఆదేశిం చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యవసర వైద్యసేవలందించేందుకు అవసరమైతే హెలికాప్టర్ సేవలను వినియోగిస్తామని స్పష్టం చేశారు. 108, 102 వాహన సేవలను పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లను ఏఎస్ఎం, మెడికల్ ఆఫీసర్లు సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించాలని కోరారు. జిల్లా, ప్రాంతీయ ఆస్పత్రులతో పాటు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా,శిశు కేంద్రాలు, ఆస్పత్రులలో అత్యవసర వైద్యసేవలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాతావరణశాఖ సూచనలను పాటించాలనీ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ తదితరులు పాల్గొన్నారు.

పొద్దస్తమానం వానే

- కరీంనగర్ జిల్లా గుండిలో 15.8 సెంటీమీటర్ల అత్యంత భారీ వర్షం
- వికారాబాద్, రంగారెడ్డి, కరీంనగర్, మేడ్చల్ జిల్లాల్లో భారీ వర్షాలు
- 923 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు
- వచ్చే మూడ్రోజులూ ఇలాగే.. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో గురువారం పొద్దస్తమానం వాన పడింది. రాష్ట్రంలో గురువారం రాత్రి 10:30 గంటల వరకు 933 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. 9 ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షం(12 సెంటీమీటర్లకుపైగా), 150 ప్రాంతాల్లో భారీ వర్షం(6.5 నుంచి 11.5 సెంటీమీటర్ల వరకు) కురిసింది. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండిలో అత్యంత భారీ వర్షం పడింది. అక్కడ 15.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా ఇదే అత్యధికం. గురువారం వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, కరీంనగర్ జిల్లాల్లో ఎక్కువ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వచ్చే మూడ్రోజులు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ, అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు.

ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఒడిశా తీరంలో అల్పపీడనం ఏర్పడింది. దానికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు వ్యాపించి ఎత్తుకు వెళ్లే కొలది దక్షిణ వైపు వంగి ఉందని తెలిపారు. 21వ తేదీకి సంబంధించి కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను, పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికను వాతావరణ శాఖ జారీ చేసింది.

గురువారం అత్యధిక వర్షపాతం నమోదైన ఐదు జిల్లాలివే

గుండి (కరీంనగర్ జిల్లా)	15.8 సెంటీమీటర్లు
ముజాహిద్‌పూర్ (వికారాబాద్ జిల్లా)	13.6 సెంటీమీటర్లు
పుట్టపహాడ్ (వికారాబాద్ జిల్లా)	13.1 సెంటీమీటర్లు
కందువాడ(రంగారెడ్డి)	12.5 సెంటీమీటర్లు
కేతిరెడ్డిపల్లి(రంగారెడ్డి)	12.5 సెంటీమీటర్లు
చందనవల్లి(రంగారెడ్డి)	12.1 సెంటీమీటర్లు

అటవీ బిల్లును ఆమోదించొద్దు

- దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు
- దేశానికి మరణ శాసనం అవుతుంది
- కార్పొరేట్ దోపిడీకి బాట వేస్తుంది
- పర్యావరణవేత్తల ఆందోళన



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అడవుల సంరక్షణపై సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో దానిని ఆమోదించవద్దని డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలోనూ, 16 రాష్ట్రాలలోనూ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలు, వాతావరణ పరిరక్షణ బృందాల సభ్యులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనలకు హాజరయ్యారు. నిరసనకారులు 'భారత అడవులను కాపాడండి' అనే నినాదంతో ఇప్పటికే ఆన్‌లైన్‌లో ప్రచారం చేపట్టారు. బిల్లును ఆమోదించవద్దని రాజకీయ నాయకులు, పార్లమెంట్ సభ్యులను కోరుతూ ఇ-మెయిల్ సందేశాలు కూడా పంపారు. ఈ కార్యక్రమాలకు తోడుగా ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్, పంజాబ్ తదితర రాష్ట్రాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నో, ఛత్తీస్‌ఘర్‌లోని హాస్‌డియోతో పాటు కోల్‌కతా, విశాఖపట్నం నగరాలలో కూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి.

'అడవులు' అనే పదం నిర్వచనాన్ని ఈ బిల్లు నీరుకారుస్తోందని, ఇది ఆమోదం పొందితే దేశానికి, ప్రజలకు మరణశాసనం అవుతుందని వన్యప్రాణుల బోర్డు మాజీ సభ్యుడు, యునైటెడ్ కన్జర్వేషన్ మూవ్‌మెంట్ అధ్యక్షుడు జోసెఫ్ హూవర్ ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణానికి సంబంధించిన బిల్లులలో ఇది అత్యంత విధ్వంసకరమైనదని వ్యాఖ్యానించారు. 'జీవ వైవిధ్యాన్ని, అడవులను కాపాడతానని ప్రధాని మోడీ చెబుతుంటారు. అయితే ఆయన మనుషులు లోక్‌సభలో సవరణ బిల్లును ఆమోదించడం ద్వారా అడవులను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు' అని మండిపడ్డారు. అడవులుగా పరిగణించకపోయినప్పటికీ పర్వత శ్రేణి ప్రాంతాన్ని స్థానిక తెగల వారు కాపాడుకుంటూ వస్తున్నారని, ఈ బిల్లు ఆమోదం పొందితే అది కనుమరుగవుతుందని ఆరావళి బచావ్ సిటిజన్స్ మూవ్‌మెంట్ వ్యవస్థాపక సభ్యుడు, ట్రస్టీ నీలం అహ్లువాలియా హెచ్చరించారు. 'దేశంలోని 39,063 హెక్టార్ల పర్వత శ్రేణి ప్రాంతాన్ని స్థానిక తెగల వారు పరిరక్షించుకుంటున్నారు. ఈ భూములను అడవులుగా ప్రభుత్వం నోటిఫై చేయలేదు. ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే పర్వత శ్రేణి ప్రాంతం మొత్తం అదృశ్యమవుతుంది' అని ఆయన తెలిపారు.

న్యాయస్థానాలు అడవుల ప్రాధాన్యతను చాటిచెబుతున్నప్పటికీ ప్రభుత్వాలు మాత్రం వాటిని సంపన్నులకు దోచి పెడుతున్నాయని లెట్ ఇండియా బ్రీత్ సంస్థకు చెందిన యష్ మార్వా తెలిపారు. సవరణ బిల్లు ఆమోదం పొందితే అటవీ సంపదను ఎలాంటి నియంత్రణ లేకుండా అమ్మకానికి పెడతారని, దోపిడీ చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.

అటవీ చట్టంలో ప్రతిపాదించిన సవరణలు రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కోల్‌కతాలో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న వారియర్ మామ్స్ ప్రతినిధి సమీక్షా ఆచార్య మాట్లాడుతూ 'కోల్‌కతాలో అసాధారణ వడగాల్పులు వీస్తుంటాయి. వాతావరణ పరిస్థితులు దారుణంగా ఉంటాయి. ఇప్పుడు ఈ సవరణ బిల్లుతో మా నగరంలోని పచ్చని ప్రాంతం మొత్తం మాయమవుతుంది. బంగాళాఖాతంలో ఏర్పడే తుపానులను మర అడవులు అడ్డుకుంటున్నాయి. ఈ బిల్లుతో వాటిని కూడా నాశనం చేస్తారు' అని వాపోయారు.

గోవాలోని రయా గ్రామంలోని యువత తమ గ్రామ సమీపంలో ఉన్న అడవులను కాపాడండంటూ ప్రదర్శన నిర్వహించారు. గోవాలోని చాలా గ్రామాలలో చెట్టూ చేమలు, పొదలు వాలుగా ఉండి వరద నీటి ప్రవాహాలను అడ్డుకుంటాయి. అయితే వీటిని ప్రభుత్వాలు అడవులుగా గుర్తించడం లేదు. బిల్లు ఆమోదం పొందితే రియల్ ఎస్టేట్ కంపెనీలు, నిర్మాణ కంపెనీలు వాటిపై కన్నేస్తాయని పర్యావరణవేత్త ఫరై దివాన్ పటేల్ చెప్పారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం ఎస్టీలకు, సంప్రదాయకంగా అటవీ భూములలో సేద్యం చేసుకుంటున్న వారికి లభిస్తున్న రక్షణ ఇక దొరకదని నిపుణులు హెచ్చరించారు. ఎందుకంటే ఈ భూములు అటవీ సంరక్షణ చట్టం పరిధిలో లేవు.

మణిపూర్ ఘటనకు నిరసనగా భారీ ప్రదర్శనలు



ఇంఫాల్/న్యూఢిల్లీ : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను నిరసిస్తూ చురాచంద్‌పూర్‌లో గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అమానుష చర్యకు పాల్పడిన కామాంధులపై తక్షణమే చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అటు దేశ రాజధాని ఢిల్లీలోనూ మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు నెత్తా డి సౌజా నేతృత్వంలో వందలాది మంది కార్యకర్తలు జంతర్‌మంతర్ వద్ద ప్రదర్శన జరిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని, మహిళలకు అక్కడ భద్రతే కరువైందని డి సౌజా ఆరోపించారు. మణిపూర్ హింసపై మౌనం వహిస్తున్న ప్రధాని మోడీ కూడా బాధ్యత వహించాలని అన్నారు. కాగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్లమెంట్ భవనం వైపు ప్రదర్శనగా వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోకో పఢీ మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలకు గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కానీ, ప్రధాని కానీ బాధ్యత తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

అవినీతిపై మోడీ వ్యాఖ్యలు హాస్యాస్పదం

- వారి వైపు అవినీతి పార్టీలు : తమిళనాడు సీఎం స్టాలిన్



న్యూఢిల్లీ : ప్రధాని మోడీ ప్రతిపక్ష పార్టీలపై ఇటీవల చేసిన వ్యాఖ్యల మీద తమిళనాడు సీఎం ఎం.కె స్టాలిన్ స్పందించారు. అవినీతిపై మోడీ చేసిన వ్యాఖ్యలు 'బ్లాక్ కామెడీ' అని వివరించారు. అక్రమాస్తుల కేసులను ఎదుర్కొంటున్న నాయకులు వారి పక్షాన ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు రాసిన లేఖలో స్టాలిన్ పై విధంగా పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత పళనిస్వామి 'ఏఐఏడీఎంకేలోని ఒక విభాగానికి' నాయకత్వం వహించే నాయకుడని వ్యంగ్యాస్త్రం సంధించారు. బహిష్కరణకు గురైన నాయకుడు పన్నీర్‌సెల్వం ఏఐఏడీఎంకే నాయకత్వంపై రాజకీయ, న్యాయపరమైన వాదనలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. "జులై 18న ఢిల్లీలో ఎన్డీయే సమావేశాన్ని హడావుడిగా ఏర్పాటు చేశారు. ప్రతిపక్షాల బెంగళూరు సమావేశాన్ని ముందుగానే ప్లాన్ చేశారు. పళనిస్వామి వంటి పలువురు నాయకులు దేశ రాజధానిలో జరిగిన సమావేశంలో పాల్గొనడం ద్వారా తమ 'విధేయతను' ప్రదర్శించవలసి వచ్చింది. బీజేపీ, దాని కూటమి పార్టీలైన అన్నాడీఎంకే రెండూ చేతులు కలపడం తప్ప మరో మార్గం లేదు. 'నిజం' ఏమిటంటే, రెండు వైపులా కాషాయ పార్టీ దాని మిత్రపక్షాలకు ప్రజల్లో ఎటువంటి ప్రభావం లేదు" అని స్టాలిన్ పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలపై అవినీతి ఆరోపణలు చేయడం, అవినీతి కేసులను ఎదుర్కొన్న పార్టీలను తన దగ్గర ఉంచుకోవడంపై ప్రధాని మోడీ మాట్లాడటం హాస్యభరితమైన వేదన అని అభివర్ణించారు. ప్రజల్లో ఉన్న 'మత, ప్రజావ్యతిరేక శక్తుల'ను బయటపెట్టాలని స్టాలిన్ తన పార్టీ కార్యకర్తలకు ఉద్బోధించారు. 'నలభై మాది (తమిళనాడులో 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలో ఒకటి), దేశం మనది' అనే లక్ష్యంతో ఎన్నికలకు సిద్ధం కావాలని డీఎంకే కార్యకర్తలను ఆయన కోరారు.

సివిల్స్‌తో ప్రజా సేవకు అవకాశం

- పేదరికం ప్రతిభకు అడ్డు కాదు : బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఐఏఎస్ బుర్రా వెంకటేశం



నవతెలంగాణ- ఓయూ

ప్రజా సంక్షేమానికి అవసరమైన విధానాలను రూపొందించి.. వారికి సేవ చేస్తూ గౌరవాన్ని పొందే అవకాశం కేవలం సివిల్ సర్వీస్‌లోనే లభిస్తుందని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, ఐఏఎస్ బుర్రా వెంకటేశం అన్నారు. బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో గురువారం సాయంత్రం సివిల్స్ విజేతలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. స్టడీ సర్కిల్ రూపొందించిన కెరియర్ గైడెన్స్ కరపత్రాన్ని బుర్రా వెంకటేశం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది సివిల్స్ టాపర్‌లో గురుకుల విద్యాసంస్థల్లో చదివిన వారు ఉండటం అభినందనీయమన్నారు. గురుకుల విద్య అత్యున్నతమైన క్రమశిక్షణ ఇస్తుందనడానికి సివిల్స్ టాపర్‌గా నిలిచిన వారే నిదర్శనమని చెప్పారు. బీసీ గురుకులంలో ప్రాథమిక విద్య ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నత విద్య అభ్యసించి.. ఎన్నో అవరోధాలను అధిగమించి తాను సివిల్స్ సాధించానని చెప్పారు. ఈరోజు యువత పేదరికాన్ని సవాల్ చేస్తూ సివిల్స్ టాపర్‌గా నిలవడం వారి నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ప్రతిభ ఉన్న వారికి సివిల్స్, గ్రూప్స్ కోచింగ్ సంక్షేమ శాఖ అందిస్తుందని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓయూలో స్టడీ సెంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ ప్రొ.చింత గణేషం మాట్లాడుతూ.. సివిల్ సాధించాలని ఆసక్తి ఉన్నవాళ్లకి ఓయూ అవకాశాలు కల్పిస్తుందని, ప్రతి ఏటా సివిల్స్ విజేతలతో ముఖాముఖి నిర్వహించి యువతను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఓయూ యూజీసీ అఫైర్స్ డీన్ ప్రొ. జి.మల్లేశం మాట్లాడుతూ.. తాను ఎంతో పేదరికం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగానని, ప్రతిభకు పేదరికం అడ్డు కాదని అన్నారు. కష్టపడితే అవకాశాలు వస్తాయని చెప్పారు. సివిల్స్‌లో ఆలిండియా మూడో ర్యాంకు సాధించిన ఉమాహారతి, 35 ర్యాంకర్ సాంకేత్ కుమార్, 60 ర్యాంకర్ సాయి ప్రణవ్, 94వ ర్యాంకర్ సాయికృష్ణ, 200 ర్యాంకర్ మహేష్ కుమార్, 410 ర్యాంకర్ రేవయ్య, 510 ర్యాంకర్ ప్రణీత్, 548 ర్యాంకర్ హిమ వంశీ, 646 ర్యాంకర్ అపూర్వ తదితరులు పాల్గొని తాము సివిల్స్ సాధించడంలో ఎదుర్కొన్న అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు.

అనంతరం విశ్వసాహితీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "అమ్మానాన్న అనురాగం" డాన్స్ కాంపిటీషన్‌లో విజేతలకు అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ, ప్రొ.చల్లమల్ల వెంకటేశ్వర రావు, ప్రొ. మంగు, సైకాలజిస్ట్ వీరేందర్, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు చంద్రశేఖర్, అలోక్ కుమార్, తిరుపతయ్య, జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్స్, ఓయూ విద్యార్థులు, ఎంజెపి, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్లకు సెలవు ప్రకటించే అవకాశమివ్వండి

- సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయనే కారణంగా విద్యాసంస్థలకు రెండురోజులు సెలవులిస్తున్నట్టు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా వర్షాలున్నాయనే సెలవులు ప్రకటించారని గురువారం ఒక ప్రకటనలో గుర్తు చేశారు. రాష్ట్రమంతటా వర్షం ఒకేరకంగా ఉండడం లేదని పేర్కొన్నారు. వర్షం లేని జిల్లాలు కూడా ఉంటున్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితులు ఉత్పన్నమైనపుడు ఆయా జిల్లాల కలెక్టర్లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సెలవు ప్రకటించే విధంగా అవకాశం కల్పించాలని సూచించారు. ఇది సముచితంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు ఆయన లేఖ రాశారు.

పాత వారినే గెస్ట్ లెక్చరర్లుగా తీసుకోవాలి

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత విద్యాసంవత్సరంలో పనిచేసిన వారినే గెస్ట్ లెక్చరర్లుగా తీసుకోవాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మరో ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు గురువారం ఆయన లేఖ రాశారు. ఈ విద్యాసంవత్సరం కొత్తగా గెస్ట్ లెక్చరర్ల తీసుకునేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఇంటర్ విద్యా కమిషనర్ ఉత్తర్వులిచ్చారని తెలిపారు. కాలేజీలు జూన్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యాయనీ, 50 రోజులు గడిచాయని పేర్కొన్నారు. ఈ సమయంలో మళ్లీ నోటిఫికేషన్ జారీ చేసి పోస్టులు భర్తీ చేయడానికి సమయం సరిపోదనీ, అది సరైన పద్ధతి కాదని విమర్శించారు. కాబట్టి గతేడాది పనిచేసిన గెస్ట్ లెక్చరర్లనే తిరిగి తీసుకోవాలనీ, అందుకు విద్యాశాఖకు తగు ఆదేశాలను జారీ చేయాలని సీఎం కేసీఆర్‌ను ఆయన కోరారు.

ఎంఎంటీఎస్ పొడిగింపుతో టెంపుల్ టౌన్ స్టేషన్‌కు మెరుగైన సేవలు

- యాదాద్రి రైల్వేస్టేషన్ తనిఖీలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైల్వే శాఖ చేపట్టిన ముఖ్యమైన ప్రాజెక్ట్‌లో భాగంగా ఎంఎంటీఎస్ పొడిగింపుతోపాటు యాదాద్రి స్టేషన్ అభివద్ధి పనులను కూడా చేపడుతున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. ఈ రెండు పనులను పూర్తి చేయడం వల్ల రైలు ప్రయాణీకులకు ముఖ్యమైన టెంపుల్ టౌన్ స్టేషన్(యాదాద్రి)కు మెరుగైన ప్యాసింజర్ సేవలు, ఆదనపు రైలు అనుసంధానమూ లభిస్తుందని అన్నారు. గురువారం యాదాద్రి రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన ప్రతిపాదిత ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్టు యాదాద్రివరకు పొడిగింపుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ 2016-17లో రూ.330 కోట్ల అంచనా వ్యయంతో ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ ఫేజ్-2 పొడిగింపునకు కేంద్రం అనుమతిచ్చిందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో ప్రస్తుతమున్న ఘట్‌కేసర్, యాదాద్రి(రాయగిరి) మధ్య 33 కి.మీల దూరం వరకు ఉన్న రెండు లైన్లు కాకుండా ఆదనంగా మరో లైన్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఘట్‌కేసర్, బీబీనగర్, భువనగిరి, యాదాద్రి స్టేషన్‌లు, యార్డుల్లో అదనపు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రాజక్టును ఆర్‌వీఎన్‌ఎల్ ఆధీనంలో నిర్మిస్తున్నామని చెప్పారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టును మొదట రైల్వేలు, ప్రభుత్వం మధ్య జాయింట్ వెంచర్‌గా రూపొందించామన్నారు. కానీ ప్రస్తుతం ప్రాజెక్ట్ కోసం సవరించిన అంచనా సుమారు రూ.430 కోట్లకు చేరిందన్నారు. అందువల్ల ఇప్పుడు రైల్వే బోర్డు 100శాతం రైల్వే నిధులతో ప్రాజెక్టును అమలు చేసేందుకు నిర్ణయించిందని తెలిపారు.

హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్‌గా లోకేష్‌విష్ణోయ్

దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్‌గా లోకేష్ విష్ణోయ్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. అయన ఇండియన్ రైల్వేస్ సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ (ఐఆర్‌ఎస్‌ఎస్‌ఈ) 1992 బ్యాచ్‌కి చెందినవారు. ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్స్ డిగ్రీతో పాటు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కూడా కలిగి ఉన్నారు . ప్రస్తుత నియామకానికి ముందు, లోకేష్‌విష్ణోయ్ సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలోని రాయ్‌పూర్ డివిజన్‌లో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా పనిచేశారు.

వందకు చేరిన ప్రభుత్వ, ప్రయివేటు నర్సింగ్ కళాశాలలు

- 23 ఫిజియోథెరపీ, 20 ల్యాబ్ టెక్నీషియన్ కళాశాలలు
- వైద్య అనుబంధ కోర్సులపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి
- గతేదాది నుంచి తొమ్మిది కళాశాలల్లో కొత్తగా 11 అనుబంధ కోర్సులు : సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జిల్లాకో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం వైద్య అనుబంధ కోర్సులపై దృష్టి సారించింది. ఈ మేరకు గురువారం సమాచార, పౌరసరఫరాలశాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. తొమ్మిదేండ్లలో 21 కొత్త ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటు చేయగా, వచ్చే ఏడాదికి మరో ఎనిమిది కళాశాలలకు అనుమతించడంతో రాష్ట్రంలో ఎంబీబీఎస్, పీజీ సీట్లు గణనీయంగా పెరగనున్నాయి. ఇవే కాకుండా, అనెస్థీషియా, ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, కార్డియాక్ అండ్ కార్డియో వాస్క్యులర్, రీనల్ డియాలసిస్, ఆప్టోమెట్రీ, రెస్పిరేటరీ థెరపీ, న్యూరో సైన్స్, క్రిటికల్ కేర్, న్యూక్లియర్ మెడిసిన్ అండ్ రేడియో థెరఫీ, రేడియాలజీ అండ్ ఇమేజింగ్ టెక్నాలజీ, ఆడియోలజీ అండ్ స్పీచ్ థెరపీ, మెడికల్ రికార్డు సైన్స్ తదితర 12 అనుబంధ వైద్య ఆరోగ్య కోర్సులకు గతేడాది ప్రభుత్వం అనుమతించింది. 11 కోర్సుల్లో 780 సీట్లకు యూనివర్సిటీ ప్రవేశాలు కలిపించింది. నర్సింగ్ సేవల కోసం ఇతర రాష్ట్రాల పై ఆధారపడకుండా ఆయన కళాశాలల సంఖ్యను కూడా ప్రభుతం పెంచింది. దీంతో రాష్ట్రంలో నర్సింగ్ కళాశాలల సంఖ్య 100కి చేరుకుంది. అంతే కాకుండా 23 ఫీజియోథెరపీ కళాశాలల్లో 1,100 సీట్లు, 20 ల్యాబ్ టెక్నీషియన్ కళాశాలల్లో 735 సీట్లకు యూనివర్సిటీ ప్రవేశాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇంటర్ తరవాత ఎంబీబీఎస్ సీట్లు రాని వారికి ఇలాంటి డిగ్రీ కోర్సుల ద్వారా విద్య, ఉపాధి కలిపించడంతో పాటు అనుబంధ వైద్య సేవలు అభివృద్ధి చెందనున్నాయి.

రెండ్రోజుల్లో 246 చర్చిలు దగ్ధం

- ముందస్తు ప్రణాళికతో దాడులు
- హింస వెనక ఎవరో బలమైనవారున్నారు
- మణిపూర్‌లో పరిస్థితులపై ఫాదర్ జాకబ్ జి పాలకప్పిల్లి

ఇంఫాల్ : మణిపూర్‌లో పరిస్థితులపై కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఫాదర్ జాకబ్ జి పాలకప్పిల్లి ఆందోళన, అనుమానాలు వ్యక్తం చేశారు. క్రైస్తవులను లక్ష్యంగా చేసుకోవడం, చర్చిలపై ముందస్తు ప్రణాళికతో దాడులు, అధికారులు, ప్రధాని మౌనం గురించి ఆయన మాట్లాడారు. రెండు రోజుల వ్యవధిలో మణిపూర్‌లో పెద్ద సంఖ్యలో మతపరమైన దాడులు జరిగాయన్నారు. దీంతో మెయిటీ క్రిస్టియన్లకు చెందిన 249 చర్చిలు ధ్వంసమయ్యాయని జాకబ్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. మణిపూర్‌లో క్రైస్తవ సంస్థలపై దాడుల విషయంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న హింసను 2002 గుజరాత్ అల్లర్లతో పోల్చారు. క్రైస్తవులు హింసకు గురయ్యారని చెప్పారు. మణిపూర్‌లో జరిగిన సంఘర్షణ రెండు తెగల మధ్య ఒకటిగా చిత్రీకరించబడుతున్నప్పటికీ.. కుకీ, మెయిటీ కమ్యూనిటీలకు చెందిన క్రైస్తవులు హింసకు గురి అవుతున్నారని తెలిపారు. చర్చిలు, క్రైస్తవ సంస్థలు, క్రైస్తవులు మొత్తం హింసాత్మక చర్యల ద్వారా దాడి చేయబడ్డారన్నారు. మణిపూర్‌లోని క్రైస్తవ మత పెద్దల నుంచి తమకు అందిన సందేశం కూడా ఇదేనని జాకబ్ తెలిపారు. బీజేపీ క్రిస్టియన్ ఎమ్మెల్యేలు, అనుచరులు కూడా అక్కడ అనిశ్చితితో, ఆందోళన చెందుతున్నారని కేరళ ఎంపీ హిబీ ఈడెన్ గతంలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. ప్రతికూల ప్రచారంతో క్రైస్తవ సమాజాన్ని తుడిచిపెట్టే చర్యలు జరుగుతున్నాయన్నారు. 2007లో ఒడిశాలోని కంధమాల్ జిల్లాలో క్రైస్తవులు ఎదుర్కొన్న లక్ష్య హింసతో జాకబ్ పోల్చారు. మణిపూర్ హింస వెనక ఎవరో బలమైన ఆట ఆడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఇది చర్చిలు, క్రైస్తవ సంస్థలు, క్రైస్తవులపై ముందస్తు ప్రణాళికతో జరిగిన దాడి అని జాకబ్ ఆందోళన వ్యక్తం చేశారు.

మహారాష్ట్రలో విరిగిపడిన కొండచరియలు

16 మంది మృతి

- పలు ప్రాంతాలలో భారీ వర్షాలు
- స్తంభించిన జనజీవనం



ముంబయి : భారీ వర్షాలు మహారాష్ట్రను ముంచెత్తుతున్నాయి. రాయగడ్ జిల్లా ఖాలాపూర్ తాలూకాలోని ఇర్షాల్‌వడీ గ్రామంలో బుధవారం రాత్రి కొండచరియలు విరిగిపడి 16 మంది ప్రాణాలు కోల్పోయారు. సహాయ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి అనేక మందిని కాపాడారు. గాయపడిన వారిని నవీ ముంబయిలోని ఆస్పత్రికి తరలించారు. అయితే ఇప్పటికీ అనేక కుటుంబాలు శిథిలాల కింద చిక్కుబడి ఉండడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. భారత వాతావరణ విభాగం రాయగడ్‌లో రెడ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో మరిన్ని కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నదని భావిస్తున్నారు. భారీ వర్షాలు పడుతున్నప్పటికీ ఎన్డీఆర్‌ఎఫ్ దళాలు రంగంలోని దిగి సహాయ చర్యలు చేపట్టాయి. కొండ ప్రాంతం కావడంతో సహాయ చర్యల కోసం భారీ పరికరాలను తరలించడం కష్టమవుతోంది. ముంబయి, దాని పరిసర ప్రాంతాలలో భారీ వర్షాలు పడుతుండడంతో జన జీవనం స్తంభించింది. వందకు పైగా స్థానిక రైళ్లను రద్దు చేశారు. థానే, పాల్‌ఘర్, రాయ్‌గడ్‌లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. కొండచరియలు విరిగిపడిన ప్రదేశాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయనకు ఫోన్ చేసి సహాయ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఇతర అధికారులు సంఘటనా స్థలంలోనే ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ముంబయి, థానే, నవీ ముంబయి నుండి సహాయ కార్యక్రమాల కోసం యంత్రాలు, సిబ్బందిని తరలించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపింది.

శిథిలాలను తొలగించేందుకు అవసరమైన ఎక్సవేటర్లను హెలికాప్టర్ల ద్వారా తరలించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మట్టి, శిథిలాలు మినహా గ్రామంలో ఏమీ మిగలలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి 10.30 గంటల ప్రాంతంలో కొండచరియలు విరిగి పడ్డాయని వారు తెలిపారు. దట్టమైన చీకటి అలముకోవడంతో రాత్రికి సహాయ కార్యక్రమాలు నిలిపివేశారు. కాగా పర్వత ప్రాంతాలలోని గ్రామాలలో ఏరియల్ సర్వే నిర్వహించాలని విధానసభలో ప్రతిపక్ష నాయకుడు అంబదాస్ దాన్వే డిమాండ్ చేశారు.


అలసత్వం తగదు

(మొదటిపేజీ తరువాయి)

అధికారుల సేవలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతాధికారులకు సూచించారు. ఈ క్రమంలో ప్రస్తుతం హైదరాబాద్ కలెక్టర్‌గా పని చేస్తున్న దురిశెట్టి అనుదీప్‌ను తక్షణమే భద్రాచలం వెళ్లి అక్కడి పరిస్థితులను బేరీజు వేసి సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద నది ఉధతంగా ప్రవహిస్తున్నది. దీంతో అక్కడ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై సీఎం... ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ సహా ప్రభుత్వ యంత్రాంగాలన్నింటినీ అప్రమత్తంగా ఉంచాలంటూ సూచించారు. భద్రాచలంలో ముంపునకు గురయ్యే అవకాశాలున్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంతో పాటు కలెక్టరేట్లు, ఎమ్మార్వో ఆఫీసుల్లో కంట్రోల్ రూంలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. సహాయ చర్యల కోసం హెలికాప్టర్లను, ఎన్డీఆర్ఎఫ్ దళాలను అందుబాటులో ఉంచాలని కోరారు. ఆయన ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

గ్రేటర్‌లోను భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)



ట్రాఫిక్ జామై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మలక్‌పేట్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, ఉప్పల్, రామాంతపూర్, అంబర్‌పేట్, నాంపల్లి, గన్‌ఫౌండ్రీ, మెహిదీపట్నం, లక్డీకాపూల్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బేగంపేట్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, హైటెక్‌సిటీ, జేఎన్‌టీయూ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుండగా టోలీచౌకీ మరోసారి నీటమునిగింది. నిజాం కాలనీ, మీరాజ్ కాలనీ ప్రాంతాలు జలమయం అయ్యాయి. అటు జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద భారీగా వరద నీరు నిలిచిపోయింది. కాగా, భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ నుంచి కలెక్టర్ జిల్లాలోని రెవెన్యూ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 040-23202813కు సమాచారం అందించాలన్నారు.

అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో నారాయణ విద్యార్థికి గోల్డ్‌మెడల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



జపాన్ రాజధాని టోక్యోలో నిర్వహించిన అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో నారాయణ విద్యార్థి మెహుల్ బొరాడ్ గోల్డ్‌మెడల్ సాధించాడు. భారత్‌కు చెందిన విద్యార్థులు మూడు స్వర్ణం, రెండు రజత పతకాలను పొందారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ మాట్లాడుతూ మెహుల్ బొరాడ్ నారాయణ కాలేజీ విద్యార్థి కావడం విశేషమని చెప్పారు. ఢిల్లీకి చెందిన ఆదిత్య, పూణేకు చెందిన ధ్రువ్ షాలకు కూడా స్వర్ణ పతకాలు దక్కాయనీ, చండీగఢ్‌కు చెందిన రాఘవ్ గోయల్, చత్తీస్‌ఘడ్‌కు చెందిన రిథమ్ కేరియా రజత పతకాలను సాధించారని వివరించారు. భారత్ నుంచి మొత్తం ఐదుగురు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటే, అందరూ పతకాలు సాధించడం విశేషమన్నారు. ఇది గర్వించదగ్గ క్షణమని అన్నారు. మెహుల్ ఆయన తల్లిదండ్రులకు అభినందనలు చెప్పారు. అవిశ్రాంతంగా మద్దతిచ్చిన అధ్యాపకులు, మార్గదర్శకులకు కృతజ్ఞతలు ప్రకటించారు. ఈ సందర్భంగా మెహుల్ బొరాడ్ మాట్లాడుతూ నారాయణ ప్రోగ్రామ్, అధ్యాపకుల ప్రోత్సాహంతోనే ఈ ఘనవిజయం సాధ్యమైందని చెప్పారు. ఐఐటీ ముంబయిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించానని అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతగానో ఉందన్నారు.

డీపీహెచ్ పరిధిలో కొత్తగా 33 పోస్టులు

- హైదరాబాద్‌లో మరో ఐదుగురు డీఎంహెచ్‌వోలు
- క్యాబినెట్ నిర్ణయం మేరకు మంజూరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు (డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ - డీపీహెచ్) పరిధిలో కొత్తగా 33 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో ఐదు డీఎంహెచ్‌వోలతో పాటు డీపీహెచ్ రాష్ట్ర కార్యాలయంలో 28 పోస్టులు ఉన్నాయి. ఈ మేరకు ఆర్థిక శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా మంజూరు చేసిన డీఎంహెచ్‌వోలన్నీ హైదరాబాద్ జిల్లా పరిధిలోనివే. సుమారు కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌లో ఒక్క డీఎంహెచ్‌వో పోస్టుతో పర్యవేక్షణ కష్టంగా మారిందనీ, జీహెచ్ఎంసీ తరహాలో ఆరు జోన్లకు ఒక్కో డీఎంహెచ్‌వోను నియమించాలని మే 19న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం కేసీఆర్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం డీఎంహెచ్‌వోల సంఖ్య 38కి పెరగనున్నది. కొత్తగా మంజూరు చేసిన పోస్టులతో రాష్ట్రంలో వైద్య సేవలు మరింత మెరుగుపడనున్నాయని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంపై పర్యవేక్షణ పెరుగుతుందనీ, వ్యాధుల నివారణ, నియంత్రణ, చికిత్స ప్రక్రియలు మెరుగుపడి, అన్ని స్థాయిల్లో మెరుగైన వైద్యం అందుతుందని ట్వీట్ చేశారు.

మంజూరైన పోస్టులివే...

అడిషనల్ డైరెక్టర్ (అడ్మిన్) -1,జాయింట్ డైరెక్టర్ (అడ్మిన్) - 1, డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్) -1,అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మిన్- స్టేట్ క్యాడర్) - 3,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (స్టేట్ క్యాడర్) - 4,ఆఫీస్ సూపరింటెండెంట్ - 6, సీనియర్ అసిస్టెంట్ - 12, డీఎంహెచ్‌వో - 5

మణిపూర్‌లో మహిళలపై హింస అత్యంత దుర్మార్గం..

- ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మహిళా విభాగం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి, ఊరేగించి, ఆ తర్వాత లైంగిక దాడి చేయటాన్ని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి తిరపతయ్య, మహిళా విభాగం కన్వీనర్ వి మైథిలి గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. దోషులను చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ లోని జాతుల కలహాలు ఇద్దరు యువతులను వివస్త్రలను చేసే స్థాయికి దిగజారింటే విశ్వ గురువులమని ప్రగల్భాలు పలికే పెద్దల పాలన ఏ విధంగా ఉందో అర్థమవుతోందని విమర్శించారు. ఇది సభ్య సమాజం తలదించుకునే సంఘటనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన సదరు వ్యక్తుల పైన లేదా రెండు జాతుల సమూహాలకు సంబంధించినది మాత్రమే కాదని గుర్తుచేశారు. ఈ కర్కశత్వం పీఠాధిపతుల, పాలనాధిపతుల విధానాల ఫలితమని గుర్తించకపోతే అంతకుమించిన అపకారం మరొకటి లేదని హెచ్చరించారు. బయటపడిన సంఘటనను పక్కనపెట్టి అది ప్రసారమవుతున్న సోషల్ మీడియా సంస్థలపై కన్నెర్ర చేయడం ఏ రకమైన విజ్ఞతని ప్రశ్నించారు. మూడు మాసాలుగా చెలరేగుతున్న మణిపూర్ హింసాత్మక ఘటనలను నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య మరింత జటిలమై దేశ ఉనికికే ప్రమాదం వచ్చేలా ఉన్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తగు రీతిలో స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

కేజీబీవీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- కనీస వేతనమూ ఇవ్వకుండా వెట్టిచాకిరీ : బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్
- విద్యాశాఖ కమిషనరేట్ ముట్టడి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్ సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమిషర్ కార్యాలయాన్ని ముట్టడించారు. వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన ఉద్యోగులు కార్యాలయం గేటు ముందు బైటాయించి, వర్షాన్ని లెక్క చేయకుండా గొడుగులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాచాల యుగంధర్‌గౌడ్ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ.. బాలికల విద్య కోసం ప్రత్యేకంగా కేజీబీవీ పాఠశాలలు ఏర్పాటు చేశారని తెలిపారు. అక్కడ ఇరవై సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాల్సిన ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా ఉద్యోగులచే వెట్టిచాకిరీ చేయించుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని గతంలో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించకుండా ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి, నగదు రహిత వైద్యం అందించాలని కోరారు. పీఈటీ, ఏఎన్ఎం కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్‌లను సీఆర్టీలుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి, పీఆర్సీ సిఫారసు చేసిన విధంగా వేతనాలు పెంచడంతోపాటు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు మంజూరు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని, ఈనెల ఆఖరిలోగా పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ నాయుడు, రవిప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, హమీద్, తిమ్మప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విధానాలు, ఐటీ పాలసీ భేష్

- ప్రశంసించిన తమిళనాడు మంత్రి పీటీఆర్
- ఇన్నోవేషన్ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నం : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, ఐటీ పాలసీ అద్భుతంగా ఉన్నాయని తమిళనాడు ఐటీ శాఖ మంత్రి పలనివేల్ త్యాగరాజన్(పీటీఆర్) ప్రశంసించారు. వాటిపై అధ్యయనం చేసేందుకు ఆయన ఆధ్వర్యంలో ఒక బృందం మూడు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించనున్నది. ఇందులో భాగంగా గురువారం హైదరాబాద్‌కు చేరుకున్న పీటీఆర్ బృందం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో సచివాలయంలో సమావేశమైంది. ఐటీ ప్రగతిపై, అందుకు దోహదం చేసిన అంశాలపై అధ్యయనం చేసేందుకు తాము తెలంగాణలో పర్యటిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి పీటీఆర్ తెలిపారు. ఐటీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక కార్యక్రమాలు, ఐటి పాలసీ, అనుబంధ పాలసీలు, పరిశ్రమ బలోపేతం కోసం చేపట్టిన అనేక అంశాలను ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో కేటీఆర్ వివరించారు.

తెలంగాణ ఏర్పడినప్పుడు ఐటీ పరిశ్రమ హైదరాబాద్ నుంచి తరలి వెళ్తుందన్న ప్రచారం పెద్ద ఎత్తున జరిగిందని, అంతటి ఇబ్బందికరమైన పరిస్థితుల నుంచి బయటపడి ఇక్కడి ఐటీ పరిశ్రమ వేగంగా వృద్ధి చెందిందని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పరిశ్రమకు అనేక విధాలుగా మద్దతు అందించడం ద్వారా దేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఐటీ నగరంగా హైదరాబాద్ మారిందని మంత్రి కేటీఆర్ వివరించారు. ఐటితోపాటు ఐటీ అనుబంధ రంగాలకు ప్రత్యేకంగా ఒక పాలసీని తయారు చేసిన విధానం గురించి విస్తతంగా వివరించారు. తాము పాలసీలను రూపొందించే క్రమంలో ప్రభుత్వ లక్ష్యాలతోపాటు పరిశ్రమలో ఉన్న భాగస్వాముల ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకున్నామనీ, వారికి ఎలాంటి సహాయాన్ని ప్రభుత్వం అందిస్తే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందో తెలుసుకుని వాటన్నింటినీ తమ పాలసీల్లో పొందుపరిచామన్నారు. హైదరాబాద్ నగరం ఐటీ పరిశ్రమకు అత్యంత కీలకమన్న విషయాన్ని అర్థం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం, ఇక్కడ భారీ ఎత్తున మౌలిక వసతులను కల్పించిందని చెప్పారు. తమిళనాడు ఐటీ శాఖ మంత్రిగా ఈ మధ్య బాధ్యతలు చేపట్టిన తనకు ఈ పర్యటన ఉపయుక్తంగా ఉంటుందన్న నమ్మకాన్ని పీటీఆర్ వ్యక్తం చేశారు. ఇక్కడి ఆదర్శవంతమైన విధానాలను తమిళనాడులో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

ఉచిత విద్యుత్‌ను భారంగా భావించకూడదు

- విద్యుత్ పోరాటంతో పదేండ్లు చార్జీలు పెంచలే
- 24 గంటల కరెంట్ ఇచ్చినా అవసరంమేరకే వినియోగం : వెబినార్‌లో తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి సాగర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కార్పొరేట్ల మేలు కోసమే కొందరు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ...సబ్సిడీ తదితరాంశాలపై చర్చలను లేవదీస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న రంగం వ్యవసాయమేనని ఆయన తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడాన్ని భారంగా భావించడం సరైందికాదని స్పష్టం చేశారు.గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'వ్యవసాయానికి కరెంట్ సరఫరా-నిజనిజాలు' అనే అంశంపై ఎస్‌వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ అధ్యక్షతన వెబినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ విద్యుత్ పోరాట ఫలితంగా పదేండ్లపాటు కరెంటు చార్జీలు పెరగలేదన్నారు. ఆ ఉద్యమ ఫలితంగాను ఆనాటి పాలకులకు రైతాంగానికి ఉచిత విద్యుత్ అనే ఆలోచన చేశారని తెలిపారు. 24 గంటల కరెంట్ వల్ల నష్టం కాదనీ, ప్రయోజనాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతాయనీ, తద్వారా ఆహార ధాన్యాల కొరత తీరుతుందని తెలిపారు. ఫలితంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివరించారు. రానున్న రోజుల్లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయితే విద్యుత్ వినియోగం మరింత పెరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో విద్యుత్ చౌర్యాన్ని నియంత్రించాలనీ, 12 శాతం ట్రాన్స్‌మిషన్ల నాణ్యతను పెంచాలని కోరారు. అంతేకానీ రైతులకు ఇస్తున్న సబ్సిడీలను ఆపేందుకు ప్రయత్నించడం సరైందికాదని చెప్పారు. వ్యవసాయానికి రాయితీలు ఇవ్వడాన్ని పాలకులు బాధ్యతగా భావించాలని కోరారు. బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ...రైతుల సబ్సిడీపై దాడి చేయడమేంటని ప్రశ్నించారు. సరైన పంటల ప్రణాళిక అమలు చేయడం ద్వారా కొంతమేరకు విద్యుత్ వినియోగాన్ని నివారించవచ్చని తెలిపారు. వరికి బదులు ఇతర పంటల కొనుగోలుకు గ్యారంటీ ఇస్తే, రైతులు పంట మార్పిడికి సిద్ధపడుతారని చెప్పారు. గతేడాది మిర్చికి అత్యధిక ధర పలకడంతో ఈసారి పత్తి స్థానంలో మిర్చి సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులకు రాత్రిపూట కరెంట్ ఇవ్వడం వల్ల పాముకాటుకు, కరెంట్ షాక్ గురై చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ బిల్లు తీసుకొచ్చిందనీ, తద్వారా మోటార్లకు మీటర్లు బిగించి, బిల్లులు వసూలు చేయాలని ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఆ మొత్తాన్ని అందుకు సబ్సిడీ రూపంలో రైతులకు ఇవ్వనున్నట్టు చెబుతున్నదని గుర్తు చేశారు. గ్యాస్ సబ్సిడీ ఎత్తేసిన తర్వాత రూ.1200 వసూలు చేస్తూ...కేవలం 43 రూపాయల సబ్సిడీ జమ అవుతున్నదని చెప్పారు. అదే మాదిరిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తే రైతులు, గృహ వినియోదారులపై తీవ్ర భారం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయనీ, వాటిని తిప్పికొట్టేందుకు రైతాంగం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

వర్షంలోనూ జీపీ కార్మికుల సమ్మె

- మోకాళ్లపై నిలబడి నిరసన

నవతెలంగాణ- విలేకరులు

తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం జోరు వానలోనూ కొనసాగించారు. ఏండ్ల తరబడి గ్రామాల్లో వెట్టిచాకిరీ చేస్తున్నా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. వీరికి పలువురు నేతలు మద్దతు తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం మద్దతు తెలిపి మాట్లాడారు. చండూరు, గట్టుప్పల్, గుర్రంపోడు మండల కేంద్రాలో వర్షంలోనూ ఆందోళన చేశారు. బీబీనగర్‌లో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సూర్యాపేట జిల్లా చివ్వెలం, పెన్‌పహాడ్ మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల ఎదుట జోరు వానను సైతం లెక్కచేయకుండా సమ్మె కొనసాగించారు.



మోకాళ్లపై నిల్చొని నిరసన

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు గ్రామపంచాయతీలో చాలా ఏండ్లుగా వెట్టిచాకిరీ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రధాని మోడీ మౌనం వీడాలి

- లోక్‌సభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం
- సభను వాయిదా వేసి, కేంద్రం తప్పించుకుంది : బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత నామా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మణిపూర్‌లో కొనసాగుతున్న దారుణాలు, హింసాకాండపై ప్రధాని మోడీ వెంటనే మౌనం వీడి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం లోక్ సభలో మణిపూర్ అంశంపై వాయిదా తీర్మానం ఇచ్చిన ఆయన చర్చించాలని పార్టీ ఎంపీలతో కలసి పట్టుబట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, కొందరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసార మాధ్యమాల్లో ఆ ఘటన వైరల్ అయిందని తెలిపారు. ఇది అమానవీయం అన్నారు. ఇలాంటి ఘటనలు సభ్య సమాజానికి సిగ్గు చేటన్నారు. కేంద్ర ప్రభుత్వ చేతగానితనం వల్లే మణిపూర్



రావణకాష్టంలా మండుతోందనీ, మృత్యుఘోష కొనసాగుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయనీ, ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని తెలిపారు. వేలాది మంది ఇళ్లను వదిలి, సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్నారని వివరించారు. మహిళల గౌరవాన్ని కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సభ వాయిదాపై మండిపాటు

మణిపూర్ అంశాన్ని చర్చించాలని కోరుతూ బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చినా చర్చించకుండా కేంద్ర ప్రభుత్వం సభను కావాలనే శుక్రవారానికి వాయిదా వేసి, తప్పించుకుందని నామా విమర్శించారు.

త్వరలో కామన్ మొబిలిటీ కార్డు

- ప్రవేశపెట్టనున్న రాష్ట్ర ప్రభుత్వం
- తొలుత హైదరాబాద్ నగరంలోనే
- ఆర్టీసీ బస్సులు, మెట్రోరైల్, ఎంఎంటీఎస్, క్యాబ్స్, ఆటోలను వాడుకునే సౌకర్యం
- ఆగస్టు రెండోవారంలోగా ప్రారంభించేందుకు కార్యాచరణ
- అధికారుల సమావేశంలో మంత్రుల ఆదేశాలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ నగరంలోని ప్రజా రవాణా వ్యవస్థ మొత్తానికి కలిపి ఉపయుక్తంగా ఉండేలా ఒక కామన్ మొబిలిటీ కార్డుని తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది ఇందులో భాగంగా ఇప్పటికే హైదరాబాద్ మెట్రోరైల్, ఆర్టీసీ సంస్థలు కార్యాచరణ ప్రారంభించాయి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ప్రధానమైన ప్రజా రవాణా మార్గాలుగా ఉన్న మెట్రోరైల్, ఆర్టీసీ బస్సులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాడుకునేందుకు వీలుండేలా ఈ కార్డును తయారు చేయనున్నారు. మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సచివాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆర్టీసీ, మెట్రోరైల్ సంస్థల ఉన్నతాధికారులు ఈ కార్డుకు సంబంధించిన పలు వివరాలను అందించారు. కార్డు జారీ ప్రక్రియ నుంచి మొదలుకుని వివిధ ప్రాంతాల్లో దాని ఉపయోగం వరకు నగర ప్రజలకు అందుబాటులో ఉండే సేవల వివరాలను వారు వివరించారు. మొదట మెట్రోరైల్, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి వీలుగా ఈ కార్డుని జారీ చేస్తామని, ఇదే కార్డుతో సమీప భవిష్యత్తులో ఎంఎంటీఎస్, క్యాబ్‌సేవలు, ఆటోలను కూడా వినియోగించుకునేలా విస్తరిస్తామని మంత్రులు తెలిపారు. ఇదే కార్డుతో భవిష్యత్తులో పౌరులు తమ ఇతర కార్డుల మాదిరే కొనుగోళ్లకు కూడా వినియోగించేలా వన్ కార్డ్ ఫర్ ఆల్‌నీడ్స్ మాదిరి ఉండాలని మంత్రులు అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా హైదరాబాద్ నగరం వరకు ఈ కార్డును జారీ చేస్తామనీ, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్డు సేవలు అందించేలా విస్తరించడం లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. ఈ కార్డు కలిగిన పౌరులు దేశవ్యాప్తంగా నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు వినియోగించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోటా వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. దీంతో ప్రభుత్వం జారీ చేస్తున్న ఈ కార్డుతో ఇతర మెట్రో నగరాలకు వెళ్ళినప్పుడు అక్కడి ఆర్టీసీ బస్సులు, మెట్రోరైల్ ఇతర ప్రజా రవాణా వ్యవస్థను ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాడుకునేందుకు అవకాశముందన్నారు. ఈ కార్డును ప్రయోగాత్మకంగా ఆగస్టు రెండో వారంలోగా నగర పౌరులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలని మంత్రులు ఆదేశించారు. ఇందుకు సంబంధించి మెట్రోరైల్, ఆర్టీసీ సంస్థ అధికారులు సమన్వయంతో వేగంగా ముందుకు పోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న ఈ కామన్ మొబిలిటీ కార్డుకి ఒక పేరును సూచించాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ పౌరుల నుంచి పేర్లను సూచించాలని కోరుతూ ట్వీట్ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయం

- పాతవారిని కొనసాగించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యాసంవత్సరం మధ్యలో గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయమని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. జీవోనెంబర్ 1145 ప్రకారం పాత వారిని కొనసాగించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 408 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న 1,654 మంది గెస్ట్ లెక్చరర్లను తొలగించి వారి స్థానంలో కొత్త వారిని నియమించేందుకు ఇచ్చిన నోటిఫికేషన్‌ను ఇంటర్ విద్యాశాఖ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యథావిధిగా పాతవారిని కొనసాగించాలని కోరారు.

గెస్ట్ లెక్చరర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసిన గెస్ట్ లెక్చరర్లను సత్వరమే విధుల్లోకి తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. గత పదేండ్ల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న 1,654 మందిని తొలగించి వారి స్థానంలో కొత్తగా నోటిఫికేషన్ వేయడం సరైంది కాదని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయాన్ని సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నవీన్ మిట్టల్‌ను తొలగించాలి : పీడీఎస్‌యూ, పీవైఎల్

గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయమని పీడీఎస్‌యూ, పీవైఎల్ అధ్యక్ష, కార్యదర్శులు పి మహేష్, ఇందూరి సాగర్, ఎస్వీ శ్రీకాంత్, కోలా లక్ష్మీనారాయణ విమర్శించారు. ఇంటర్ విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న నవీన్ మిట్టల్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాలని కోరుతూ శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలను సమర్పిస్తామనీ, ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. గెస్ట్ లెక్చరర్లు చేస్తున్న న్యాయమైన ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

నులిపురుగు టాబ్లెట్ల పంపిణీ వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు శనివారం వరకూ సెలవులు ప్రకటించిన నేపథ్యంలో గురువారం నిర్వహించాల్సిన నులిపురుగుల నివారణ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. వాటిని పంపిణీ చేసే తేదీని త్వరలో ప్రకటించనున్నట్టు వెల్లడించింది.

టీఎస్‌పీఎస్సీ ముట్టడి ఉద్రిక్తం

- గురుకుల పీఈటీ పోస్టుల భర్తీకి అభ్యర్థుల డిమాండ్
- అడ్డుకుని అరెస్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ- సుల్తాన్‌బజార్

గురుకుల పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపికైన అభ్యర్థులు గురువారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)ను ముట్టడించారు. ఈ క్రమంలో భారీగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. అభ్యర్థులు హైదరాబాద్‌లోని గాంధీ భవన్ నుంచి ఒక్కసారిగా నాంపల్లిలోని టీఎస్పీఎస్సీ కార్యాలయానికి బయలుదేరారు. పోలీసులు అడ్డుకోవడంతో చంటి పిల్లలతో వచ్చిన మహిళా అభ్యర్థులు గాంధీ భవన్ ముందు ప్రధాన రోడ్డుపై బైటాయించారు. పోలీసులకు, అభ్యర్థులకు మధ్య తోపులాట, తీవ్ర వాగ్వివాదం జరిగింది. దాంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అభ్యర్థులను అరెస్టు చేసి నగరంలోని పలు పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ.. ఆరేండ్లుగా పోస్టులు ఇవ్వాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కేవలం హామీలే ఇస్తున్నారన్నారు. తమకు పోస్టింగ్‌లు ఇచ్చే వరకు ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు.

రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గా రజనీ బాధ్యత స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గా రజనీ సాయిచంద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు హాజరయ్యారు.

మైనార్టీల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం.. మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మైనార్టీల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని జలవిహార్‌లో మైనార్టీనేతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యేలు షకీల్, దానం నాగేందర్, ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ మైనార్టీలపట్ల సీఎంకు ఉన్న ప్రేమతోనే రెండు పర్యాయాలు మహమూద్ అలీని మంత్రిగా చేశారని గుర్తుచేశారు. గంగ జమున తెహజీబ్ విధానాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారని తెలిపారు. హిందువులకు కల్యాణ లక్ష్మీ పథకాన్ని తెచ్చినట్టు మైనార్టీల కోసం షాది ముబారక్ తీసుకొచ్చామని గుర్తుచేశారు. వారి కోసం రూ. లక్ష పథకం కూడా సీఎం పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రస్తుత బడ్జెట్ లో రూ.2,200 కోట్లను అందుకోసం ప్రవేశపెట్టామని తెలిపారు. పలు మైనార్టీ కార్పొరేషన్లకు చైర్మెన్లుగా నియమితులైన వారిని ఈ సందర్భంగా సన్మానించారు.

బీఆర్ఎస్ రైతు నిరసనసలు వారంపాటు వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో బీఆర్ఎస్ రైతు నిరసనలను వారం పాటు వాయిదా వేసినట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు తెలిపారు. ఈ మేరకు గురవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూడు గంటల కరెంటు కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు, విద్యుత్ పై ఆ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమాలను వర్షాల నేపథ్యంలో వారం పాటు వాయిదా వేయాలని పార్టీ నిర్ణయించిందని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత రైతులందరినీ కలుపుకుని ఆయా కార్యక్రమాలను పార్టీ కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు, రైతులకు ఈ వారం రోజులపాటు అండగా ఉండాలని ప్రజాప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను కేటీఆర్ కోరారు.

వారికి శిక్షణ అంటే వైద్యవ్యవస్థకే ముప్పు

- నల్లబ్యాడ్జీలతో జూడాల నిరసన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యపరంగా ఎలాంటి అర్హత లేని పీఎంపీ, ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీ-జూడా) డిమాండ్ చేసింది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఆయా ఆస్పత్రుల్లో నల్లబ్యాడ్జీల నిరసనను చేపట్టింది. ఈ నిరసనల్లో జూడాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని టీ-జూడా అధ్యక్షులు డాక్టర్ కౌశిక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం ప్రజారోగ్య పరిరక్షణకు కూడా విఘాతమేనని స్పష్టం చేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు రావాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి గురువారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యంజాల శ్రీధర్ ఆహ్వాన పత్రిక అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడి షరీఫ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యంజాల శ్రీధర్ కుటుంబ సభ్యులు నల్ల పోచమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

మహ్మద్ తన్వీర్‌ను కలిసిన ఉప్పల



నవతెలంగాణ- నాగోల్

హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ తన్వీర్‌ను గురువారం తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీనివాస్ గుప్త పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే వారికి పార్టీలో సముచిత స్థానం



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- చైతన్యపురి

కష్టపడే వారికి బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేస్ టు లో నివాసముండే బీజేపీ పార్టీకి చెందిన కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి..బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. తర్వాత మంత్రి మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరే విధంగా అందరు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. మహేశ్వరం అభివృద్ధి మంత్రి సబితా ఇంద్రా రెడ్డితో సాధ్యమన్నారు. అందుకే మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వివరించారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ మురుకుంట్ల అరవింద్ శర్మ ఆర్కేపురం పార్టీ అధ్యక్షులు పెండ్యాల నాగేష్, సాజిద్, లాల్ మహమ్మద్, గొడుగు శ్రీనివాస్, రామాచారి, లింగస్వామి గౌడ్, కంచర్ల శేఖర్, జగన్మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, శ్రీరాములు, రమేష్ కురుమ, దేవేందర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత వర్షాలకు ఎవరూ అధైర్య పడొద్దు

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ- నాగోల్

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఎవరూ అధైర్య పడొద్దు.. నాతో పాటు అధికారులు, మా పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉన్నారని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం నాగోల్ డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ, మమత నగర్, నాగోల్ ఓల్డ్ విలేజ్ నందు చేపట్టిన ఎస్ఎన్‌డీపీ పనులను అధికారులు, కాంట్రాక్టర్ల తో కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని నాగోలు డివిజన్‌లోని ప్రజలకు హామీ ఇచ్చారు. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావొద్దని ప్రజలకు సూచించారు. గతంలో ప్రభుత్వం ఎస్ఎన్‌డీపీ కాల్వల నిర్మాణాలు చేపట్టడం వలన ముంపు ప్రాంతాల ప్రజలకు ఉపశమనం కలుగుతుందని అన్నారు.

అనంతరం స్థానికులు తమ మంచినీటి సరఫరా వ్యవస్థ ధ్వంసం అయిన విషయాన్ని, విద్యుత్ స్తంభం తదితర విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే కాంట్రాక్టర్ పిలిపించి.. ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. అలాగే డీఆర్ఎఫ్ బృందాలను కూడా ప్రతి ప్రాంతంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణయ్య, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలి



- ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ - ధూల్ పేట్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎంఎస్పీ జిల్లా ఇంచార్జి వీఎస్ రాజు మాదిగ అధ్యక్షతన జీయగూడ బస్తీ కార్వాన్ నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని గురువారం దుర్గా నగర్ మాదిగ సేవ సంఘంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రాగాటి సత్యం మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు, ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ బాషిపాక గణేష్ మాదిగలు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభను విజయవంతం చేయడానికి హైదరాబాద్ పరిధిలో 150 డివిజన్‌లలో సన్నాహక మహాసభలు జరుగుతున్నాయని వివరించారు. ఈ సభకు హైదరాబాద్ పరిధిలో ఉన్న అన్ని బస్తీల నుంచి మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా కో-ఇంచార్జి ఇనుముల నరసన్న, నియోజకవర్గ నాయకులు మ్యాతరి చంద్రమోహన్ మాదిగ, శైలేంద్ర మాదిగ, రామస్వామి మాదిగ, కంద్రు శ్రీనివాస్ మాదిగ, మన్యం మాదిగ, జి. కిషన్ మాదిగ, జి. యాదగిరి మాదిగ, చెన్నయ్య మాదిగ, బి. మన్యం మాదిగ, జి. కిషన్ మాదిగ, టి. యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు, వరదలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తం

- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వలన ప్రజలకు కలిగే అనారోగ్య సమస్యల కోసం జిల్లాలో వివిధ చర్యలు చేపట్టి నట్లు జిల్లా, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి టెలిపారు. జిల్లా స్థాయిలో 24%x% 7 పనిచేసేలా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర వైద్య సహాయం కోసం హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. సహాయం కావాల్సిన వారికోసం హెల్ప్ లైన్ నెంబర్ 8897549792 ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైద్య సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు తెలిపారు. వర్షాలు, వరదల వల్ల ఎలాంటి ఫిర్యాదుల కోసమైనా హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆసిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసామని వివరించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానాలలో అత్యవసర మందులు, %ఉక్మ% 5 ప్యాకేట్స్, క్లోరిన్ టాబ్లెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. నగరంలోని ముఖ్యమైన కూడళ్లలో అత్యవసర వైద్య సహాయం కోసం (స్ట్రాటజిక్ పాయింట్లతో) ఏర్పాటు చేసినట్లు వివరించారు. పాము, తేలు కాటుకు ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గాంధీ, ఉస్మానియా వంటి ఆసుపత్రులు జిల్లా, ఏరియా ఆసుపత్రులలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గర్భిణులు ప్రసవ తేదీ కంటే ఒక వారం ముందుగానే ఆసుపత్రులలో చేర్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వృద్ధాశ్రమాలు, రెసిడెన్సియల్ సర్కిళ్ళు, కాలేజీలలో ప్రిన్సిపాల్స్ నెంబర్లు తమవద్ద ఉంచుకొని వారికి కావాల్సిన వైద్య సహాయం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, వైద్య సహాయం అందించాలని తెలిపారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, కార్యకర్తలు గుర్తించి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అల్మాస్ గూడలో ఘనంగా బోనాల వేడుకలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడలో గురువారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రామిడి మాధురి వీరకర్ణ రెడ్డి, జెనిగ పద్మ ఐలయ్య యాదవ్, ముత్యాల లలిత కృష్ణ, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో హెచ్ఎండబ్ల్యూఎస్, శానిటేషన్, విద్యుత్ శాఖల సిబ్బందితో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈలు అశోక్ రెడ్డి, జ్యోతి, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ డీఈఈ హరీష్, ఏఈ వినీల్ గౌడ్, మేనేజర్ నగేష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ హయత్ నగర్

సర్కిల్ 3 ఉప కమిషనర్‌గా రవికుమార్



నవతెలంగాణ- వనస్థలిపురం

జీహెచ్ఎంసీ హయత్ నగర్ సర్కిల్ 3 ఉప కమిషనర్‌గా పుష్పాల రవికుమార్ గురువారం బాధ్యతు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ ఉపకమిషనర్‌గా పనిచేసిన ఎ.మారుతీ దివాకర్ అంబర్ పేట సర్కిల్ కు బదిలీపై వెళ్లారు. ఈయన స్థానంలో కూకట్ పల్లి నుండి పుష్పాల రవికుమార్ హయత్ నగర్ సర్కిల్ 3కు డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ అయి అయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్, మారుతీ దివాకర్‌లను వనస్థలిపురం జాగృతి అభ్యుదయ సంఘం ప్రతినిధులు భావన శ్రీనివాస్, గోపాల్ దాస్ రాము, ఇస్మాయిల్ గురూజీలు కలిశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ హయత్ నగర్ సర్కిల్‌లోని ప్రజలకు ఎటువంటి సామాజిక సమస్యలు తలెత్తినా నేరుగా 9989930195 ఈ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. తర్వాత మారుతీ దివాకర్ మాట్లాడుతూ దాదాపు మూడున్నర సంవత్సరాలుగా తనకు అన్ని విధాలుగా సహకరించిన సర్కిల్ ప్రజలకు, కాలనీ సంక్షేమ సంఘాల, స్వచ్ఛంద సంస్థల, వివిధ స్థాయిల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇరువురికి ఆహ్వాన, వీడ్కోలు, సన్మాన వేడుకలు త్వరలో ఉంటాయని జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు.

పెద్ద అంబర్ పేట మున్సిపల్ కమిషనర్‌గా రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్ పేట మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎస్.రవీందర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహించిన సత్యనారాయణ రెడ్డి ఇటీవల ఖమ్మంకు బదిలీ పై వెళ్లారు. ఆయన స్థానంలో రవీందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకృతం చేస్తామని తెలిపారు. పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఇబ్రహీంపట్నం

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మల్లేష్



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ ఆర్కేనగర్ కు చెందిన మాజీ కౌన్సిలర్ మల్లేపాక మల్లేష్ నియమితుల య్యారు. ఈ మేరకు గురువారం డీసీసీ చైర్మన్ బర్రె రాజ్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేపాక మల్లేష్ మాట్లాడుతూ పార్టీ తీసుకునే ప్రతి నిర్ణయానికి లోబడి ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కే. వేణుగోపాలరావు



నవతెలంగాణ - ధూల్ పేట్

కంటి సమస్యలను ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కే. వేణుగోపాలరావు అన్నారు. పురాని హవేలీలోని సెట్విన్ ప్రధాన కార్యాలయంలో జనహిత సేవా ట్రస్ట్ సహకారంతో సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆరోగ్య జాగ్రత్తలు చెప్పడంతో పాటు ఇటువంటి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ పూర్ణచందర్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ మహమూనా, డాక్టర్ రమ్యా ప్రియా, సరిత, సెట్విన్ సూపరింటెండెంట్ పెండ్యాల ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కమిషనర్‌గా సుమన్ రావు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా సుమన్ రావు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న కృష్ణమోహన్ రెడ్డి సిడిఎంఏ ప్రధాన కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పనిచేస్తున్న సుమన్ రావు బదిలీపై బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమషనర్‌గా ఇక్కడకు వచ్చా రు. అనంతరం సుమన్ రావును డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, కార్పొరేటర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ అశోక్ రెడ్డి, మేనేజర్ నగేష్, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎస్ అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్, ముత్యాల కృష్ణ, లిక్కి కృష్ణారెడ్డి, ఆప్షన్ సభ్యులు ఖలీల్ పాల్గొన్నారు.

స్మశాన వాటికను కాపాడాలని కేటీఆర్‌కు వినతి



నవతెలంగాణ- సంతోష్‌నగర్

ఎర్రగుంట స్మశాన వాటికను కబ్జా దారుల నుంచి కాపాడాలని కోరుతూ సైదాబాద్ అఖిల పక్ష నేతలతో కలిసి మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతా రెడ్డి గురువారం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ సైదాబాద్ దోభీఘాట్ చౌరస్తాలో 16 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఎర్రగుంట చెరువు, స్మశాన వాటికను జీహెచ్ఎంసీ స్వాధీనం చేసుకొని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎర్రగుంట స్మశానవాటికను మహాప్రస్థానం తరహాలో అభివృద్ధి పరచాలన్నారు. ఎర్రగుంట హిందూ స్మశానవాటిక సంక్షేమ సమితి వినతి మేరకు ఆర్‌డీఓ ఎర్రగుంటలో రీసర్వే నిర్వహించి..ఆ స్థలాన్ని జీహెచ్ఎంసీకి అప్పగించారని తెలిపారు. చెరువు కబ్జాకు గురికాకుండా, స్మశానవాటిక అందరికీ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, అంజిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్ర సహకారం అందించండి'



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్టేట్ ఆఫ్ దా స్కేట్ - తెలంగాణ పేరుతో స్కేటింగ్ అకాడమీ కం.ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయటానికి రాష్ట్ర క్రీడా శాఖ తరపున సహకారం అందించాలని అర్జున అవార్డ్ గ్రహీత, రాష్ట్రానికి చెందిన రోలార్ స్కేటింగ్‌లో వరల్డ్ చాంపియన్ షిప్ మాజీ గోల్డ్ మెడలిస్ట్ అనూప్ యామ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్‌ను.. హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం అనూప్ యామ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి.. అకాడమీ కం. ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఏర్పాటు చేసే రోలర్ స్కేటింగ్ అకాడమీ ద్వారా రాష్ట్రంలో సుమారు 3000 మంది రోలార్ స్కేటర్స్ ను జాతీయ, అంతర్జాతీయ ఆసియా కప్ వరల్డ్ కప్ తో పాటు ఒలంపిక్ స్థాయిలో మెరుగైన క్రీడా శిక్షణ ఇవ్వడానికి అకాడమీ ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి అనుప్ యామకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి, తెలంగాణ లారీ అసోసియేషన్ అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

ఇంటి నెంబర్ జారీ చేసిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి : బీఎస్పీ డిమాండ్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, గౌరెల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెం 182, 238, 206లలోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమించి, నిర్మాణాలు చేపట్టి.. జీవో 59 కింద దరఖాస్తు చేసుకున్నారని ఆరోపించారు. గౌరెల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెం. 206లో 948 గజాలు, సర్వే నెం.238లో 726 గజాలు, సర్వే నెం.182లో 495 గజాలు.. ఇదే సర్వే నెం రంగ వెంకటేష్ అనే వ్యక్తి 481 గజాలు, రంగ సదానందం గౌడ్ అనే వ్యక్తి 493 గజాలు, అలాగే సర్వే నెం.182లోనే మరో 496 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలకు సహకరించి ఇంటి నెంబర్‌లు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు అక్రమార్కుల పొంతన చేరడం దారుణమన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి చిత్రం కృష్ణ, అడ్వకేట్ చెంచల దన్ రాజ్, చెంచల చిరంజీవిలు ఉన్నారు.

60 సెకండ్లలోనే వెబ్‌సైట్ రూపొందించే అవకాశం



- ఎస్ఎంఈలకు కల్పిస్తున్న సైట్స్ 60 సంస్థ
- హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు(ఎస్ఎంఈలు) డిజిటల్ మార్గంలోకి ప్రవేశించడానికి ఇన్నాళ్లు అనేక అడ్డంకులు ఉన్నాయి. వారు సొంతంగా వెబ్‌సైట్ రూపొందించుకోవాలంటే చాలా కష్టం. కానీ ఆ కష్టాన్ని తొలగించేందుకు వీలుగా.. కేవలం 60 సెకండ్లలోనే, అంటే ఒక్క నిమిషంలోనే ఎస్ఎంఈలు తమ సొంత వెబ్‌సైట్‌ను రూపొందించుకునే అవకాశాన్ని సైట్స్ 60 సంస్థ కల్పిస్తోంది. ఈ సంస్థను తెలంగాణ ఐటీ, వాణిజ్యం, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీహబ్ సీఓఓ అనీష్ ఆంథోనీ, సైట్స్ 60 వ్యవస్థాపకుడు రాజీవ్ రావులపాటి తదితరులు పాల్గొన్నారు. 'వివిధ వ్యాపారాలకు సైట్స్ 60 నిరంతర వెబ్ సైట్ మద్దతును అందిస్తుంది. పెద్ద వ్యాపారాల కోసం వారి సీఆర్ఎం వరకు లింక్ చేయడంలో సహాయపడుతుంది. వ్యాపారాల డిజిటలైజేషన్‌కు ఇది తొలి అడుగు అని దీని వ్యవస్థాపకులైన యాప్‌స్పేస్ ఇన్నోవేషన్స్ ప్రతినిధులు తెలిపారు. స్థానిక భాషల్లో కూడా ఈ సైట్లలో కంటెంట్ క్రియేట్ చేసుకోవచ్చు. ఉదాహరణకు, ఫ్రాన్స్ లో దీనిని ఫ్రెంచ్, స్పానిష్ భాషలలో సృష్టించవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగులోనూ వెబ్‌సైట్లు అందిస్తారు. sites60.com(కంపెనీ పేరు) అనే పద్ధతిలో వెబ్‌సైట్లు ఉంటాయి. ఇప్పటికే ఒకవేళ సొంత డొమైన్ నేమ్ ఉంటే.. ఆ కంపెనీలు సైట్స్60 సేవలను వినియోగించుకోవచ్చు' అని సంస్థ వ్యవస్థాపకుడు రాజీవ్ రావులపాటి తెలిపారు.

లోతట్టు ప్రాంతాలలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని లోతట్టు ముంపు ప్రాంతాలలో గురువారం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ముంపు కాలనీ వాసులకు జీహెచ్ఎంసీ స్పెషల్ టీం ద్వారా వరదను ఇళ్లలోకి వెళ్లకుండా పలు సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధం చేసినట్లు వివరించారు. కార్పొరేటర్ వెంట డిప్యూటీ ఇంజనీర్ కనకయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్ లు ఉన్నారు.

సత్యం హోమియోపతి 5వ వార్షికోత్సవం

నవతెలంగాణ -చైతన్యపురి

సత్యం హోమియోపతి 5వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ గుజ్జ సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ హోమియోపతి అందరికి అందుబాటులో అనే లక్ష్యంతో 5 ఏండ్ల కిందట మొదటి బ్రాంచి ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా ఒక నెల పాటు అందరికి ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ సౌకర్యం కలిగిస్తున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని వీలైనంత ఎక్కువ మంది ఉపయోగించుకోవాలని సూచించారు. అబిడ్స్, చైతన్యపురి బ్రాంచీలలో ఈ సౌకర్యాన్ని పొందడానికి 9121218585 లేదా 7337476161 నెంబర్స్‌ను సంప్రదించాలని కోరారు.

దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్‌గా రాజ మల్లయ్య



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎస్ రాజ మల్లయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిషనర్‌కు దమ్మాయిగూడా చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, వరగంటి వెంకటేష్, వసుపతి రమేష్ గౌడ్, రామారం శ్రీహరి గౌడ్ , డీఈఈ చిరంజీవులు, మేనేజర్ వెంకటేశం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -సిటీబ్యూరో

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని 6 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం.కిషన్ తెలిపారు. జిల్లాలోని ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 24 అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 24వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. 50 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన వారు ఎస్.ఎస్.సి, ఇంటర్ ధ్రువ పత్రాల జిరాక్స్ కాపీలతో జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శివారు, సిటీ ఒకే సీన్

- గ్రేటర్ వ్యాప్తంగా భారీ వర్షాలు
- పొంగిపొర్లుతున్న డ్రయినేజీలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- విరిగిపడ్డ చెట్లకొమ్మలు, పలు చోట్లు కూలిన ఇండ్లు, గోడలు
- గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాకాలం వచ్చిందంటే చాలు నగరం, నగర శివారు ప్రాంతాల్లో ఒకే సీన్ దర్శమిస్తుంది. సోమవారం అర్ధరాత్రి నుంచి జల్లులతో ప్రారంభమైన వర్షం క్రమేపి జడివానగా మారి.. మూడు రోజులుగా ఎడతెరి లేకుండా దంచికొట్టింది. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా.. కురిసిన వర్షంతో హైదరాబాద్ వాసులు విలవిల్లాడారు. ఎడతెరి లేకుండా కరుస్తున్న వర్షంతో వరద ఉధతమై పోటెత్తడంతో లోతట్టు కాలనీలు, శివారు బస్తీ ప్రాంతాలు గజగజలాడాయి. కనీసం రోడ్డు కూడా కనిపించనంత స్థాయిలో వర్షం కురవడం, కొన్ని చోట్ల డివైడర్లు మునిగిపోవడంతో వాహనదారులు నరకయాతన అనుభవించారు. కొన్ని ప్రదేశాల్లో మోకాలి లోతు వరకు నీరు ప్రవహిస్తోంది. రహదారులు జలమయమయ్యాయి. అపార్టుమెంట్ల సెల్లార్లలోకి వరద నీరు పోటెత్తింది. డ్రయినేజీలు, మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడగా, కవాడీగూడలో శిథిలావస్థకు చేరిన ఓ ఇల్లుకుప్ప కూలింది. కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బేగంబజార్‌లోనూ పాత ఇండ్లు వర్షానికి నాని కూలిపోయింది. పాక్షికంగా కూలడంతో ప్రాణనష్టం తప్పింది. లోతట్టు ప్రాంతాల వాసుల సంగతి చెప్పనక్కర్లేదు. ఇండ్లలోకి వర్షం నీరు, మురుగునీరు ప్రవహించడం, ఆ ప్రాంతాలు జలమయం అయ్యాయి.

రోడ్లన్నీ జలమయం

వర్షాలతో నగరం అతలాకుతలమైంది. నగరంతోపాటు, శివా రు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాం తాల్లో ఇండ్లలోకి వర్షం నీరు, మురుగు ఇండ్లలోకి చేరడంతో కాలనీ, బస్తీవాసులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రోడ్లన్నీ జలమయం కావడం, ఓ వైపు వర్షంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. మలక్‌పేట్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, ఉప్పల్, రామాంతపూర్, అంబర్‌పేట్, నాంపల్లి, గన్‌ఫౌండ్రీ, మెహిదీపట్నం, లక్డీకాపూల్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బేగంపేట్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, హైటెక్‌సిటీ, జేఎన్‌టీయూ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఫ్లైఓవర్లపై సైతం వాహనాలు బారులు తీరాయి. సైబరాబాద్ పరిధిలో సైతం గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 10 నుంచి 20 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన వాహనదారులు సుమారు గంటన్నర నుంచి రెండున్నర గంటల పాటు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు.

లింగంపల్లి అండర్‌పాస్ కింద భారీగా వరదనీరు

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి లింగంపల్లి రైల్వే అండర్‌పాస్ కిందకు భారీగా వరదనీరు చేరింది. దాంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మోకాళ్లలోతు వరకు నీరు చేరుకోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. ఇదిలావుండగా టోలీచౌకీ మరోసారి నీటమునిగింది. నిజాం కాలనీ, మీరాజ్ కాలనీ లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. టోలీచౌకి ఫ్లైఓవర కింద డ్రయినేజీలు పొంగిపొర్లయి. అటు జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద భారీగా వరద నీరు నిలిచిపోవడంతో రోడ్డుపై భారీగా వరదనీరు నిలిచిపోయింది.

సహాయ కార్యక్రమాలకు జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయండి - అధికారులను అప్రమత్తం చేసిన మేయర్

భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులను మేయర్ గద్వాల విజయలక్ష్మి అప్రమత్తం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో 426 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేశారు. 157 స్టాటిక్ టీమ్స్‌లతోపాటు 339 వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు మేయర్ తెలిపారు. జోనల్, డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. నగరంలోని 185 చెరువులు, కుంటలల్లో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, లోతట్టు ప్రాంతాల్లో డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థ భవనాల్లో ఉన్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో సహాయ కార్యక్రమాల కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 9000113667ను సంప్రదించాలని కోరారు.

అత్యవసరమైతేనే బయటకు వెళ్లండి
ప్రజారవాణాను ఉపయోగించాలి: ట్రాఫిక్ బాస్

మరో రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని నగర వాసులకు అదనపు సీపీ ట్రాఫిక్ బాస్ సుధీర్‌బాబు సూచించారు. అధిక సంఖ్యలో వ్యక్తిగత వాహనాలు ఉపయోగించడంతో సైతం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని, నగర వాసులు ప్రజారవాణాను ఉపయోగించాలని కోరారు. మెట్రో, ఆర్టీసీ బస్సులల్లో వెళ్లాలని కోరారు. ట్రాఫిక్ జాములు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ట్రాఫిక్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు.

ప్రచారమే కానీ పరిష్కారం చూపని సర్కారు

- ఎస్ఎన్డీపీ పనుల జాప్యానికి కారణం ఎవరూ?
- కాంగ్రెస్ పీర్జాదిగూడ అధ్యక్షుడు రవి



నవతెలంగాణ-బోడుప్పల్

2020 అక్టోబర్ నెలలో వచ్చిన అకాల వర్షల కారణంగా వరదలకు పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రారంభోత్సవాలు కేవలం ప్రచారానికే పరిమితం అయ్యాయని కాంగ్రెస్ పీర్జాదిగూడ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. గురువారం పీర్జాదిగూడ నగరంలోని లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ బందం ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ వరదలు వచ్చినప్పుడు మాత్రమే హడావుడి చేయడం అనంతరం దానిని మర్చి పోవడం పాలక వర్గాలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. 2020 అక్టోబర్‌లో వచ్చిన అకాల వర్షాలతో లోతట్టు ప్రాంతాలన్ని ముంపునకు గురికావడంతో స్పందించిన పాలక వర్గాలు భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు గాను రూ. 100 కోట్ల వ్యయంతో ఎస్ఎన్‌డీపీ (స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్టు) పనులతో శాశ్వత నాలా పనులు పూర్తి చేస్తామని స్వయంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ వచ్చి హడావుడి చేశారని.. సదరు ప్రాజెక్టు ప్రారంభించి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికీ ప్రాజెక్టు పనులు ఎక్కడ వేసిన గొంగళి అలాగే ఉందని వాపోయారు.

వర్షం వస్తే వెన్నులో వణుకే....

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల ప్రజలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని జీవనం సాగిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ బందానికి తెలిపినట్టు మీడియాకు తెలిపారు.వర్షం వచ్చిందంటే చాలు వెన్నులో వణుకు పుడుతుందని ప్రజలు వాపోయారన్నారు. ఎస్ఎన్డీపీ పనులు ప్రారంభించి ఎండ్లు గడుస్తున్న పనులు పూర్తి కాకుండా ఉండడానికి జాప్యం ఎందుకో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి,స్థానిక పాలక వర్గానికి ఉందని అన్నారు. ఇప్పటికైన ఎస్ఎన్డీపీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లేనిపక్షంలో కార్పొరేషన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పీర్జాదిగూడ నగర ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ చైర్మెన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు వేముల నాదం గౌడ్, రంజిత్ రెడ్డి, ముదిగొండ రమేష్,పవన్ గౌడ్ మోహన్, ఎండి మజార్,సురేందర్ రెడ్డి, బండి రాళ్ల భాస్కర్, సందీప్ రెడ్డి,సైదా నాయక్, ఉప్పరి ఉదయ్, నాగరాజు,శ్రీకాంత్ పటేల్,అఖిల్ గౌడ్,పంగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా కండ్లకోయ గ్రామం

- మాజీ సర్పంచ్ కాందడి నరేందర్ రెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామం సమస్యల నిలయంగా మారిందని బీఆర్ఎస్ గుడ్లపోచంపల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ కాందడి నరేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం గ్రామ పరిధిలోని వివిధ కాలనీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు తీసుకున్న కండ్లకోయ గ్రామం గుండ్లపోచంపల్లి మున్సిపల్ గా ఏర్పడిన తరువాత సమస్యల కుపంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సర్పంచ్ లు చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా అభివద్ధి జరగకపోగ సమస్యలు పెరిగిపోయాని అన్నారు .వీధి దీపాలు సక్రమంగా పని చేయడంలేదని, విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.గ్రామంలో సీసీ కెమెరాలు లేవని, నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పారిశుధ్య పనులు సక్రమంగా జరగటం లేదని, రోడ్లపై చెత్త చెదారంతో మురికి కుపంగా తయారయ్యాయని వెల్లడించారు. కొత్తగా తవ్వి తీసిన డ్రయినేజీ పైపు లైన్‌లు పుడ్చక పోవటంతో మట్టి వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.చిన్న చినుకు వర్షం పడినా రోడ్లు అన్ని చెరువులుగా మారుతున్నాయని అన్నారు.కనీసం ఇప్పటికైనా సమస్యలపై చర్యలు తీసుకొని ప్రజలు అసౌకర్యాన్ని తొలగించాలని కోరుకుంటునట్టు చెప్పారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువు హబ్సిగూడ పలు ప్రాంతాలలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు రామంతపూర్‌లో నిర్వహిస్తున్న ఎస్ఎన్‌డీపీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరము అయితేనే బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు. హబ్సిగూడ, రామంతపూర్ లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురి కావద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, బీఆర్ఎస్ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి, నందికంటి శివ, మహేందర్, పాశం నగేష్, విశాల్ ,రంజిత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్‌లో మాట్లాడొద్దనందుకు మహిళ అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఫోన్‌లో తరచూ మాట్లాడొద్దని భర్త మందలించగా భార్య అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కౌకూర్ రాజీవ్ గృహకల్పలో చిత్తనూరు జమ్మన్న, భార్య అరుణ, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు. జమ్మన్న సెంట్రింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. అతని భార్య అరుణ ఫోన్‌లో తరుచూ మాట్లాడుతుండగా భర్త గమనించి మందలించాడు. ఈ క్రమంలో అరుణ ఈ నెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో అరుణ ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భర్త పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ బన్నాల



నవతెలంగాణ-ఉప్పల్

భారీ వర్షాల నేపథ్యంలో చిలుకనగర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలైనటువంటి కాలనీల్లో కార్పొరేటర్ బన్నాల గీతా బస్తీలు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజుల పాటు నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ వర్షాకాలం ప్రణాళికలో భాగంగా భారీ వర్షాలను సైతం ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. లోతట్టు ప్రాంతాలైన బీరప్ప గడ్డ మల్లికార్జున నగర్, చిల్కానగర్ బొడ్రాయి, కుమ్మరి కుంట లాంటి ప్రాంతాలను అధికారులతో పర్యటనలో భాగంగా సందర్శించి వాటర్ లోగ్గింగ్ పాయింట్లను గుర్తించి అక్కడ మొసూన్, డీసెల్టింగ్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండి వెంట వెంటనే నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పారిశుధ్య విషయంలో ప్రత్యేక దష్టి సారించాలని డీఈ చందనను ప్రత్యేకంగా కోరారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజకుమార్, శానిటేషన్ డీఈ చందన, జలమండలి ఏఈ ఆసిఫ్ అలీ, మొన్సూన్ సిబ్బంది, డీసెల్టింగ్ సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, సదానంద చారి, రామానుజన్, ఫోటో బాలు, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు, గోసాయిగూడ గ్రామాల్లో అభివద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బాబు యాదవ్, పాలక వర్గ సభ్యులు, బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డితో కలసి గురువారం మంత్రి మల్లారెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో సీసీ రోడ్లు,వ్యాయామశాల, దేవాలయాలు,కుల సంఘాల భవనల నిర్మాణానికి సహకారం అందించాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో గ్రామంలో పర్యటించి గ్రామ అభివద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు సర్పంచ్ వెల్లడించారు.మంత్రిని కలిసిన వారిలో ఉప సర్పంచ్ మానేపల్లి వెంకటేష్,వార్డు సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్,శశికుమార్ యాదవ్,గ్రామ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు దుందిగాళ్ళ శంకర్,నాయకులు నాగేష్, సుధాకర్,లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- మేడ్చల్

పేద ప్రజల బాగుకోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న సీఎంఆర్ ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది పనితీరు అభినందనీయమని కౌన్సిలర్ తుడుం గణేష్ అన్నారు. గురువారం మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలోని 4వ వార్డు కిష్టాపూర్ లోని గురుకుల పాఠశాలలో సీఎంఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితం వైద్య శిబిరం నిరహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ తన దృష్టికి తెచ్చిన వెంటనే సీఎంఆర్ హాస్పటల్ చైర్మెన్ గోపాల్ రెడ్డికి విషయం వివరించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎంఆర్ హాస్పటల్ చైర్మెన్ గోపాల్ రెడ్డి,డైరెక్టర్ లు అలి ,దుర్గప్రసాద్ రెడ్డి, మార్కెటింగ్ సూపర్ వైజర్ మధు యాదవ్, డాక్టర్లు రవితేజ, చైతన్య, హాస్పటల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా శ్రీనివాస్



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ నూతన ఉప కమిషనర్‌గా శ్రీనివాసులు గురువారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన అరుణకుమారి సరూర్ నగర్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. శ్రీనివాసులును ఉప్పల్ జర్నలిస్టులు, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ఘనంగా సత్కరించి ఆహ్వానించారు.



ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీని ప్రారంభించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఈవెంట్ ఆడియోస్ ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవెంట్ ఆడియోస్ యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, వంశరాజు మల్లేష్, రేగళ్ల సతీష్ రెడ్డి, మచ్చ పండు గౌడ, బాల నరసింహ, కనకరాజ్ గౌడ, విద్య సాగర్, వంశరాజ్ రాజు, బాషా,నర్సింగ్ రావు, దయాకర్ రెడ్డి, బాలకృష్ణ, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బోడుప్పల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

ఎడతెరిపి లేని వర్షాల కారణంగా బోడుప్పల్ నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోడుప్పల్ నగర కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. గురువారం కార్పొరేషన్‌లోని వివిధ విభాగాల అధికారులతో కలిసి ముంపు ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల కారణంగా ఎమైనా ఇబ్బందులు వస్తే తక్షణమే పరిష్కారం చేయడానికి గాను వివిధ డివిజన్ల అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.

వరద సహాయక చర్యల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాల్టీలో కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి , కౌన్సిలర్ కౌకుంట్ల అనంత్ రెడ్డి లు సత్వర చర్యలు చేపట్టి సహాయక పనుల్లో పాల్గొన్నారు.

రజక కుటుంబానికి అండగా నిలిచిన బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఇంద్రనగర్‌కు చెందిన బాలకృష్ణ- లావణ్య దంపతులు రజక వత్తి చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వారు ఇస్త్రీ చేసేందుకు వీలుగా డబ్బా ఏర్పాటు కోసం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి వారికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందకజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూస రమేశ్, అరునాద్ రెడ్డి, శ్రీను, గణేశ్, చిట్టి, టైలర్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పొన్నం తరుణ్ గౌడ్



నవతెలంగాణ-బోడుప్పల్

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోడుప్పల్ నగరానికి చెందిన పొన్నం తరుణ్‌గౌడ్ నియమితుల య్యారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్, జాతీయ ఇన్‌చార్జ్ కష్ణ అలివేరులు ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర నిర్వహణ ఏర్పాట్లు, రాజీవ్ గాంధీ మెమోరియల్ టాలెంట్ పరీక్షల నిర్వహణ,యూత్ జోడో బూత్ జోడో,ఎన్నికల మేనేజ్మెంట్ లాంటి కార్యకమాల నిర్వహణలో చురుకైన పాత్ర పోషిం చినందుకు గాను యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి సూచనల మేరకు తరుణ్ గౌడ్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిట్టు తెలిపారు.ఈ సందర్భంగా పొన్నం తరుణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి నేతృత్వంలో తనకు అప్పగించిన అన్ని పనులను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఈ గుర్తింపు లభించిందన్నారు. తనకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి రావడంలో సహకరించిన శివసేన రెడ్డితో పాటు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలుస్తూ, డ్రయినేజీలు పొంగడం వంటి సమస్యల దృష్ట్యా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అధికారులతో కలిసి చర్యలు చేపట్టిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, బీఆర్ఎస్ నాయకులు చారి, బాలయ్య గౌడ్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా

నూతన డీఈఈని సన్మానించిన మేయర్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ నూతన డీఈఈగా పదవీ బాధ్యతలు చేపట్టిన బాలమురళీని గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఈఈని సన్మానించిన వారిలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, కొత్త శ్రీ విద్యా చక్రపాణి గౌడ్,కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి, కాటపల్లి రాంచంద్రారెడ్డి, గుర్రాల వెంకటేష్ గౌడ్, మోదుగు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-కీసర

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని నాగారం పురపాలక సంఘం నూతన కమిషనర్ రాజేంద్ర కుమార్‌కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నాగారం మున్సిపాల్టీ అభివద్ధి కోసం కషి చేయాలని నూతన కమిషనర్‌కు మంత్రి సూచించారు.

మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేప్పట్టిన రాజేంద్ర కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో పార్టీ నాయకులు కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పంగ హరి బాబు, మాజీ ప్రజాప్రతినిధులు గూడూరు అశోక్ గౌడ్ ,పంగ ముత్యాలు,పంగ సంతోష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి



- కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. భారీ వర్షాల కారణంగా జలమయమైన ప్రాంతాలను ఆమె గురువారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ... భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమన్వయం చేసుకొని ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఏ సహాయం కావాలన్నా తమ సెల్ నెంబర్‌కు 9866303837 కాల్ చేయవచ్చు అన్నారు. భారీగా వరద నీరు చేరే ప్రాంతాల్లో సిబ్బందిని అప్రమత్తం చేసి చర్యలు చేపడుతున్నమన్నారు.

విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి

- గొట్టిముక్కల పాండురంగరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3 రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో కాలనీలు పట్టణాలు పూర్తిగా జలమయంగా మారుతున్నాయన్నారు. ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్తు స్తంభాలకు దూరంగా వుండాలని, చిన్న పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఇంటి నుండి బయటకు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలన్నారు. పెద్ద వారు కూడా అత్యవసర పనుల కోసం మాత్రమే బయటకు రావాలని కోరారు. వాతావరణం వల్ల వైరల్ జ్వరాలు వచ్చే అవకాశాలు వున్నాయి. కావున ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మీచుట్టూ పక్కల అత్యవసర పరిస్థతుల్లో పోలీస్, జీహెచ్ఎంసీ సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు.

మ్యాన్‌హోళ్ల మూతలు తెరవకండి...

- వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన జలమండలి అధికారులు
- మ్యాన్‌హోళ్లకు సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు
- రంగంలోకి ఈఆర్‌టీ, ఎస్పీటీ బృందాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ఎక్కడ ఏ మ్యాన్ హోల్ తెరిచివుందో, ఏ మ్యాన్ హోల్ వద్ద ప్రమాదం పొంచివుందో తెలియని పరిస్థితి. ఈ క్రమంలో నగర వాసులను అప్రమత్తం చేసేందుకు జలమండలి చర్యలు చేపట్టింది. మరోవైపు గ్రేటర్‌లో గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జలమండలి అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే 22 వేలకు పైగా మ్యాన్‌హోళ్లకు సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. జలమండలి, జీహెచ్ఎంసీ వాటర్ లాగింగ్ పాయింట్లను నిత్యం పర్యవేక్షించాలని అధికారులు ఆదేశించిన విషయం తెలిసిందే. దాంతో సిబ్బంది లోతుగా ఉన్న మ్యాన్‌హోళ్లపై మూతలు, సేఫ్టీ గ్రిల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ముంపునకు గురైన మ్యాన్‌హోళ్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల అధికారులను సమన్వయంతో ముందుకెళ్తున్నారు. మ్యాన్ హోళ్ల మూతలు తెరవడం జలమండలి యాక్ట్‌లోని 74వ సెక్షన్ ప్రకారం నేరం కావడంతో మ్యాన్‌హోల్స్ మూతలు తెరవద్దని అధికారులు నగర వాసులను అప్రమత్తం చేస్తున్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశముందని అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడైనా మ్యాన్ హోల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్టు గమనించినా, జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చు.



రంగంలోకి ఈఆర్టీ బృందాలు, వాహనాలు

వర్షాల నేపథ్యంలో ఇప్పటికే నగరంలో దాదాపు 16 ఈఆర్‌టీ బృందాలను జలమండలి ఏర్పాటు చేసింది. ఒక్కో బృందంలో 5 సిబ్బందితో పాటు ఇతర అత్యవసరం సామగ్రి అందుబాటులో ఉంచారు. వర్షపు నీరు నిలిచిన ప్రాంతంలో వాటిని తొలగించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారు. ఈ వాహనాల్లో జనరేటర్ తో కూడిన డీవాటర్ మోటర్ ఉంటుంది. అంతేకాకుండా 6 ఎస్పీటి వాహనాలు సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు. మరో 16 మినీ ఎయిర్ టెక్ వాహనాలను సైతం 24 గంటలు అందుబాటులో ఉంచారు.

నీటివిషయంలో జాగ్రత్త: అధికారులను ఆదేశించిన జలమండలి ఎండీ

జలమండలి ఎండీ దానకిశోర్ ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో గురువారం సమీక్ష నిర్వహించి పరిస్థితులపై ఆరా తీశారు. భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మ్యాన్ హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలను (సిల్ట్) ఎప్పటికప్పుడు తొలగించాలని, మంచి నీటి పైపు లైను నాలా క్రాసింగ్ వద్ద చెత్త చేరకుండా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు (ఈఆర్టీ), ఎస్పీటి వాహనాలు సైతం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తరచూ సీవరేజీ ఓవర్‌ఫ్లో అయ్యే మ్యాన్‌హోళ్లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గత మూడు రోజులుగా నగరంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తాగునీటి సరఫరా, నాణ్యతపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని ఆదేశించారు. కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తాగునీటిలో తగిన మోతాదులో క్లోరిన్ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. నగర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్ హోళ్ల మూతలను తెరవకూడదని ఎండీ విజ్ఞప్తి చేశారు.

ఆ తర్వాతే జంట జలాశయాలకు చేరనున్న వరద నీరు

ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ లోకి ఇంకా నీరు చేరలేదని జలమండలి అధికారులు తెలిపారు. స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలు నిండిన తర్వాతే నీరు వచ్చే అవకాశముందని అభిప్రాయపడ్డారు. శుక్రవారంకల్లా జంట జలాశయాలకు వరద చేరే అవకాశముందన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికే అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తున్నట్టు తెలిసింది.

ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హెూమ్స్, 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలాజీ లేఔట్, ప్రెస్టీన్ ప్యాలెస్, వాక్షిత్ ఎనక్లేవ్‌లలో గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో అధికారులు అందరు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వరద నీరు నిలవకుండా చూడాలన్నా రు. భారీ వర్షాలను సైతం ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎటువంటి సమస్యలు ఉన్న అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈ.ఈ. కృష్ణ చైతన్య, డి.ఈ.ఈ. భాను చందర్, రూప దేవి, ఏ.ఈ. లు సురేందర్ నాయక్, కళ్యాణ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.సత్యం



నవతెలంగాన-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని సుమారు 62 గ్రామ పంచాయతీల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో విడుదల చేశారు. జిల్లా పరిధిలో ఈనెల 6వ తేదీ నుంచి పెండింగ్ జీతాల కోసం, 11వ పీఆర్సీ ప్రకారం రూ.19వేల వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. అయినా ప్రభుత్వం వాళ్ల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నదన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది అని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో కార్మికు లు గ్రామాన్ని శుభ్రం చేస్తూ ఎలాంటి చెత్త, చెదారం లేకుం డా ఎండలోనూ, వానలోనూ, చలి కాలంలోనూ లెక్కచేయ కుండా సఫాయి కార్మికులుగా కూడా పనిచేస్తున్నా. వారికి నెల నెల వేతనాలు కూడా ఇవ్వట్లేదు అన్నారు. ఇప్పటికి కూడా నాలుగు నెలలు జీతాలు పెండింగ్లో ఉన్నా. అప్పు చేసుకుని వాళ్ల విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీకి నిధులు విడుదల చేసి వారికి నెల నెల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరారు. వెంటనే పెండింగ్ జీతాలను, 11వ పీఆర్సీ ప్రకారం నెలకు రూ.19వేల వేతనం ఇవ్వాలని, లేని పక్షంలో అన్ని పంచాయతీ కార్మికులను కలుపుకుని ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

అత్యవసర పనులు ఉంటేనే బయటకు రండి



- కార్పొరేటర్ జితేంద్ర నాథ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వానలు దృష్టిలో ఉంచుకుని అత్యవసర పనులు ఉంటేనే ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్ర నాథ్ సూచించారు. గత కొద్దిరోజులుగా ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా గురువారం మహేష్, మాన్ సూన్ సిబ్బందితో కలిసి డివిజన్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... గతరెండు, మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్ని జలమయ్యాయని, అత్య వసర పనులు ఉంటేనే ఇంటి నుంచి బయటకు రావాలన్నారు. ప్రతి ఒక్కరు విద్యుత్ స్తంభాలకు, తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. వరద నీరు పోవడానికి మ్యాన్ హెూల్ తెరిచి ఉన్న వాటిని గమనించాలన్నారు. ఎటువంటి సమస్యలున్నా తనకు గాని, డీఆర్ఎఫ్ బృందంకు గాని, తెలపాలని ఈ దిగువ ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సూచించారు. జీహెచ్ఎంసీ కంట్రోల్ 9704601866, జీహెచ్ఎంసీ ట్రీ కటింగ్ 6309062583, వాటర్ లాగింగ్ 9000113667, ఎలక్ట్రిసిటీ కంట్రోల్ 9440813750, ఎన్‌డీఆర్ ఎఫ్ 8333068536, ఎంసీహెచ్ డిజాస్టర్ టీమ్స్ 9704601866, జీహెచ్ఎంసీ బెగ్గర్స్ లిఫ్టింగ్ 9154901720 ఫైర్ కంట్రోల్... 101.

కూకట్‌పల్లి: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జాగ్రత్తగా ఉండాలని ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1లో ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పర్యటిస్తూ, వాతావరణ మార్పులతో వచ్చే సీజనల్ వ్యాధులైన టువంటి డెంగ్యూ, మలేరియాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సీజన్ మార్పుతో వాతావరణంలో వచ్చే సూక్ష్మక్రిముల కారణంగా వైరల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండి ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిలువ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల సంతానాన్ని ఉత్పత్తి చేసి అవి గుడ్డు నుంచి దోమగా తయారు కావడానికి కనీసం వారం రోజుల సమయం పడుతుంది కాబట్టి, దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ ఫీవర్, మలేరియా ఫీవర్, బ్రెయిన్ ఫీవర్ బోధకాలు మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అ న్నారు. పిల్లల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండి అనారోగ్యాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, బి.వెంకటేష్ గౌడ్, పోశెట్టిగౌడ్, మహేష్, ఎంటమాలజి సూపర్వైజర్ నరసింహులు, ఎంటమాలజి సిబ్బంది పాల్గొన్నారు.



బాలానగర్: కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలో గల వరద ముంపు ప్రాంతాలను గురువారం సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి బలాపురం రాజశేఖర్ సందర్శించారు. నగరంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేప థ్యంలో సీఐటీయు బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బాలానగర్ ఏరియాలోని వరద ముంపు ప్రాంతాలైన నవాజీవన్ నగర్, వినాయక్ నగర్, కళ్యాణ్ నగర్ తదితర బస్తీలను పర్యటించారు. డివిజన్ పరిధిలో ఆయా ప్రాంతా లల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జీహెచ్ఎంసీ అధికారులు అందుబాటులో ఉండాలని డ్రయినేజీ మ్యాన్ హెూల్ మూతలను మూసివేసి ఉంచాలని, బాక్స్ డ్రైవ్‌ల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. పురాతన భవనాలను గుర్తించి కూల్చివేయాలని అన్నారు. కళ్యాణ్ నగర్, వినాయక్ నగర్‌ల నుండి వెళ్ళే నాలా పూర్తి నిండు గా నిర్వహిస్తోందని, నాలా పరిస ర ప్రాంతాల ప్రజలను అప్రమ త్తం చేయాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్‌ను రాజశేఖర్ డిమాండ్ చేశారు. సీఐటీయు కార్మిక సంఘం ప్రజలకు అందు బాటులో ఉంటుందని, ప్రజలు అవసరం అయితే తప్ప బయటకు రాకూడదని ఆయన సూచించారు. కార్యక్రమంలో సీఐటీయు సుగుణ పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీ: వరద నీటి కాల్వ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గత 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలల్లో ఎమ్మెల్యే గాంధీ పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్, నిజాంపేట్ రోడ్డులో వర్షపు నీరు నిలిచిపోవడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సమస్యను స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలి ంచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు సకా లంలో పూర్తి చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వర్షాకా లంను దృష్టిలో పెట్టు కొని వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజ లకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలి య చేశారు. రోడ్డు పై నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ముంపు సమస్య మళ్లీ పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్, దేవి మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోతుల రాజేందర్ కాలనీ వాసులు కుమార స్వామి, వెంకట్ రావు, నాగ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





జగద్గిరిగుట్ట: గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలకు కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్ల పరిధిలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కురుస్తున్న వర్షపు నీరు రోడ్లపై ఏరులై పారుతున్నాయి. వర్ష బీభత్సాలతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గాజుల రామారం డివిజన్ ప్రాంతంలో మహాదేవపురం, కైలాస్ హిల్స్ , ఒక్షిత్ ఎంక్లేవ్‌తో పాటు పలు బస్తీలు సుమారుగా మోకాలి లోతు వర్షపునీరు స్తంభించి పోవడంతో గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి గురువారం అధికారులతో కలిసి ముంపు ప్రాంతాలను జీహెచ్ ఎం మ్యాన్సూన్ టీంలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు తెలుపుతున్న హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. రంగారెడ్డి నగర్ డివిజన్, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో కూడా రోడ్లపై వర్షపు నీరు స్తంభించి ప్రజలు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, జగదీష్ రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





వర్షం కారణంగా రంగారెడ్డి నగర్ ప్రాంతం లోని ప్రధాన రహదారి పూర్తిగా జలమయమైన దృశ్యం.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఆస్తి , ప్రాణ నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. భారీ వర్షాల కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, చెరువులు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, రోడ్ల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే సంబంధిత మండల స్థాయి అధికారులకు, జిల్లా స్థాయి అధికారులకు తెలియచేయాలన్నారు. ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వర్షాల వల్ల ప్రజలకు ఎదురయ్యే సమస్య లను పరిష్కరించేందుకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9492409781కు సంప్రదించాలని కలెక్టర్ అమోయ్ కుమార్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తమకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ అమోయ్ కుమార్ కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, ప్రజల సమస్య లను సంబంధిత శాఖల అధికారులకు తెలియచేసి వాటిని పరిష్కరిస్తారని, ఈ విషయంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజల సమస్యలు పరిష్కరించేలా చూడాలని అధికారులకు తెలిపారు.

అద్దె భవనంలో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు సొంత భవనం నిర్మించాలి

- సంక్షేమ, గురుకుల హాస్టల్ విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్

నవతెలంగాన-సిటీబ్యూరో



జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాల, కళాశాలలు అద్దె భవనంలో నడుపుతున్నారని, కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా నడుపుతున్న పరిస్థితి ఉందనారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎక్కడ బిల్డింగ్ ఖాళీ అయితే అక్కడ తీసుకెళ్లి గురుకుల పాఠశాల కళాశాలలో పెట్టడం వల్ల విద్యార్థులకు కనీస మరుగుదొడ్లు, స్నానం చేసుకోనికే, కూర్చొని భోజనం చేయడం కూడా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఖాళీగైనా ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్, ఇతర ఖాళీగా ఉన్న బిల్డింగ్‌లో పెట్టడం వల్ల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. ప్రభుత్వ మాత్రం మేము గురుకుల విద్యాసంస్థలు పెట్టామని చెప్పుకుంటుంది అని పేర్కొన్నారు. పేద, బడుగు బలహీనత విద్యార్థులు బాగా చదువుకుంటున్నారని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం కాదు అద్దె భవనంలో ఉన్న గురుకుల పాఠశాలలను సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు. హాస్టల్ భోజనంలో కూడా నాణ్యత లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. గురుకులలో నీళ్ల చారు, రాళ్ల అన్నం పెట్టడం ఎంత కరెక్ట్ అని ప్రశ్నించారు. సీఎం కెసిఆర్ మనుమడు తినే భోజనమే విద్యార్థులకు పెడతాం అన్న సీఎం మాట తప్పారు అన్నారు. కేసీఆర్ మనుమడు స్టార్ హెూటల్లో భోజనం చేస్తుంటే, పేద విద్యార్థులు మాత్రం పురుగుల అన్నం తినాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.గురుకుల హాస్టల్స్ పెట్టడమే కాదు గురుకుల హాస్టల్ పై అధికారుల పర్యవేక్షణ ఉండాలని కోరారు. సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధరలకనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, నాణ్యమైన భోజనం అందేలా మెనూ అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు. సంక్షేమ గురుకుల హాస్టల్ పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. పేద, బడుగు బలహీన విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. సంక్షేమ గురుకుల హాస్టల్ లో సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కాలనీలో సమస్యలన్ని పరిష్కరిస్తా: ఎమ్మెల్యే

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్ని పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హామీ ఇచ్చారు. గురువారం ఆయన, కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఓల్డ్ అల్వాల్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు బి. నాగేశ్వర్ రావు, కమిటి సభ్యులు మాట్లాడుతూ..కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకి, కార్పొరేటర్‌కి, అధికారులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే సహకారంతో చేపట్టిన పనులతో కాలనీలో ఎక్కడా స్ట్రామ్ వాటర్ నిలబడకుండా, వర్షం కురిసిన తరువాత కాలనీలో నీరు ఎక్కడ కనబడడం లేదని తెలిపారు. కొత్తగా వాటర్ లైన్‌ను కూడ ఎమ్మెల్యే మంజూరు చేసి వేయించారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఉన్న డ్రయినేజీ పైప్ లైన్‌ను మార్చి కొత్తది నిర్మించాలని కోరారు. కాలనీలో సీసీ రోడ్లు వేయాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కమిటి సభ్యులు, ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చారు. దీనికి వెంటనే ఎమ్మెల్యే స్పందించి, అన్ని పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కమిటి సభ్యులు సుధాకర్ రెడ్డి, సాయిరామ్ గౌడ్, నారాయణ, మధుకర్, కవిత,అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వర్షాలు కురుస్తున్నందున అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆమె డీఈఈ ప్రశాంతి, వర్క్ ఇన్స్పెక్టర్లు రామారావు, చందు, ఉదయ్, దేవేందర్, సతీష్, శేఖర్, లోకేష్, లక్ష్మణ్, రాకేష్ కాలనీ సభ్యులు ప్రసాద్, మూర్తి, రామ్‌లతో కలిసి దినకర్ నగర్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా నాలా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నిన్నటి నుంచి వర్షాలు కురుస్తున్న కారణంగా కొన్ని ఇండ్లు నీట మునిగాయన్నారు. ధోబీఘాట్ వద్ద ఉన్న చిన్న రాయిని చెరువు (సీఆర్‌సీ) లేక్ గేట్‌ను తాత్కాలికంగా మూసివేయాలని కార్పొరేటర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డీఈఈ పవన్‌కి ఫోన్ ద్వారా కోరారు. నాలా పొంగి ప్రవహించకుండా సమీపంలోని కాలనీల్లోకి వరద నీరు పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కూలిన వృక్షం.. రాకపోకలకు అంతరాయం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎస్ఎండీసీ ప్రధాన రహదారి యందు ఒక పెద్ద వృక్షం కూలి వాహనదారుల రాకపోకలకు అంతరాయము ఏర్పడినది. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ శ్రీ. వై ప్రేమ్ కుమార్ డీసీ రాజుతో పాటు అధికారులను పిలిపించి వెంటనే డీఆర్ఎఫ్ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బందిలను పిలిపించి రహదారికి అడ్డంగా కూలిపోయిన వృక్షమును తొలగించారు. అనంతరం జలమయమైన కాలనీలు షిరిడి నగర్, సత్తిరెడ్డి కాలనీ సత్య రాఘవేంద్ర కాలనీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్ శానిటరీ సూపర్ రైజర్ శీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, ఆర్టీ కల్చర్ వెంకటేష్, స్థానిక నాయకులు సంపత్ రావు, కాలని వాసులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఫార్మా కార్మికులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని వసుధ ఫార్మా ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలోని కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో చర్చించి, వారి వేతనం రూ.10,000 కుదిర్చినందుకు, యూనియన్ అధ్యక్షులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని గురువారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కలిసి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మిక శ్రేయస్సుకు తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని తెలిపారు. కంపెనీ అభివృద్ధి చెందడానికి కార్మికుల కృషి మరువలేనిదన్నారు. వారికి ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే యాజమాన్యంతో సంప్రదించి వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ శ్రీహరి వర్మ, సీహెచ్ ఆర్ రామలింగేశ్వర శర్మ, ఆఫీస్ ఇంచార్జ్ సంజయ్ కుమార్, హెచ్ఆర్ సుబ్బారావు, నరసింహ మూర్తి రాజు, యూని యన్ అడ్వైజర్ ఉమామహేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ప్రసాద్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలనగర్ కొత్త అడిషనల్ డీసీపీగా సత్యనారాయణ

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

బాలనగర్ అడిషనల్ డీసీపీగా సత్యనారాయణ ను నియమిస్తున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం లోపు బాధ్యతలు చేపడతారని అధికార వర్గాలు తెలిపాయి. బాలనగర్ డీసీపీ పరిధిలో కూకట్‌పల్లి, బాలనగర్ ఏసీపీలతో పాటు కేపీహెచ్‌బీ బాచుపల్లి,కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, బాలనగర్, సనత్ నగర్, జీడిమెట్ల, జగద్గిరి గుట్ట, పోలీస్ స్టేషన్లో వస్తాయన్నారు.



జగద్గిరిగుట్టలోని ఓ బస్తీలో వర్షం కారణంగా వీధిలో కూలిన చెట్టును జీహెచ్ఎంసీ సిబ్బందితో తరలిస్తున్న కార్పొరేటర్ కొలుకుల జగన్.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మున్సిపల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మేడ్చల్



వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి అన్నారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు వీలైనంత దూరంగా ఉండాలని పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వేడి చేసి చల్లార్చిన నీరు తాగితే జబ్బుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలియజేశారు. అత్యవసర సమయంలో బయటికి వెళ్లాల్సివస్తే రెయిన్ కోట్ ధరించి,గొడుగు వెంట తీసుకుని వెళ్లాలన్నారు. వర్షంలో తడిచిన వారు ఇంటికి చేరుకోగానే కరెంట్ స్విచ్ బటన్లు తాకవద్దని సూచనలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితిలో మేడ్చల్ మున్సిపాల్టీహెల్ప్ లైన్ నెంబర్ 9392011506 కు ఫోన్ చేయాలని కోరారు

సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, మధుసూధన్ రెడ్డి నగర్ లో వర్షం నీళ్ళు నిలిచిపోవడంతో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ జీహెచ్ఎంసీ ఎమర్జెన్సీ మాన్సూన్ సిబ్బందికి సమాచారం అందించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజలు అత్యవసరం అయితే గాని బయటికి వెళ్ళకూ డదని, ఇంట్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షం రెండు రోజులు వరుసగా కురుస్తుంది కాబట్టి ఏమైనా ఎమర్జెన్సీ ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. అత్యవసర సమయాల్లో డీఆర్ఎఫ్ సహాయం కోసం 9000113667 నంబర్ ను సంప్రదించాలన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలి
- లోతట్టు ప్రాంతాలను తహసీల్దార్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



వరదలు, వర్షాలతో ప్రజల ప్రాణాలకు, వారి ఆస్తులకుగాని ఎలాంటి నష్టం జరుగకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. వరస వర్షాల నేపథ్యంలో గురువారం కలెక్టర్ తన ఛాంబర్ నుంచి జిల్లాలోని రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో సూర్యలత, హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అదనపు కలెక్టర్, డీఆర్వో హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్డీవోలు, జిల్లాలోని తహసీల్దార్లు అందరూ అత్యవసరమైన పరిస్థితులలో హాజరయ్యేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలాలలోని లోతట్టు ప్రాంతాలను గుర్తించామని, తహసీల్దార్లు వాటిని పరిశీలించి పరిస్థితులను అంచనా వేయాలన్నారు. మండల పరిధిలోని ముంపు ప్రాంతాల వారిని గుర్తించి వాటిలో నివసిస్తున్న ప్రజలను వెంటనే ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలుగా గుర్తించిన కమ్యూనిటీ హాల్స్‌ను సందర్శించి కరెంటు, టాయిలెట్స్, తాగునీరు, సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హైదరాబాద్ జిల్లాలో ఈనెల 25వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ తన నివేదికలో పేర్కొన్నది. ఇందులో భాగంగా వర్షాల వల్ల ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరిచేందుకు జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించామని, కంట్రోల్ రూమ్ నెంబర్ 040-23202813కు ఫోన్ చేసి సమాచారం పొంద గలరని కలెక్టర్ తెలిపారు. ఈ కంట్రోల్ రూం 24గంటలు పనిచేస్తుందని, ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు లేటెస్టు న్యూస్ పంపించేట్టు చూడాలన్నారు. ఎలాంటి అత్యవసరమైన పరిస్థితులనైనా తట్టుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను చక్కదిద్దాలన్నారు.

దవాఖానాల్లో సరైనా మందులు ఉండేలా చూడాలి

యూపీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలలో సరైన మందులు ఉండేట్టు చూడాలని జిల్లా వైద్యశాఖాధికారికి కలెక్టర్ ఆదేశించారు. మండల పరిధిలోని పాత భవనాలను గుర్తించి వాటిలో నివసిస్తున్న వారిని తక్షణమే ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు పంపించాలని ఆయన సూచించారు. ప్రతి అధికారి సెలవులు పెట్టకుండా విధులకు హాజరు కావాలన్నారు.



పాతబస్తీ మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వరి దేవాలయంలో నిర్వహించిన ఉత్సావాల్లో శివుని నృత్యంతో మంత్ర ముగ్ధులను చేసిన కళాకారులు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో గురువారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. దశాబ్దలకాలంగా గ్రామపంచాయతీలో సేవలు చేస్తున్న పంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలని, 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెం. 60 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని, జీవో నెం. 51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పిఎఫ్ ,ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ , గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అలాగే ఆదివారం, పండుగ సెలవులు ,జాతీయ సెలవు దినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి 8 గంటల పని విధానాలను అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామాల్లో సేవలు అందించే కార్మిక సమస్యలు పరిష్కరించడానికి సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నరసింహ, నాయకులు ప్రభాకర్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, కార్మిక సిబ్బంది అంజయ్య, లింగం, రవి, జ్యోతి, కవిత, అనిత తదితరులు పాల్గొన్నారు.



వర్షాల కారణంగా మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ నగర పరిధిలోని వరంగల్ జాతీయ రహదారి ఉప్పల్ డిపో దగ్గర భారీగా వర్షం నీరు నిలిచింది. దీంతో జాతీయ రహదారిపై వచ్చి పోయే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.

నవతెలంగాణ-బోడుప్పల్



వర్షాలతో పాతబస్తీ లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షపు నీటితో పాటు డ్రయినేజీలు పొంగి పోర్లడంతో వాహన దారులు, పాదాచారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

COURT NOTICE

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. NO: 3295 OF 2023

BETWEEN:
SMT. VENKATA LAXMI CHINTHALA & 3 OTHERS .....Plaintiffs
AND
THE TAHSILDAR & ALL CONCERNED ....Defendants

To
All Concerned

Please take the notice in O.S. No: 3295 of 2023 filed by the plaintiff Smt. Venkata Laxmi Chinthala & 3 Others before the Hon'ble III Junior Civil Judge, City Civil Courts, at Hyderabad. You are hereby summoned to appear before this Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the O.S. on 28th July, 2023 i.e., **28-07-2023 at 10.30 A.M.**

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
P.GOWRI DEVI,
Advocates & Associates,
24, 4-3-72/1/27, T.L. Kapadia Apts.
Kandaswamy Lane, Sultan Bazar,
Hyderabad – 500 029 Ph. 9848146963

IN THE COURT OF THE TAHSILDAR, MEDCHAL MANDAL, MEDCHAL — MALKAJIGIRI DISTRICT
I.A.No. of 2023.
IN
CASE.No. B/ 536 of 2023.

Between:
Gunti Yadagiri & 11 Others ... Petitioners.
And
1. Akula@Juligari Satyanarayana, S/o. Late Mallaiah, Aged about 66 years, R/o. Girmapur Village, Medchal Mandal, Medchal District.
2. Pulla Venkata Subba Rao, S/o. P.Kadanda Ramaiah, Aged about 82 years, Occ: Rtd, R/o. 202,Princton Court, 70 Hill Fort, Sl.No.01 Basheerabad Place, Hyderabad.
3. Pulla Sandeep, S/o. Pulla Venkata Subba Rao, Aged about 45 years, Occ:Bussiness, R/o. 202,Princton Court, 70 Hill Fort, Sl.No.01,Basheerabad Place, Hyderabad.
4. Pabba Hari Prasad Goud, S/o. Pabba Sathyanarayana, Aged about 58 years, Occ: Service, R/o. 13-3-131/301, Vikas Nagar, Chaintanyapur, Opp: E-seva, HYD, 500060

Whereas the above named Petitioners have filed a Petition before the Tahsildar on the basis of 38-E Certificate for granting of Succession & Possession U/s. 38 - E (2) & 40 of A.P. (T.A.) Tenancy Act. You are hereby summoned to appear before the Tahsildar, Medchal Mandal on 24-07-2023 by 11:00AM for filing any Written Reply otherwise the matter will be decided as per the Record.

Order:

TAHSILDAR
MEDCHAL MANDAL

PUBLIC NOTICE

This is to inform the public in general that my client P. Siva Mohan Reddy, R/o. Alphine Towers, Raj Bhavan Road, Hyderabad, Cell No. 98495 20207, he have lost my original sale deed bearing document No. 264 /1989-90, dt:26-03-1990 in in respect of my property in situated in Sy.No.1059/2A1 Bin Ootacarnundalam Town, Neelagiri District, having purchased the same from Mrs. Manickammal, W/o. K.Kulla Gowder of Kundha Bockatty village, while travelling from Gandhi Nagar to RTC X Road on two wheeler he lost his Original Sale Deed 13-07-2023. If any person find the said original sale deed kindly hand over the same to the undersigned at the above mentioned address.

T. Deepak Raj Reddy, Advocate
3-6-355, Papa Reddy Plaza,
Basheerbagh, Hyderabad – 500029. Cell : 9848933567

IN THE COURT OF THE HON'BLE SPL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (MOBILE) FOR TRAIL OF CASES UNDER PCR ACT CUM IInd ADDL. JUNIOR CIVIL JUDGE, AT: SANGA REDDY, MEDAK DISTRICT
O.S.No. 569 OF 2023

BETWEEN:
Chitturi Lakshmi Narasamma and 2 others **...Plaintiffs**
V/s
To whom it so ever concern and 2 others **...Defendants**

NOTICE

To,
Whom so ever it may concern
(Defendant No. 1)

Take Notice that my client Chitturi Lakshmi Narasamma and 2 others have tiled the above suit on the file of the Hon'ble IInd Addl. Junior Civil Judge. At Sanga Reddy, Medak District to declare them as Legal heirs of deceased Ch.V.R. Seshagiri Rao in respect of H.No. 17-152 in Plot No. 863, adrn. an area of 200 Sq. yards in Sy. No. 329 (A) Situated at Ameenpur Village, Patancheru Mandal, Medak District. The suit is posted to 25-07-2023 for appearance of Defendant No. 1.

Hence, who ever have any objections over this suit reliefs are requested to appear in person or through advocate on 25-07-2023 at 10:30 AM before the above said Hon'ble Court, failing which the matter will be decided exparte accordingly.

//By Order of the Court//
Sd/- M/s. Ogirala Ramesh, G. Venkat Swamy, Gouthami ,
Advocates
Off: 3-11-92, Opp. T.V. Studio,
Ramanthapur, Hyderabad.
Cell: 9246153206

MISSING PASSPORT

I. PININTI SAI TEJA D/o.Pininti Malla Reddy Aged about 23 years, R/o.H.No.8-18-19, Bhupeshgupta Nagar, Saroor Nagar, Karmanghat, Ranga Reddy Dist T.S. I lost my originel Passport Bearing No.**W4063538** while Travelling From Bhupeshgupta Nagar to R.N.Reddy Nagar by Bike as on date 17-06-2023. If any one Found Please Contact: **8686266777**

PUBLIC NOTICE

The general public is hereby informed/cautioned that my client Mr. **PUTCHA RAMAKRISHNA S/o Late Putcha Papaiah Sastry R/o H.No. 6-3-595/54, Padmavathi Nagar, Khairtabad, Hyderabad** has mis-placed his documents i.e. sale deed bearing No. 3231 of 1978 dt 06.12.1978,Development Agreement Cum Irrevocable General Power of Attorney bearing document No. 616/2004 dated 15.03.2004, Building regularization orders dt 05.09.2009 and Original sanction plan of con-struction in respect of property bear-ing H.No. 6-3-595/54, Padmavathi Nagar, Khairtabad, Hyderabad. The said documents are the exclusive property of my client which have been unfortunately misplaced. Any person who misuses the same or deals with the same with any third person apart from my client, will be without any right, title and interest and shall be doing on his risk and peril and the transaction shall be null and void.

Sd/-
AADESH VARMA
(ADVOCATE)
H.NO. 3-6-380, St.No.2,
Himayath Nagar,
Hyderabad. 500 029

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Habsiguda Branch, Hyderabad, is dealing with financing business. In the course of business, **Smt. Kasula Rajeshwari, Wo. Amar Babu, aged about 38 years, Occupation: House Wife, R/o. H.No.9-1, New Sai Nagar Colony, Peerazadiguda, Uppal, Medchal-Makajgiri District,** as approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-

All that the piece and parcel of Open Plot bearing No.9/North Part, in Survey No.97, admeasuring an area of 144 square yards or its equivalent to 120.38 square meters, Situated at Jameelapet Village, Bibinagar Mandal, Yadadri-Bhuvanagiri District and bounded by:- **North** : Plot No.8, **South** : Plot No.9/South Part, **East** : Road, **West** : Plot of Devendra Reddy, as security for the loan availed by her. If any person or per-sons having any claim or interest in the above property may approach the under-signed within seven days from the date of this publication or else our client will pro-ceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

INTHE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE IBRAHIMPATNAM. R.R. DISTRICT AT : IBRAHIMPATNAM
I.A.NO.253 OF 2023
IN
I.A.NO.539 OF 2017
IN
O.S.NO.1477 OF 2015

BETWEEN:
A.Neelamma ....Petitioner/Petitioner/Plaintiff
AND
G.Dasaratha & others
..Respondents/ Respondents/Defendants
N.Darshan & others
..Respondents/Proposed/.Respondents Defendants No.10 to28

To,
Neka Udaya W/o M.Damodar Reddy, aged 58 years, Occ:Employee, R/o H.No.2-13-635/1, Street No.14, Lane No.1, Tarnaka, Secunderabad.
... Respondents/proposed/Respondent/ Defendants No.14.

Please take notice that the above named Petitioner/plaintiff has filed the above suit for Partition and separate possession vide OS.No.1477/2015 and also filed I.A. for U/0 39 rule 1 & 2 r/w 151 CPC for not alienate the suit schedule property vide I.A.No.539/2017 in O.S.No.1477/2015 against the Respondents/Defendants No.1 to 9 herein in respect of the suit land and the same is pending and also the petition-er/plaintiff has filed petition U/O 1 rule 10 r/w 151 CPC and rule 28 of C.R.P vide I.A.No. 253 of 2023 in I.A.No.539 of 2017 in OS.N0.1477of 2015 to implead to you and other Respondents/proposed defen-dants No.10 to 13 & 15 to 28 in the above I.A.No.539/2017 in OS.No.1477/2015 and the above said I.A.No. 253 of 2023 in I.A.No.539 of 2017 in OS.N0.1477of 2015 is Posted on.27-07-2023 for your appear-ance and your counter.

Therefore you are hereby requested to appear in the above said I.A.No.253 of 2023 in I.A.No.539 of 2017 in OS.No. 1477of 2015, proceedings either in person or through an advocate on **27-07-2023** at 10:30am before the above Hon'ble court, otherwise the matter will be dicded in your absence as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
DJAGAN T.SAIKUMAR, G.BHANUKUMAR
ADVOCATES
Ibrahimpatan, R.R.Dist.
Cell No.9819072118

IN THE COURT OF THE HON' BLE ADDL. SENIOR CIVIL JUDGE: IBRAHIMPATAN. R.R.DISTRICT AT: IBRAHIMPATAN
I.A.NO. 252 OF 2023
IN
O.S.NO. 1477 OF 2015

BETWEEN:
A.Neelamma .....Petitioner/Plaintiff
AND
G.Dasaratha & others
.....Respondents/Defendants
N.Darshan & others
.....Respondents/ Proposed Defendants No.10 to 28

To,
Meka Udaya W/o M.Damodar Reddy, aged 58 years, Occ:Employee, R/o. H.No.2-13-635/1, Street No.14, Lane No.1, Tarnaka, Secunderabad.
.....Respondents/proposed/ Defendants No.14.

Please take notice that the above named Petitioner/plaintiff has filed the above suit for Partition and separate possession vide OS. No.1477/2015 against the Respondents / Defendants No.1 to 9 here-in in respect of the suit land and the same is pending and also the petitioner/plaintiff has filed petition U/O 1 rule 10 r/w 151 CPC and rule 28 of C.R.P vide I.A. No. 252 of 2023 in OS.No.1477of 2015 to implead to you and other Respondents/proposed defendants No.10 to 13 & 15 to 28 in the above suit and the above said I.A.No. 252 of 2023 in OS.N0.1477of 2015 is Posted on.27-07-2023 for your appearance and your counter.

Therefore you are hereby requested to appear in the above said I.A.No. 252 of 2023 in OS.No.1477of 2015, proceedings either in person or through an advocate on.**27-07-2023 at 10:30am** before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
DESHAMONI JAGAN T.SAIKUMAR, G.BHANUKUMAR
ADVOCATES
H.No.7-213/B, M.B.R.Nagar,
Ibrahimpatan, R.R.Dist.
Cell No.9849072118

IN THE COURT OF III SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS SECUNDERABAD
O.S.NO.52 OF 2020

Between
Jonalagada Dattatreyulu .....Petitioner/Plaintiff
AND
Arogyaswamy Rajendran@ A.Rajendran and aother .....Respondents/Defendants

To.
M.P.Sivanandu, S/o.M.Pochaiah, Aged 47 years, Occ: Real Estate Broker, R/o. Flat No. A-108, G.k.Royal Habitat, Balaji Nagar, Yapral Road Secunderabad.
.....Respondent No.2

Whereas the above Named plaintitiff has filed suit against you for Damages as such this Hon'ble Court was pleased post the Suit date on 04.08.2023 at 10:30 A.M. for your appearance

Therefore you are hereby requested to appear before the Hon'ble III Senior Civil Judge. Secunderabad at 10:30 A.M. on 04.08.2023 either in person or Through Counsel duly instructed, Otherwise the matter will be heard and decided set Exparte in your absence

//BY ORDER OF THE COURT//
M/s.L.N.Bhadriraju&Associate Advocates
H.No.6-4-426 Aditya Nilayam
Bholakpur,Krishna Nagar colny
Secunderbad-500080
Cell: 9246508884

IN THE COURT OF HON'BLE VI ADDL,DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT:KUKATPALLY
O.S.NO.83 OF 2020

Between :
Smt.Anitha@Suvarna and Others ...Plaintiff
AND
M/s.Charles Property Developers Private Ltd.,Rep by its Authoorized Signatory, B.S.S.Sandilya and another ...Defendants

SUMMONS TO DEFNDANT NO.1 AND 2

To,
1.Def.No.1
M/s.Charles Property Developers Private Ltd, Represented by its Authorized signa-tory, B.S.S.Sandilya S/o.B.Narayana Murthy, Aaged about 65 years, Occ:Buissenes, R/o.H.No.1-1-214/A, Chikkadpally, Hyderabad.
2.Def.No.2
B.S.S.Sandilya S/o.B.Narayana Murthy,Aged about 65 years, Occ:Business, R/o.H.No.1-1-214/A, Chikadpally, Hyderabad, Authorized sig-natory of M/s.Charles Property Developeres Private Ltd.

Pleace take notice that, the above said suit O.S.NO.83 of 2020 filed by the Plaintiffs against you Def.No.1 and Def.No.2. The Hon'ble Court was pleased to order substiute service on you, of your appearance on 2-8-2023 at 10:30 A.M. before Hon'ble VI Addl. District Judge Ranga Reddy District at Kukatpally either in Person or through an Advocate on 2-8-2023 at10:30A.M. failing which the matter will be heard and deter-mined in your absence.

//BY ORDER OF THE COURT//
S.BHOOMA GOUD
ADVOCATE
Counsel for Plaintiffs
Flat No.302, Ho.No. 2-2-647/77
G-10, Bagh Amberpet ,Hyderabad

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మిర్యాలగూడ
OS.No.113 OF 2022

మధ్య:
గౌరు శోభ .....వాది
మరియు
చిల్లంచెర్ల ప్రసాద్ .....ప్రతివాది
టూ,
చిల్లంచెర్ల ప్రసాద్ తండ్రి: చిల్లంచెర్ల లింగయ్య, వయస్సు:47 సంగరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం.తేజ-910, మైహోమ్ నవద్వీప అపార్టు మెంట్స్, సైబర్ టవర్స్ దగ్గర,మాదాపూర్, హైదరాబాద్.

మీ పై సదరు కోర్టులో సదరు వాది కాన్సెల్యేషన్ ఆఫ్ AGPA నెం.7220/2017, తేది:13.11.2017 కాన్సెల్యేషన్ ఆఫ్ సేల్ డీడ్ నెం.10026/2019, 10027/2019, తేది:26.09.2019 న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము మిర్యాలగూడలో రిజిస్ట్రేషన్ అయినటువంటి ఖాళీ స్థలము 999 చదరపు గజాలు మయూరి నగర్ ప్లాట్ నెం.10,11 సర్వే నెం.585 మింజూమ్లే, మిర్యాలగూడ పట్టణ శివారులోని దాని గురించి వేసిన దావాలో మీకు సమన్లు రిజిష్టర్ పోస్ట్, కోర్టు ద్వారా పంపిన తామీలు కాక వాపసు వచ్చుచున్నవి. సదరు కేసు వాయిదా తేది: 07.08.2023న కలదు.

ఆ తేదిన ఉదయం గం॥ 10.30 నిమిషాల లగాయతు స్వయంగా కాని న్యాయవాది ద్వారా కాని హాజరై జవాబు దాఖలు చేసుకోవలయును లేనిచో మీ పరక్షములో కేసు విచారించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
యం.కళ్యాణ్‌బాబు
అడ్వకేట్,సీతారాంపురం,
మిర్యాలగూడ.సెల్: 9247257099.
తేది:21.07.2023.

IN THE COURT OF II ADDL SENIOR CIVIL JUDGE :: MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT MALKAJGIRI
E.P.NO. 634 OF 2022

Between:
Smt. Saireddy Prasanna ...Decree Holder
And
M. Sathi Reddy and others ...Judgment Debtors

To
1.M. Sathi Reddy, S/o.M.Pochi Reddy, aged about 61 years, occ:Business, R/o:1-46, Venkateshwara Colony, Uppal, R.R.Dist.
2.Smt. M. Suvarna, W/o.M.Sathi Reddy, aged about 56 years, occ:Housewife, R/o:1-46, Venkateshwara Colony, Uppal, R.R.Dist.
3.Rampally Ramesh, S/o.Late Pandu, aged about 44 years, occ: Pvt. Employee, R/o:12-1-107, New Ajay Nagar Colony, Bandlaguda Village, Uppal Mandal, R.R.District.

Please take notice that the above said E.P. is filed by the Decree Holder herein against you seeking to deliver the actual, physical and vacant possession of the schedule property to the Decree Holder and the said matter stands posted on 26-07-2023 for your appearance. Please make it convenient to appear either in per-son or through duly instructed agent on the said date at 10.30 A.M. before the Hon'ble Court. If, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

// BY ORDER OF THE COURT //
S.SRINIVASA RAO
ADVOCATE
Plot No.238, Doyance Town Ship
Serilingampally,
Hyderabad-50019.
Cell: 9848080646

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM IV A.M.M. : MEDCHAL-MALKAJGIRI DICTRICT, UPPAL: AT : L.B. NAGAR
O.S.NO. 441 OF 2023

Between:-
Kommu Yodogiri & Others ...Plaintiffs
AND
The Tahsildar, Ghatkesar Mondal & Others ... Defendants

To,
All Concerned

Please take notice that the Plaintiffs here-in have filed the above suit for declaration, to declare them as the legal heirs of **Late Kommu Rajamma** before the Hon'ble Principal Junior Civil Judge. Medchal-Malkajgiri District. Uppal, At. L.B. Nagar for property of the deceased **SUIT SCHED-ULED PROPERTY-A** i.e., All that Western Part of House No.10-36, ademeasuring 87.33 Sq. Yds and having a plinth area of 500 Sft with ACC sheets. in Block No.10, situated at Ambedkar Nagar. Ghatkesar Village and Mandal, village Medchal-Malkajgiri District., and bounded by: **NORTH** : 10' wide common passage & House of A.Mallesh. **SOUTH**: Grampa-nchayat Road. **EAST**:H.No.10-36 of Middle Part. **WEST** : House of E.Bala Narsimha., **SUIT SCHEDULED PROPER-TY-B** i.e.. All that Middle Part of House No.10-36. admeasuring 87.33 Sq. Yds and having a plinth area of 350 Sft with ACC sheets. in Block No.10, situated at Ambedkar Nagar. Ghotkesar Village and Mandal medchal-Malkajgiri District and bounded by: **NORTH** : 10' wide common passage & House of A.Mallesh. **SOUTH** : Grampanchayat Road. **EAST** : H.No.10-36 of East Part. **WEST**: H.No.10-36 of West Part.. **SUIT SCHEDULED PROPER-TY-C** i.e., All that Eastern Part of House No.10- 36, admeasuring 87.33 Sq. Yds and having a plinth area of 350 Sft with ACC sheets. in Block No.10. situated at Ambedkar Nagar. Ghatkesar village and Mandal Medchal-Malkajgiri District., and bounded by: **NORTH**: 10' wide common passage & House of A.Mallesh, **SOUTH**: Grampanchayat Road,**EAST**: Gram pan-choyat Road. **WEST**: H.No.10-36 of Middle Part. Therefore. the General Public are hereby informed that if any person or persons have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on **18.08-2023 at 10.30 A.M** through counsel or in person failing which the matter decided

(BY ORDER OF THE COURT)
KOTA RAMCHANDRA REDDY
ADVOCATE
M/S. KOTA LAW ASSOCIATES
H.No.40-254/1/1, Raghavendra Nagar,
Moula-Ali, Hyderabad -40
Cell No:98493 25055.

IN THE COURT OF THE HON'BLE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT GODAVARIKHAN
O.S.NO. 86 OF 2017

Between;
Mekala Lingaiah, ...Plaintiff
And
Smt. Shaheena, ...Defendant

SUMMONS THROUGH PAPER PUBLICATION

To,
Smt. Shaheena W/o. Devarakonda Vishnu Prasad, Age: 35 years, Occ: House wife, R/o. H.No.3-10-95, Gokule Nagar, Ramanthapur, Hyderabad.

That the above plaintiff by name Mekala Lingaiah S/o Komuraiah has filed a suit against you for perpetual Injunction before the Hon'ble First Additional Junior Civil Judge, Godavarikhani and the same is posted on **14- 8-2023** for your appearance.

Therefore take notice and appear before the above court personally or through a pleader duly instructed on the same day along with your reply and con-cerned documents which you are relying. In default of your appearance, on the day before mentioned, the suit will be heard and determined in your absence.

Hence the notice.
By the order of the court.
Sd/-
CH.SAILAJA,
ADVOCATE, GODAVARIKHANI.
Cell: 9989904242

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CHIEF JUDGE AND SESION JUDGE, YADADRI-BUVANAGIRI DISTRICT, AT: BHONGIR
I.A.No. 231 OF 2023
IN
O.S.No. 08 OF 2018

Between:
Smt.DhathrakBharathamma&Another ...Petitioners/Plaintiffs
AND
Smt. Dhathrak Shoba & Others ...Respondent's /Defendants

To,
28.DVREstatesDevelopers and Construction, Situated at #444, Plot No. 405,Mohan Shraddha Complex, Main Road, Habsiguda, Hyderabad. Rep.by Mr.Mandhapalli Venkateshwara Rao, S/o .M. Pallapa Rao, Aged about 58 years, Occ: Business, R/o. H.No.148/F/1, Gouds Colony, New Maruthi Nagar, Kothapet, Saroormagar, R.R.District.
29.Saroj Bhandari, W/o.Prasan Chand Bhandari, Aged about 58 years, Occ: Housewife, R/o.H.No.258, StreetNo.5, Himayathnagar, Hyderabad.
30.Sumit Kothari (HUF) Rep.by its Karta Sri Sumit Kothari, S/o.Goutam Chand Kothari, Ageda bout 35 years, Occ: Business R/o.FlatNo.603, Sri Raghavendra Pearl Palace, Gunfoundry, Hyderabad.
.. Respondent No. 28, 29 & 30

Please take notice,that my clients namely Smt. Dhathrak Bharathamma & Another had filed an Interlocutory Application under order IX Rule 9 R/w section 151 of C.P.C,praying the Hon'ble Court set aside the dismissal order dated. 04.04.2023 and now the said Application was posted on 04-08-2023 for your appearance and counter if any. Pleaseappear in person or through your Advocate before the above-mentioned Hon'ble Court on 04-08-2023 at 10:30 A.M. failing whichthematter wouldbedecidedbadonitsmerits andin your absence.

(By order of the Hon'ble Court)
S.KESHAVA RAO,
Advocate
H.No. 6-R3-007, Plot No.1,GroundFloor,
Maharaja Colony, Sikh Village,
Secunderabad, Hyderabad – 500003.
9912113366.

IN THE COURT OF THE HON'BLE IIIrd ADDITIONAL CHIEF JUDGE : CITY CIVIL COURT AT HYDERABAD
M.V. O.P No. 2076 of 2018

BETWEEN:-
M. Sharada and 2 others .....Petitioners
And
GHMC and others .....Respondents

To,
R-3. V. Ramesh S/o Late Swamy Aged about 25 years, Occ: MCH Driver R/o H. No. 13-3-506/329, MCH Colony, Jiyaguda, Hyderabad & N/o Karramanukunta Thanda, Chinchold (V), Farook Nagar, Mahaboobnagar District T.S

PUBLIC NOTICE

Whereas 1. M.Sharada W/o Late M. Sadanandam, Aged about 45 years, Occ: Household Maid (2) M. Swarnalatha D/o Late M. Sadanandam, Aged about 32 years, Occ: Student, and (3) M. Nagaraju S/o Late M. Sadanandam Aged about 29 years, Occ: Daily wage at Beauty Saloon, have filed the above case against the Municipal Corporation of Hyderabad and V. Ramesh claiming compensation under Section 166 of the Motor Vehicle Act 1988 and Rules 475/1B of A.P M.V.Rule 1989 R/w Section 140 C of A.P.M.V. Act 1988 making you as Respondent No.3. By order of the Hon'ble III Additional Chief Judge City Civil Court at Hyderabad dated 03-07-2023 you are hereby directed to represent before the Court on **03-08-2023 at 10.30 a.m.** Kindly note that in the event of your non-appearance on the said date of hear-ing, the matter will be proceeded ex-parte and necessary orders will be passed accordingly.

(BY ORDER OF THE HON'BLE III ADDI-TIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD)
Keerthi Prabhakar,
(Advocate)
Flat No.404 Pasham Sathaiah
Apartments, H. No. 1-2-57 to 61,
Domalguda, Hyderabad 500 029 T.S
Phone : 9948044399

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి మంత్రి హరీశ్‌రావుని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు యువ నాయకులు నాగేష్‌గౌడ్, మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితరెడ్డి సీనియర్ నాయకులు జనార్దన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఆరోగ్య పరిమితి రూ.5 లక్షల పెంపు పట్ల హర్షం

మంత్రి హరీశ్‌ను కలిసి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-అంబర్‌పేట

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా తెలంగాణ ఆరోగ్య పరిమితిని ఐదు లక్షలకు పెంచడం పట్ల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు పులిజాల గేల్వయ్య, కే మధుసూదన్‌రెడ్డి, తదితరులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి అభినందనలు తెలిపారు. ఆయనకు పూలబుకే ఇచ్చి ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు డిజిటల్ కార్డులు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



వైద్య విద్యార్థుల బోధనలో త్రీడీ టెక్నాలజీ

- వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళరెడ్డి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఉస్మానియా వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు నూతన టెక్నాలజీ త్రీడీ ద్వారా బోధనల అందిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి తెలిపారు. ఆమె గురు వారం కళాశాలలో త్రిబుల్ ఐటీ వారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన త్రీడీ టెక్నాలజీని త్రిబుల్ ఐటీ డైరెక్టర్ నారాయణన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీతో వైద్య విద్యార్థులకు బోధనను అందించాలని ఉద్దేశంతో ఉస్మానియా కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు అనాటమీ డిపార్టుమెంట్ ద్వారా ప్రారంభించినట్టు తెలిపారు. ఈ విధానం వల్ల విద్యార్థులకు చదువుపై మరింత ఆసక్తి ఏర్పడుతుందని అన్నారు. ప్రొఫెసర్ జయంతి శివ స్వామి మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ భారత్ ప్రభుత్వం వారి సహకారంతో ఈ ప్రాజెక్టు నిర్వహి స్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయ, అనటమే హెచ్ఓడీ డాక్టర్ జానకి, ప్రొఫెసర్లు సుమలత, పద్మావతి, డాక్టర్ నివేదిత డాక్టర్ సంధ్య డాక్టర్ మారియా డాక్టర్ పరిమళ, పీజీ వైద్య విద్యార్థులు ఎంపీ హెచ్ఈఓ వేణుగోపాల్ గౌడ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుల గణనలో జనగణన చేపట్టాలనే నిర్ణయం హర్షనీయం



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య
- జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేతో భేటీ

నవతెలంగాణ-అడిక్‌మెట్

బెంగళూరులో 26 పార్టీ నేతలు నిర్వహించిన భారత జాతీయ ప్రజాస్వామ్య సమ్మిళిత కూటమిలో జనగణన చేపట్టాలనే నిర్ణయం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. గురు వారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను తన కార్యాలయంలో కలిసి చర్చించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని, 50శాతం రాజకీయ రిజర్వేషన్‌ల కోసం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పంచాయతీరాజ్ సంస్థలో రాజ్యాంగ భద్రత కల్పించాలి అని కోరారు. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించలన్నారు.ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలన్నారు. సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బీపీ యాక్టును తీసుకురా వాలన్నారు. బీసీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ , నందగోపాల్, రాజ్ కుమార్, బాషయ్య తదితరులు పాల్గొన్నారు

బీసీల సభ నిర్ణయం రాజ్యాధికారానికి తొలి సూచకం

- ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-అడిక్ మెట్

బీసీల భారీ బహిరంగ సభ నిర్ణయం బీసీల రాజ్యాధికారానికి తొలి సూచకమేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్య నారాయణ అన్నారు. బీఆర్ఎస్ బీసీ ప్రజాప్రతినిధుల సమావేశం నిర్ణయంపై విద్యానగర్ బీసీ భవన్‌లో ఎర్ర సత్యనారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పదాన్ని ఉచ్చరించడానికి కూడా ఇష్టపడని ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ఆయనే బీసీల బహిరంగ సమావేశానికి ప్రోత్సహించే స్థితి రావడానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘమే కారణమని ఆయన పేర్కొన్నారు. ఇది రాబోయే బీసీ రాజ్యాధికారానికి తొలి సూచకమని హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బీసీల సమావేశంలో బీసీల ప్రధాన డిమాండ్ అయిన బీసీ ముఖ్యమంత్రి అసెంబ్లీ ఎన్నికల్లో 60 టికెట్లకై ఉద్యమించాలని నిర్వాహకులకు సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తీసిన బీసీల జన, కుల గణనాను ప్రకటించి సాధికారిత తీసుకురావడానికి ఈ సమావేశాన్ని వినియోగించుకోవాలన్నారు. బీసీల ప్రధాన న్యాయమైన డిమాండ్లను ప్రతిపాదించాలని అన్నారు. ఈ సమావేశంలో నిరుద్యోజేసీ చైర్మన్ నీల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జీలపల్లి అంజి, నాగుల శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.



'కస్టమర్ల ఆదరణను పొందేందుకు కొత్త ఆవిష్కరణలు'

- బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ దేబదత్తాచంద్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా తమ కస్టమర్లు, ఇతర ముఖ్య వాటాదారుల విశ్వాసం ఆదరణను పొందేందుకు కొత్త ఆవిష్కరణలు నిరంతరం ఆవిష్కృతం అవుతాయని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజింగ్ డైరెక్టర్ దేబదత్తాచంద్ తెలిపారు. గురువారం హైదరాబాద్ జోన్‌లో బ్యాంక్ఆఫ్ రోడా 116వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బ్యాంక్ ఆఫ్ బరోడా నేడు దేశంలో 2వ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా స్థిర పడిందన్నారు. బ్యాంకు 17 దేశాలలో నెట్‌వర్క్‌తో బలమైన అంతర్జాతీయ ఉనికిని కలిగి ఉందన్నారు. 115 సంవత్సరాలుగా సాధించిన విజయాలు, మైలురాళ్లను ప్రతిబింబిస్తూ బ్యాంకింగ్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌జోన్ జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ రితేష్ కుమార్ బృందంతో కలిసి సికింద్రాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబిలిటీస్‌ని సందర్శించారు. అనంతరం బరోడా ఇన్‌సోసియేటివ్ సర్వీస్ కింద పిల్లలకు సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెట్ వర్క్ డిజీఎం బ్యాంక్ అఫ్ బరోడా హైదరాబాద్ జోన్ ఎంవిఎస్.సుధాకర్, డిప్యూటీ జోనల్ మేనేజర్ కె.సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌లో పార్టీలో చేరుతున్నారని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పడకంటి బ్రహ్మచారి అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్షంలో గోల్నాక లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ చేరారు. పడకండి బ్రహ్మచారి మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ ప్రజలతోమమేకమై చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,లవంగు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

9 ఏండ్లయినా పే స్కేల్ ప్రకటించరా?

తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం



నవతెలంగాణ-బంజారా హిల్స్...

రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలకు పూర్తయిన ఇంతవరకు తమ సమస్యలను పరిష్కరించలేదని తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం తెలిపింది. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దాదాపు 583 మంది సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం కళాకారులు హాజరై మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా 24 వేల 514 వేతనంతోనే జీవిస్తున్న తమకు పే స్కేల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు తెలిపారు. 33 జిల్లాల కళాకారులకు తోడ్పాటు అందించి మా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని విన్నవించారు. కొమురెల్లి వెంకన్న, దుడవల్లి శ్యామ్, మదావత్ సంజీవ్ కుమార్,సతీష్, సత్యనారాయణ రాజమౌళి,నిర్మల,అర్చన,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వార్డు కార్యాలయం పరిశీలన

డిప్యూటీ కమిషనర్ డి.బాలయ్య



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హిందీ నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని జాంబాగ్ వార్డు కార్యాలయాన్ని గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్ -14 డిప్యూటీ కమిషనర్ డి బాలయ్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు కార్యాలయంనకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.సతీష్ కుమార్ ను ఆయన అడిగి తెలుసుకున్నారు. జాంబగ్ వార్డు కార్యాలయంలో 10 విభాగాలకు చెందిన అధికారులు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. వాటర్‌వర్క్ అధికారి నాగరాజు, ఇంజనీరింగ్ ఏఈ సీహెచ్ భవాని, యూసీడీ అధికారి సమ్మయ్య. పారిశుద్ధ్యం ఎస్ఎఫ్ ఏ సత్యనారాయణ. ఎంటమాలజీ అధికారి దిలీప్. ఆపరేటర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు రహదారులు జలదిగ్బంధం

- నిండిన చెరువు..రోడ్లపైకి మురుగు నీరు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు అధికారులు పలు సూచనలు
- గంటలు తరబడి ట్రాఫిక్ లోనే వాహనాలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాష్ట్రంలో గత 24 గంటలు నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు కంటోన్మెంట్ బోర్డు పరిధిలో 6వ వార్డులో రామన్నచెరువులు వర్షపు నీడితో నిండాయి. ప్రధాన రహదారులు, రోడ్లన్నీ జలమయం కాగా రామన్నగుంట చెరువు దిగువ ప్రాంతాలైన సీతారాంపూరి కాలనీతో పాటు శ్రీనివాస కాలనీలు వర్షపునీటితో నిండిపోయింది. బోర్డు సీఈవో మధుకర్ నాయక్ సిబ్బందితో కలిసి పలు ప్రాంతాల్లో సందర్శించి రోడ్డుపై నిలిచిన నీళ్లను తొలగించి, రాములకుంట చెరువులో గుర్రపు డెక్కలు తొలగించే ప్రయత్నం చేశారు. కొద్దిపాటి వర్షానికి రామన్న కొండల నీరు సీతారాంపూరి, శ్రీనివాస కాలనీతో పలు కాల నీలు నీటితో నిండిపోతున్నాయని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు ప్రకటనలు చేస్తున్నారు. కానీ సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానిక కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అవసరం ఉంటేనే బయటికి రండి

-కార్పొరేటర్ విజయ రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఒక రెండు రోజులుగా ఏకతాటిగా కురుస్తున్న వర్షానికి రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రోడ్లు, రహదారులపై ఉన్న గుంతలన్నీ నీటితో నిండిపోయి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఈ సందర్భంగా ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ అవసరం ఉంటే తప్ప బయటకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలువురు బీజేపీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరనగర్ డివిజన్ అధ్యక్షులు బి.రమ్య శ్రీనివాస్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్, ఆనంద్,భీమ్ రావుతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సహాయక చర్యల్లో కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. గురువారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో గత రెండు మూడు రోజులుగా వర్షం కురుస్తుండడంతో క్షేత్రస్థాయిలో డివిజన్‌లో పర్యటించారు. వరద నీటి కాలువని ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్‌ను పరిశీలించి, సంబంధిత సిబ్బంది చేత పటేల్‌నగర్‌లో వరద, నీటి కాలువలో ఉన్న చెత్తని సిబ్బంది చేత తొలగించారు. బాపునగర్ ఓవైసీనగర్‌లో వర్షపు నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు వర్షాల వల్ల ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే తన దృష్టికి తీసు కురావాలని, 24 గంటలు డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సంబంధిత సిబ్బంది వర్షాలు తగ్గేవరకు డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక బస్తీ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడకంటి బ్రహ్మచారి, మాజీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్-నవతెలంగాణ

రాష్ట్రం గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయం అయ్యాయి. బ్లీహిల్స్ నియోజకవర్గంలో శ్రీకృష్ణనగర్ బీబ్లాక్, సిబ్లాక్‌లో, కాలనీలోనీ ప్రధాన రోడ్లపై వరదనీరు పారుతూ కాలనీల్లోకి చేరింది. కృష్ణానగర్ లోతట్టు ప్రాంతం నీటితో నిండిపోయింది.కృష్ణానగర్‌లోని స్థానికులు నాయకులపై, అధికారులపై ఆగ్రహం వెలిపుచ్చుతున్నారు. ఇండ్ల ముందు ఉన్న మోటార్ సైకిల్‌లు అనేకసార్లు కొట్టుకొని పోయాయని, ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతుందని ఇప్పటికైనా నాయకులు స్పందించి శాశ్వత పరిష్కారం ఆలోచించాలని స్థానిక కాలనీ నివాసులు కోరుతున్నారు.



నవతెలంగాణ-బంజారాహిల్స్

రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కాలనీ ప్రధాన రహదారులన్నీ చిన్న కాలువలను తలపి స్తున్నాయి. ఖైరతాబాద్ నియోజకవర్గం లోని నూతన సెక్రటేరి యట్ నుంచి మొదలు పెడితే నెక్లెస్‌రోడ్,ఖైరతాబాద్ ప్రధానసిగ్నల్ రైల్వే గేట్ లకిడికపూల్ సోమాజిగూడ రాజ్ భవన్ పంజా గుట్ట ప్రధాన సర్కిల్ వద్ద అత్యంత భారీ వరద నీరు రహ దారిపై ప్రవహిస్తుందన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ కృష్ణనగర్ ఎత్తైన ప్రాంతం నుండి లోతైన ప్రాంతానికి భారీగా నీరు ప్రవహి ంచడం ఏ ప్రాంతంలో గతంలో వాహన దారుడు కొట్టుకుపోయిన సంఘటన చోటుచేసు కుంది. వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని సింగారకుంట బస్తీకాలువలోనే ఉంది. ఉదయనగర్ అంబేద్కర్‌బస్తీ,బంజారాహిల్స్‌రోడ్ నెంబర్.1 ప్రేమ్ నగర్ కాలనీ, చింతల బస్తీ, బంజారా హిల్స్ డివిజన్‌లని ఎస్పీటీ నగర్ శ్రీరామ్‌నగర్ సోమాజిగూడ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారులన్నీ చిన్న కాలువలను తలపిస్తున్నాయి.వర్షపునీరు డ్రయినేజీలు పొంగాయి. కొన్ని చోట్ల కరెంటు స్తంభాలు,భారీవృక్షాలు నేలకొరిగాయ ని, పలుచోట్ల వాహనదారుల రాకపోక లకు ఇబ్బందులు ఏర్పడిన ట్లు తెలిపారు. నగర మేయర్ ప్రత్యేకంగా జీహెచ్ఎంసీ పరిధిలో ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ నెంబర్ లేదా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు 9000113667 సంప్ర దిం చాలని స్థానిక ప్రజాప్రతినిధులకు వార్డు కార్యాలయంలోని సిబ్బ ందిని అధికా రులను నిరంతరం పర్యవేక్షిస్తూ పనులన్నీ సరైన సమ యంలో జరిగే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అన్నపూర్ణ స్టూడి యో వద్ద భారీగా నీరు పరుగులు పెడుతుంది. పెద్ద కాలువ ప్రమా దానికి సూచిక బోర్డు లేదని ఏదైనా ప్రమాదం జరగకుండా చూడాలని స్థానిక కాలనీవాసులు కోరారు.





మణిపూర్ ఘటనలో నేరస్తులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మణిపూర్‌లోని కుకీ తెగల మహిళలపై అత్యంత పాశవికంగా లైంగి కదాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ పద్మ,కె.నాగలక్ష్మిలు కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మణిపూర్‌లోని డబుల్ ఇంజిన్ సర్కారులో మహిళల పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో ఈ ఘటనతో తెలుస్తోందని చెప్పారు. ఘటన జరిగి రెండు నెలలకు పైగా అయినా, పోలీసుల ముందే నేరం జరిగినా, నేరస్తులు స్పష్టంగా తెలుస్తున్నా పోలీసులు చర్యలు చేపట్టకుండా చేష్టలుడిగి కూర్చోవడం దేనికి నిదర్శనమని వారు ప్రశ్నించారు. హింసతో, మారణకాండతో, లైంగికదాడులతో అట్టుడుకుతున్న మణిపూర్‌పై ప్రధాని మౌనం వహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాని ఇప్పటికైనా మన్ కీ బాత్ లు కాక మణిపూర్ బాధితుల బాత్ వినాలని కోరారు. బేటీ బచావో అంటే ఇదేనా అనిప్రశ్నించారు.దేశంలో వైరి పక్షాలపై కక్ష తీర్చుకొనేందుకు మహిళలపై హింసకు తెగబడడం పరిపాటిగా మారిందని ఇటువంటి నీచమైన నేరాలకు పాల్పడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. మణిపూర్ ఘటనపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి నేరస్తులందరినీ కఠినంగా శిక్షించి మణిపూర్‌లో శాంతిభద్రతల ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణను నివారించడంలో మోడీ సర్కార్ విఫలం : ఓయూ విద్యార్థి సంఘాలు

ఓయూ :

మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణను నివారించడంతో మోడీ సర్కార్ విఫలమైందని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళా శాల ఆవరణలో గురువారం ఆయన చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, ఓయూ స్కాలర్స్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల నుండి మణిపూం మైతి, కూకి జాతుల మధ్యలో ఘర్షణ జరుగుతున్నదని ఆ ఘర్షణలను నిలువరించడంలో మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఫలమైందని ఆ ఘర్షణలను రాజకీయాల కోసం ఉపయోగించుకుంటుందని ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు అన్నారు. మణిపూర్ రాష్ట్రం ముఖ్యమంత్రి బీరన్ సింగ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే రాజీనామా చేసి కుకీజాతి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవి నాయక్, ఎఐఎస్ఎఫ్ కార్యదర్శి సత్య నెల్లి, ఫిలాసఫీ రీసెర్చ్ స్కాలర్ ఆజాద్, పీడీఎస్‌యూ(విజృంభన) కన్వీనర్ బొడ్డుపల్లి అఖిల్. తెలుగు రీసెర్చ్ స్కాలర్, యాదగిరి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రీసెర్చ్ స్కాలర్, మహేష్ ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు శ్రీను, అనంతశర్మ పవన్, కృష్ణ, రమ్య, నాగేశ్వరి ఎఐఎస్ఎఫ్ నాయకులు రాధాకృష్ణ నాయకులు రాధాకృష్ణ పాల్గొన్నారు.



వరద ముంపునకు గురైన బురుజు వీధి

నవ తెలంగాణ-అంబర్ పేట:



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులన్నీ నీటితో నిండిపోయాయి. ఈ వర్షానికి బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌లోని బుర్జుగల్లీలో గురువారం సాయంత్రం వరద నీరు మోకాలి లోతుకు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆ ప్రాంతంలోని వరదనీరు ఇండ్లలోకి వెళ్లడంతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ మేరకు సమా చారం అందుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోర శ్రీరాములు ముదిరాజ్ వెంటనే అక్కడికి చేరుకొని బస్తీలో చేరిన వర్షపు నీరు వరద నీటి కాలువల్లోకి మళ్లించేలా చర్యలు తీసుకున్నారు.

సీనియర్ జర్నలిస్ట్ కాళ్లకూరి పాండురంగారావు ఇక లేరు

నవతెలంగాణ-బంజారాహిల్స్



సీనియర్ జర్నలిస్ట్ కాళ్లకూరి పాండురంగారావు(80) గురువారం ఉదయం కన్నుమూశారు. వీరు గతంలో ఆంధ్ర జనత పత్రికకు సంపాదకుడిగా పనిచేశారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య పిల్లలు లేరు. వెటరన్ జర్నలిస్టు సభ్యులే ఇన్నాళ్ల ఆయన బాగోగులు చూసుకున్నట్లు, ఆయనను ఆర్థికంగా ఇన్నాళ్ల ఆదుకున్నరని తెలిపారు. ఆయన మరణం పట్ల సీనియర్ పలువురు జర్నలిస్టులు తమ సంతాపం తెలియజేశారు. వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జూబ్లీహిల్స్ మహాప్రసానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో అధ్యక్షుడు ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్), జిల్లా కార్యవర్గం హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని గురువారం ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు వారు పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కారుణ్య నియామకాలతో పాటు, కలెక్టరేట్ ప్రాంగణంలో టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీస్ ఏర్పాటుకు భవనం మంజూరు గురించి డాక్టర్ ముజీబ్ చర్చించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రెండు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని, అలాగే ఉద్యోగులందరూ శక్తిమేరకు పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురా వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, సహా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు వైదిక్ శస్త్ర, శంకర్, ముఖీమ్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

న్యాయవాదుల జేఏసీ నాయకులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి

తెలంగాణ హైకోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ అభినందన్ కుమార్ శావిలికి వినతి



నవతెలంగాణ-అడిక్‌మెట్

న్యాయవాదులను, న్యాయవ్యవస్థను కించపరిచేలా మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల జేఏసీ నాయకులు పులిగారి గోవర్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తెలంగాణ హైకోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ అభినందన్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. పులిగారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతవారం రేవంత్‌రెడ్డి గాం ధీ భవన్ ప్రెస్‌మీట్‌లో న్యాయవాదుల మనోభావాలు దెబ్బతినేలా "చెట్టు కింది ప్లీడరు, గుమస్తా, వాడు,వీడు అని" మాట్లాడడం న్యాయవాది వృత్తిని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నా రు.తన్నీరు శ్రీ రంగారావు ని ఉద్దేశించి కించపరిచేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లాలారామన్న,జక్కుల లక్ష్మణ్, అజయ్, శివరాజ్,పి.శివ కుమార్ దాస్, ఎన్.పాండయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు

శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

సీఐ లక్ష్మణ్ రాజ్



నవతెలంగాణ-అంబర్‌పేట

శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కాచిగూడ సీఐ లక్ష్మణరాజు అన్నారు. గురు వారం కాచిగూడకు చెందిన సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి ఆధ్వర్యంలో ఇటీవల బోనాల పండుగను ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తీసుకున్న జాగ్రత్తలకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డి రాంబాబు, బబ్లు సింగ్, అంటో, రాకేష్, శ్రీనివాస్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆమెను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ...

ఫంగస్‌కు దూరంగా..

సీజన్ ప్రభావం మొక్కలపై ఉంటుంది. దీనికి తోడు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే కళకళలాడే బాల్కనీ తోట కళా విహీనమవుతుంది. వేసవిలో నీరు లేకపోవడం కారణమైతే, ఈ సీజన్‌లో వాతావరణంలోని తేమతో పాటు కాస్త నీరెక్కువైనా లేదా వ్యాధులతో మొక్కలు చనిపోతుంటాయి. మరి అలాంటప్పుడు జాగ్రత్తలేం తీసుకోవాలో చూద్దాం.

• చినుకులు పడుతున్నవేళ మొక్కలకు వీలైనంత సహజ ఎరువులేయడం మంచిది. ఆవుపేడ, కడిగి ఆరబెట్టిన టీ పొడి, వంటింటి వ్యర్థాలు, తోటలో పేరుకుపోయిన ఆకులు, కొమ్మలతో చేసిన వర్మీ కంపోస్ట్ వంటివి మాత్రమే అందించాలి. వర్షాలు పడేటప్పుడు నత్తల వంటివి తొట్టెను అంటిపెట్టుకొని ఉంటుంటాయి. వీటిని తొలగించి దూరంగా పడేయడం మంచిది. లేదంటే మొక్కలకు వీటి వల్ల చీడలు పట్టే అవకాశాలుంటాయి. అలాగే వాన పాములను తోట మట్టిలో ఉండేలా చూడాలి. ఇవి మట్టిని గుల్ల చేసి మొక్కలకు కావాల్సిన పోషకాలు అందేలా చేయడంలో తోడ్పడతాయి.

• ఈ కాలంలో వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల మొక్కలకు నీటి అవసరం తక్కువ. ఇలాంటప్పుడు తుంపర్ల విధానం ద్వారా నీటిని అందిస్తే మేలు. ఒకవేళ మొక్క చుట్టూ ఉన్న మట్టి గట్టిపడితే... రెండుమూడు వారాలకొకసారి మొక్క



చుట్టూ ఉన్న మట్టిని తొలచి గుల్లగా చేస్తే వేర్లకు గాలి అంది ఆరోగ్యంగా ఎదుగుతాయి.

• తొట్టెలో నీరు బయటికి పోయేలా ఏర్పాటుండాలి. లేదంటే నీటిని అందించినప్పుడు, తొట్టెలోనే నిల్వ ఉండిపోతాయి. దీంతో ఎండ రానప్పుడు మొక్కలు వడలిపోయినట్టు కనిపిస్తాయి. క్రమేపీ మొక్క మొదట్లో తేమ ఎక్కువై, వేర్ల నుంచి కుళ్లిపోవడం ఆరంభమవుతుంది. ఇలా జరగకుండా కుండీలకున్న రంధ్రాలను అప్పుడప్పుడు స్క్రూ డ్రైవర్‌తో గుచ్చాలి. మూసుకుపోయిన మట్టి వదులై అదనపు నీరు వెంటనే బయటికొస్తుంది. అదనపు నీరు కిందకు కారకుండా తొట్టె అడుగు భాగాన ఉంచే ప్లేటును ఈ సీజన్‌లో తొలగించాలి. లేదంటే వర్షపు నీరు అందులో చేరి ఫంగస్ పెరిగి, మొక్కకు చేటు చేయొచ్చు.



గొప్ప విజయాలు చిన్నగా మొదలవుతాయి. అందరూ పోయే దారి వెంటపోవడంలో ప్రత్యేకం ఏదీ వుండదు. దారి చేసుకుని పోతేనే గుర్తింపు వుంటుంది. ఆ కనుక్కున్న దారి వెనుకవారికి మార్గదర్శకం అవుతుంది. ఇలాంటి కొటేషన్లు కేవలం చదివి ఊరుకోవడం కాదు. వాటిని నిజం చేసే శక్తి, కార్యదీక్షత, పట్టుదల, క్రమశిక్షణ కొందరు మహిళల్లో ఎక్కువ వుంటుంది. కానీ ఈ పురుషాధిక్య సమాజంలో నైపుణ్యం వున్నప్పటికీ ఎంత మంది మహిళలు తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతున్నారు? ఆకాశంలో సగ భాగం ఆడవారే అనే మాట వినడానికి చాలా బావుంటుంది. కానీ.. నిజంగా సగ భాగం వున్నారా? కనీసం పావు భాగమైనా వున్నారా? ఈ ప్రశ్నలకి సమాధానాలు తెలుసుకోవాలంటే

The Star in Me

గురించి తెలుసుకోవాలి. దాని గురించి తెలుసుకోవాలంటే ఉమ కాసోజి గురించి తెలుసుకోవాలి. వెలుగు చూపే కాంతిపుంజం తమలోనే వుందని, ఆ కాంతిని.. తమ స్వయం శక్తితో బయటకి వెలికితీయాలనీ ఒక స్టార్టప్ నెలకొల్పిన ఆమె పరిచయం నేటి మానవిలో...

నిరంజన్ కాసోజి, హేమలతకు ముగ్గురు సంతానం. ఉమ, శ్రీధర్, ఉష. తండ్రి ఇంజనీర్, బిల్డర్. హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిన ఉమ పదవ తరగతి వరకు ఆబిడ్స్‌లోని రోజ్రీ కాన్వెంట్ హైస్కూల్, ఇంటర్ మెహదీ పట్నంలోని సెయింట్ ఆన్స్ కాలేజీలో పూర్తి చేశారు. తర్వాత మెడిసెన్ పట్ల ఆకర్షితులయ్యారు. అయితే పూనే, మణిపాల్ కాలేజీలో సీట్ వచ్చింది. అక్కడి వరకు వెళ్ళడం ఇష్టం లేక నాంపల్లిలోని వనితా కాలేజ్‌లో బి.కాం చేశారు. తర్వాత ఎంబీఏ ప్రతిష్టాత్మకమైన ఐఐఎం యూనివర్సిటీలో చేరాలని గట్టి నిర్ణయం తీసుకున్నారు. పట్టుదలతో చదివి సీటు సంపాదించారు. విజయవంతంగా ఎంబీఏ పూర్తి చేశారు. అక్కడ పరిచయమైన తన బ్యాచ్ మేట్ రవి అప్పయ్యను వివాహం చేసుకున్నారు. రవి ప్రస్తుతం ఇన్ఫోసిస్‌లో జాబ్ చేస్తున్నారు.

అంతటితో ఆగిపోలేదు

ఎంబీఏ తర్వాత 2001లో హైదరాబాద్‌లోని ఓ సంస్థలో చేరారు. అక్కడ 2004 వరకూ చేసి ఇన్ఫోసిస్‌లో చేరారు. 2005లో వీరికి అఖిల్ జన్మించాడు. ఇద్దరూ ఉద్యోగస్తులే కావడంతో బిడ్డ ఆలనాపాలనా చూసుకోడానికి ఉమ తన తల్లి సహాయం తీసుకున్నారు. 2006లో మరో కంపెనీకి మారారు. ఇలా వివిధ కంపెనీల్లో అనేక బాధ్యతలు నిర్వహించారు. ఉమ ఎక్కడ పని చేసినా తనకి అప్పగించిన బాధ్యతను ఎంతో ఇష్టంగా చేసేవారు. అయితే ఇలా ఉద్యోగం చేసుకుంటూ అక్కడే ఆమె ఆగిపోవాలనుకోలేదు. తనకు ఎదురైన ఓ అనుభవంతో కార్పొరేట్ రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న ఓ సమస్యకు పరిష్కారం వెదకాలనుకున్నారు. ఈ ఆలోచనను తన స్నేహితురాలైన మాహువా ముఖర్జీతో పంచుకున్నారు.

వీరిద్దరి పయనమే "The Star in Me"గా రూపుదిద్దుకుంది.

అనేక సందేహాలు...

కొత్త స్టార్టప్‌లపై సహజంగా ఉండే అనుమానాలు, సందేహాలు ఉమ కుటుంబంలో, మిత్ర బృందంలో కూడా వచ్చాయి. చేసే మంచి ఉద్యోగం మానేసి భవిష్యత్తులో ఎలా సాగుతుందో తెలియని స్టార్టప్ ప్రారంభించట మేమిటనే ప్రశ్నలు మొదలయ్యాయి. కానీ భర్త రవి ఇచ్చిన ప్రోత్సాహంతో అడుగు ముందుకు వేసింది. దీనికి తోడు ఉమ పట్టుదల, చేపట్టిన కార్యం సాధించి తీరగలను అనే మొండి ధైర్యం ఆమెకు తోడయ్యాయి. ఈ స్టార్టప్‌కి పెట్టుబడి స్నేహితులిద్దరూ పదిహేనేండ్లుగా పొదుపు చేసుకున్న డబ్బును ఉపయోగించుకున్నారు. అయితే కుటుంబ సభ్యులు, స్నేహితులు కొందరు ఆర్థిక సహాయం చేస్తామని ముందుకు వచ్చినా కాదని నిరాకరించారు. భర్తల నుంచి కూడా ఆర్థిక సహాయం ఆశించకుండా తమ స్టార్టప్‌ను ప్రారంభించారు.

ది స్టార్ ఇన్ మి

ఓటమి భయంలో వుంటుంది. గెలుపు ప్రయత్నంలో వుంటుంది. ఆ ప్రయత్నం నమ్మకంలో వుంటుంది. దృఢ విశ్వాసమే గెలుపుకి మూలం. ఆ నమ్మకంతో 2018లో చేసిన ప్రయత్నమే 'ది స్టార్ ఇన్ మి'. ఉద్యోగాల వెతుకులాటలో, నేటి అవసరాలకి అనుగుణంగా మహిళలకి సరైన దిశానిర్దేశం చేయడమే ఈ సంస్థ లక్ష్యం. మొదట్లో మహిళల కోసం ఒక ప్లాట్ ఫామ్ వలే ఏర్పాటు చేసిన దీనిలో మన దేశం నుండి మాత్రమే కాకుండా బయట దేశాల నుంచి కూడా మహిళలు వచ్చి చేరేవారు. ప్రస్తుతం చాలా కంపెనీల్లో మహిళా ఉద్యోగులకి మేనేజ్మెంట్ స్కిల్స్‌లో ట్రైనింగ్ ఇస్తున్నారు. ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు The Star in Meని కలిసి అవసరమైన సేవలు పొందుతున్నారు. క్లయంట్స్ కూడా పెరిగారు



ఆ అనుభవం ఏంటి..?

ఒకసారి తాను చేసే ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా ఉమ, మాహువా కలిసి బెంగళూరులోని ఒక నాయకత్వ సదస్సుకి హాజరయారు. అక్కడ వీరు గమనించిన విషయం ఆ సదస్సుకి హాజరైన వారిలో మగవారు 70 మంది ఉంటే మహిళలు వీరిద్దరే. ఇది వారిలో ఓ రకమైన అలజడి కలిగించింది. కాలేజీలు, యూనివర్సిటీల నుండి ప్రతి ఏటా చాలా మందే అమ్మాయిలు కార్పొరేట్ ఉద్యోగాల్లో చేరుతున్నారు. కానీ పురుషులు మాత్రమే త్వర త్వరగా కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకోగలుగతున్నారు. మహిళలు వెనకపడే వుంటున్నారు. సీనియారిటీ, పని అనుభవం వున్నా కూడా మహిళా ఉద్యో గులు ఎందుకు ఉన్నత స్థాయికి చేరుకోలేకపోతున్నారు? అనే ఆమె ప్రశ్నకి సమాధానం 'ది స్టార్ ఇన్ మి' అనే సంస్థ అంకురించింది. చేస్తున్న మంచి ఉద్యోగాలకి రాజీనామాలు చేసి స్నేహితులిద్దరూ ఈ కొత్త స్టార్టప్ మొదలుపెట్టారు.



కార్యదీక్షే కారణం

మొదలుపెట్టిన రెండేండ్లకే యుఎస్‌లోని ఒక పెద్ద కంపెనీ నుండి ఫండ్స్ రైజ్ చేసుకోగలిగారు. ఇండియాలోని ప్రతిష్టాత్మకమైన ISB D-Labs కూడా ఈ సంస్థలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. 15 దేశాల నుంచి 90 మందిని బెస్ట్ లీడర్‌షిప్ నిపుణులని ఈ సంస్థకు అనుసంధానం చేసుకుని వారి ద్వారా క్లయంట్లకి తర్ఫీదు ఇచ్చి, ఉద్యోగాల్లో ఉన్నత స్థాయికి చేరేందుకు దోహదపడుతున్నారు ఉమ. తమ సంస్థలో 15 మంది ఉద్యోగులు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వర్క్ చేస్తున్నారు. సంస్థని నెలకొల్పిన అతి తక్కువ సమయంలోనే దేశంలో మొదటి పది స్థానాల్లో వున్న స్టార్టప్ కంపెనీలలో ఒకటిగా నిలబడింది వీరి సంస్థ. దీనికి కారణం ఉమ కాసోజి కార్యదీక్షత అనే చెప్పాలి. స్నేహితురాలు, పార్టనర్ మహువా తోడుతో ఎలాంటి సమస్యనైనా ఇట్టే పరిష్కరించుకుంటున్నారు. విధి నిర్వహణలో లోటుపాట్లు ఎదురైతే ఒకరికి ఒకరు ప్రోత్సహించుకుంటూ కలిసి ముందుకు సాగుతూ తమ సంస్థని ముందుకు నడిపిస్తున్నారు.



– కలవల గిరిజారాణి



కాంగ్రెస్‌లోకి గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత

(మొదటిపేజీ తరువాయి)

బండ్ల లక్ష్మీదేవి, సర్పంచులు పలువురు నేతలు చేరారు. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి మల్లికార్జున ఖర్గే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల కమిటీ చైర్మెన్‌గా రేవంత్

ఈ ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్ రెడ్డి చైర్మెన్‌గా ఎన్నికల కమిటీని కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల కమిటీ ప్రతిపాదనలను ఆమోదించారని గురువారం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిటీలో చెర్మెన్‌తో సహా మొత్తం 26 సభ్యులు, ముగ్గురు ఎక్స్ అఫిషియో సభ్యులను నియమించింది.

చర్య తీసుకోండి..లేకపోతే మేమే ఆ పనిచేస్తాం : సుప్రీం

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. ఇలాంటివి ఆమోదయోగ్యం కాదని చెప్పారు. నిందితులపై తీసుకున్న చర్యలేమిటో తెలియజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకుంటే తామే తగిన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. జాతి కలహాలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో హింసాకాండను ప్రేరేపించేందుకు మహిళలను సాధనాలుగా వాడుకోవడం ప్రజాస్వామ్య దేశంలో ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. సంఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నివేదికలను కోరుతూ దీనిపై ఈ నెల 28న విచారణ జరుపుతామని చెప్పారు. కాగా మణిపూర్ ఘటనను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా ఖండించింది. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మణిపూర్ డీజీపీని ఆదేశించింది.

రాష్ట్రాలతో సంబంధం లేదు

(మొదటిపేజీ తరువాయి)

నేరానికి పాల్పడినట్టు నిర్ధారించబడితే వారిపై చర్య తీసుకునేందుకు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రిఫరెన్స్ లేకుండా కూడా వారి పెన్షన్‌ను నిలిపివేయడానికి లేదా ఉపసంహరించుకోవడానికి ఇది అధికారం కల్పిస్తుంది. ఆలిండియా సర్వీసెస్ (డెత్-కమ్-రిటైర్మెంట్ బెనిఫిట్స్) సవరణ నియమాలు, 2023పై జులై 6 నోటిఫికేషన్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) 'తీవ్రమైన దుష్ప్రవర్తన'లో పేర్కొన్న ఏదైనా పత్రం లేదా సమాచారాన్ని బహిర్గతం చేయడం అని పేర్కొన్నది.

మణిపూర్‌పై చర్చించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

మల్లికార్జున ఖర్గే మరోసారి తన నోటీసులపై చర్చించాలని కోరారు. మణిపూర్ తగలబడిపోతోందని, మహిళలపై ఆకృత్యాలు జరుగుతున్నాయని, మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్నారని, ఇంత జరుగుతున్నా ప్రధాని మౌనంగా ఉన్నారని ధ్వజమెత్తారు. సభలో సమాధానం ఇవ్వకుండా సభ బయట ప్రధాని దీనిపై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడుతున్న సమయంలో ఆయన మైక్ కట్ చేయడంతో కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. దీంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

బాగున్నారా..!

సోనియాను పలకరించిన మోడీ

పార్లమెంటు సమావేశాల ప్రారంభం రోజు నేతలు ఒకరినొకరు పలుకరించుకోవడం సంప్రదాయం. దీని ప్రకారం మోడీ అనేక మంది నేతలను పలకరించారు. అదేవిధంగా సోనియా గాంధీ వద్దకు వెళ్లి, ఆమె ఆరోగ్యం గురించి అడిగారు. ఆమె తన ఆరోగ్యం బాగుందని బదులిచ్చారు. కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ, మణిపూర్ పరిస్థితి గురించి సభలో చర్చించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని తమ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ కోరారని చెప్పారు. ఆమె ఆరోగ్యం గురించి మోడీ అడిగి తెలుసుకున్నపుడు ఆమె ఆయన ముందు ఈ డిమాండ్ పెట్టారని తెలిపారు.

ప్రతిపక్షాల భేటీ

పార్లమెంట్ ఉభసభలు ప్రారంభం కావడానికి ముందు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ప్రతిపక్ష పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో 26 పార్టీల నేతలు పాల్గొన్నారు. పార్లమెంట్‌లో వ్యవహరించాల్సిన వ్యూహం గురించి చర్చించారు.

చర్చకు సిద్ధమే: పియూశ్ గోయల్

ప్రతిపక్షాల ఆందోళనపై రాజ్యసభలో సభాపక్ష నేత పియూశ్ గోయల్ మాట్లాడుతూ 'పార్లమెంట్‌ను నడపకూడదని ప్రతిపక్షాల వైఖరిని చూస్తే అర్థమవుతోంది. మణిపూర్ ఘటనలపై చర్చకు సిద్ధమని ప్రభుత్వం స్పష్టం చేసినా.. నిబంధనల ప్రకారం చర్చలు జరగనివ్వకుండా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు సభా కార్యకలాపాలను అడ్డుకున్నాయి' అని ఆరోపించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి లోక్‌సభలో మాట్లాడుతూ, సభా కార్యకలాపాలను శాంతియుతంగా నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

రాజ్యసభ ప్యానెల్‌లో సగం మంది మహిళలే

రాజ్యసభ ఉపాధ్యక్షుల ప్యానెల్‌ను ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ ప్రకటించారు. ఈ జాబితాలో 50 శాతం మంది మహిళలు ఉన్నారు. మొత్తం ఎనిమిది మంది ఉపాధ్యక్షుల్లో నలుగురు మహిళలు ఉన్నారు. బీజేపీ ఎంపీలు పిటి ఉష, ఎస్ ఫంగ్నోన్ కొన్యక్, ఎన్‌సీపీ ఎంపీ ఫౌజియా ఖాన్, బీజేడీ ఎంపీ సులత దేవి ఈ పదవులను పొందారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పండి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన దుస్థితి తలెత్తిందని వివరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని విమర్శించారు. సంక్లిష్టంగా మారుతున్న హింసాకాండను నియంత్రించలేదని తెలిపారు. రిజర్వేషన్ల సమస్యను సక్రమంగా పరిష్కరించకుండా వివాదాస్పదం చేసి ఘర్షణ వాతావరణం నెలకొల్పడానికి బీజేపీ, ఆ రాష్ట్ర ప్రభుత్వం కారణమయ్యాయని పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏమాత్రం తాత్సారం చేసినా ఈ పరిణామాల దుష్ప్రభావం మిగతా ఈశాన్య రాష్ట్రాలపై పడే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు.

ఈ దుర్మార్గానికి ప్రధానిదే బాధ్యత : ప్రజాపంథా

మణిపూర్ దుర్మార్గానికి ప్రధానమంత్రి మోడీదే బాధ్యత అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు. అక్కడ కుకీ గిరిజన మహిళలపై సామూహిక లైంగికదాడి జరిపి, వారిని నగ్నంగా ఊరేగించి, హత్య చేయడాన్ని ఆయన గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ కిరాతక, అనాగరికత చర్యకు బీజేపీ, ప్రధాన మంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అక్కడ మెజార్టీగా ఉన్న మెయితీ వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోడానికే బీజేపీ పథకం ప్రకారమే వంద రోజులుగా ఈ అల్లర్లకు పూనుకున్నదని విమర్శించారు. కిరాతకాలను చేస్తున్నదనీ, ఇది బీజేపీ ఫాసిస్టు ఎజెండాలో భాగమేనని తెలిపారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలనీ, నాగాలకు, కుకీ గిరిజనులకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. అల్లర్లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ రాజీనామా చేయాలనీ, ఈ ఘటనకు సంబంధించి అమిత్ షాపై విచారణ చేపట్టాలని తెలిపారు. అల్లర్ల బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని తెలిపారు.

మణిపూర్ భవన్‌ను ముట్టడించిన ఐద్వా

(మొదటిపేజీ తరువాయి)

మణిపూర్ భవన్‌కు చేరుకున్న కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ రాజీనామా చేయాలని, మణిపూర్‌లో మహిళలకు భద్రత లేదని ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే విమర్శించారు.. ఐద్వా ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి మైమూనా మొల్లాతో పాటుగా ప్రగతిశీల మహిళా సంఘటన్, నార్త్-ఈస్ట్ ఫోరమ్ ఫర్ ఇంటర్నేషనల్ సాలిడారిటీ, సెంటర్ ఫర్ స్ట్రగుల్ ఉమెన్ వంటి సంస్థల నాయకులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పెదవి విప్పిన ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)

మణిపూర్ హింసపై ఇన్ని రోజులుగా మౌనదీక్షలో గడిపిన ప్రధాని నరేంద్ర మోడీ ఎట్టకేలకు స్పందించారు. అయితే ఇప్పుడు కూడా ఆయన కేవలం మణిపూర్ ఘటన పైనే వ్యాఖ్యానించలేదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో నెలకొన్న పరిస్థితులను కూడా జత కలిపి ప్రస్తావించారు. వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల ఆయన మాట్లాడుతూ తన హృదయం బాధతో, ఆగ్రహంతో నిండిపోయిందని చెప్పారు. ఏ పౌర సమాజానికి అయినా ఇది సిగ్గుచేటైన ఘటన అని అన్నారు. నిందితులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాలలో శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. 'అది రాజస్థాన్ కావచ్చు...ఛత్తీస్‌గఢ్ లేదా మణిపూర్ కావచ్చు. నాయకులు రాజకీయాలకు అతీతంగా మహిళలు గౌరవించబడేలా చూసుకోవాలి' అని హితవు పలికారు. అయితే కాంగ్రెస్ పాలిత రాజస్థాన్, ఛత్తీస్ఘర్ రాష్ట్రాలలో మణిపూర్ లాంటి హింసాకాండ చోటుచేసుకోలేదన్న వాస్తవం ఇక్కడ గమనార్హం.

అసలేం జరిగిందంటే..

(మొదటిపేజీ తరువాయి)

స్పందించింది. కొంతమంది అల్లరి మూక 20, 40 ఏండ్ల వయసులో వున్న ఇద్దరు మహిళలను నగ్నంగా రోడ్డుపై నడిపించుకుంటూ సమీపంలోని పొలాల వద్దకు తీసుకెళ్లడం ఆ వీడియోలో కనిపిస్తోంది. వారిలో కొంతమంది ఆ ఇద్దరి శరీర భాగాలు అసభ్యంగా తడుముతూ బలవంతంగా నెట్టుకుంటూ తీసుకెళుతున్నారు. మే 4న ఈ ఘటన జరగగా, మే 18న దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులే తమను ఆ దుండగులకు అప్పగించారని మణిపూర్ బాధిత మహిళల్లో ఒకరు తెలిపారు. ఈ ఘటనలోని బాధితురాల్లో ఒకరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడారు. "మా గ్రామంపై దాడి చేసిన అల్లరి మూకతోనే పోలీసులు కూడా వున్నారు. మమ్మల్ని ఇంటికి సమీపం నుంచి తీసుకెళ్లిన పోలీసులు కొంత దూరం వెళ్లిన తర్వాత రోడ్డుపై ఆ అల్లరి మూక దగ్గర వదిలేసి వెళ్లిపోయారు. పోలీసులే మమ్మల్ని వారికి అప్పగించారు." అని చెప్పారు. తన ఇంటి నుండి ఫోన్‌లో ఆమె ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడారు. తామిద్దరిలో చిన్నదైన మహిళపై పట్టపగలే దారుణంగా సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారని మరో మహిళ తెలిపింది. కాంగ్‌పోక్పి జిల్లాలోని తమ గ్రామంపై దాడి జరగడంతో తామందరం ఆశ్రయం కోసం సమీపంలోని అడవుల్లోకి పారిపోయామని చెప్పారు. ఆ తర్వాత తమని తోబుల్ పోలీసులు కాపాడారని, పోలీసు స్టేషన్‌కు తీసుకువస్తుండగా, స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో అల్లరి మూక తమని అడ్డగించి, వారితోపాటూ లాక్కెళ్లారని, ఆ సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తంగా అయిదు మంది ఆ గ్రూపులో వున్నారని చెప్పారు. యువ మహిళ తండ్రి, సోదరుడిని కూడా వారు చంపేసినట్లు తెలిపారు. ఆ గ్రూపులో కొద్దిమందిని గుర్తు పట్టగలనని బాధిత మహిళ చెప్పారు. వారిలో ఒకరు తన సోదరుడి స్నేహితుడిగా తెలుసునని చెప్పారు. తమని ఇలా నడిపించుకుంటూ తీసుకెళ్లిన ఘటనకు సంబంధించి వీడియో వుందన్న విషయం కూడా తమకు తెలియదని బాధిత మహిళ తెలిపారు. తాజాగా ఈ వీడియో వైరల్ అవడంతో దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు రగులుతున్నాయి.

ఎఫ్ఐఆర్ నమోదు, ఇద్దరు అరెస్టు

ఈ ఘటనపై గురువారం దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు తలెత్తిన నేపథ్యంలో తక్షణమే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఘటన జరిగిన రెండు మాసాల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇద్దరిని అరెస్టు చేశారు. మిగిలిన వారిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు.

జలకళ..

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పడింది. నాలుగు అడుగుల మేర నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామానికి చెందిన చిన్న పెంటయ్యకు చెందిన 20 గొర్రెలు, మూడు మేకలు మృత్యువాత పడ్డాయి. నార్సింగిలో శిథిలావస్థకు చేరిన ఇండ్లను కూల్చివేశారు. వికారాబాద్ జిల్లాలో పలు మండలాల్లో పత్తి, మొక్కజొన్న తదితర పంటలతో పాటు కూరగాయల పంటలు నీటమునిగాయి. పరిగి సమీపంలో ఉన్న వాగు పొంగడంతో బ్రిడ్జి మీద నుంచి నీళ్లు ప్రవహించాయి. దాంతో పరిగి నుంచి వికారాబాద్‌కు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు రెండు గంటలసేపు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

పునరావాస కేంద్రాలకు ముంపు ప్రాంత ప్రజలు

ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. ఏటూరు నాగారం మండలం ఎలిశెట్టిపల్లి గోదావరి నది సమీపంలో ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరగవచ్చని ఆ గ్రామ ప్రజలను ఏటూరు నాగారంలోని ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లోని ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆయా మండలాల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను ఆదేశించారు. వెంకటాపురం మండలంలో జిన్నేవాగు గురువారం ఉద్రిక్తతంగా ప్రవహించడంతో ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చత్తీస్‌గఢ్‌లో కురిసిన భారీ వర్షాలకు బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పాటు గోదావరి ఉధృతికి టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపై భారీగా నీరు చేరి ఇరు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జనగామ జిల్లాలో 150 పైగా చెరువులు నిండాయి.

మూసీ వెంట పొలాలు మునక

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున నీరు వస్తుండటంతో మూసీ నది పొంగిపొర్లుతోంది. దాంతో మూసీని ఆనుకొని ఉన్న పంట పొలాలు మునిగిపోయాయి. ఆలేరు, కొలనుపాక గ్రామాల మధ్యలో వాగుపై నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.. సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. భద్రాద్రి జిల్లాలోని ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వర్రెలు పొంగి ప్రవహిస్తున్నాయి. పాల్వంచ మండలం సీతారామ పట్టణం గ్రామంలో అత్యధికంగా 37.3 మీమీ వర్షపాతం నమోదైంది. దుమ్ముగూడెం మండలంలో నారచీర ప్రదేశం, దుకాణ సముదాయాలు నీట మునిగాయి. సున్నంబట్టి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.

ఉధృతంగా గోదావరి

భారీ వర్షాలతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం వద్ద సాయంత్రం 5 గంటలకు గోదావరి నీటి మట్టం 43.30 అడుగులకు చేరింది. 94,64,412 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి అధికారులను జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో నీటి మట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో స్లూయిస్‌ల వద్ద మోటార్లు పనిచేయకపోవడంతో రామాలయం ఆవరణం జలమయమైంది. 24 గంటల కంట్రోల్ రూమ్‌లనూ ఏర్పాటుచేశారు.

త్రివేణి సంగమంలో వరద నీరు

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గోదావరి త్రివేణి సంగమంలో వరద ప్రవాహం పెరిగింది. ఎగువ భాగం నుంచి నీరు వచ్చి చేరడంతో త్రివేణి సంగమంలో నీటి కళ ఉట్టిపడుతోంది. గోదావరిలో చేపల వేటకు వెళ్ళకూడదని, జాలర్లు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అలాగే భక్తులు ఘాట్ల వద్దనే స్నానాలు చేయాలని తెలిపారు. ములుగు జిల్లా పేరూరు వద్ద గోదావరి నది 15.73 మీటర్ల ఎత్తు, రామన్నగూడెం వద్ద 14.170 మీటర్ల ఎత్తు ప్రవహిస్తూ మొదటి ప్రమాద హెచ్చరికకు దగ్గరగా ఉండటంతో లోతట్టు గ్రామాల ప్రజలందరినీ అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం వద్ద 9.980 మీటర్ల మేర నీటి మట్టం నమోదైంది. ఇది మరింత పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల

ములుగు జిల్లాలోని సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద నీరు చేయడంతో 59 గేట్లను ఎత్తివేశారు. అదేవిధంగా పాలెం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేయడంతో నాలుగు గేట్లు ఎత్తివేశారు. ఇప్పటికే మల్లూరు ప్రాజెక్టు పూర్తిగా నిండిపోగా, లక్నవరం, రామప్ప సరస్సుల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. భద్రాద్రి జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్ట్‌కు వరద చేరడంతో 24 గేట్లను పైకి ఎత్తి, 87933 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కిన్నెరసాని ప్రాజెక్ట్ గేట్లు రెండు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు.

స్తంభించిన బొగ్గు ఉత్పత్తి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. కాకతీయ ఖని ఓపెన్ కాస్ట్-2,3 గనుల్లో సుమారు 31,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దాంతో సుమారు రూ.15 కోట్లు నష్టం వాటిల్లింది.

నవచిత్రం



'హిరణ్య కశ్యప' ఫస్ట్‌లుక్

రానా, త్రివిక్రమ్ కాంబోలో
హిరణ్య కశ్యప

శాండియాగోలో జరుగుతున్న కామిక్ కాన్ ఈవెంట్ వేదికగా హీరో రానా దగ్గుబాటి తన కొత్త చిత్రం హిరణ్యకశ్యప'ని అనౌన్స్ చేశారు. తన సొంత నిర్మాణ సంస్థ స్పిరిట్ మీడియా పతాకంపై ఈ చిత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో రూపొందించ బోతున్నామని, ఇందులో రాక్షసరాజు హిరణ్యకశిపునిగా తాను టైటిల్ రోల్ పోషిస్తున్నానని తెలిపారు. అలాగే మాటల మాంత్రికుడు, అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ రచనలో ఈ చిత్రం తెరకెక్కుతుందని రానా అన్నారు.

ఈ ప్రాజెక్ట్ గురించి త్రివిక్రమ్ మాట్లాడుతూ, 'ఈ టైమ్‌లెస్ లెజెండ్స్ కథను ప్రేక్షకులతో పంచుకోవడం నాకు గౌరవంగా ఉంది. ఈ అద్భుతమైన కథనాన్ని రూపొందించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభ మైంది. ఈ ఎగ్జైట్‌మెంట్‌ని బిగ్ స్క్రీన్ పైకి తీసుకు రావడం కోసం మేం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం' అని చెప్పారు.

దేవుడు చూసుకుంటాడు: దర్శకుడు గుణశేఖర్

రానాతో 'హిరణ్యకశ్యప' చిత్రానికి గుణశేఖర్ దర్శకత్వం వహించాల్సి ఉంది. దీనికి కథ కూడా ఆయనే తయారు చేశారు. కారణాలు ఏవైనా ఇప్పుడు త్రివిక్రమ్ పేరు తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో, 'దేవుడిని ఇతివృత్తంగా చేసుకుని మీరు స్టోరీ తయారు చేసినప్పుడు.., ఆ దేవుడు మీ చిత్తశుద్ధిని గమనిస్తుంటాడని మరిచిపోవద్దు. అనైతిక చర్యలకు ఆ దేవుడు నైతిక మార్గాల ద్వారా సమాధానం ఇస్తాడని తెలుసుకోండి' అంటూ గుణశేఖర్ ట్వీట్ చేశారు.




నేహా శెట్టి, కిరణ్ అబ్బవరం

నీరు, నిప్పు నేపథ్యంలో సమ్మోహనుడా..

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'రూల్స్ రంజన్'.

అగ్ర నిర్మాత ఏ.ఎం.రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి రెండో పాట విడుదలైంది. 'సమ్మోహనుడా' లిరికల్ వీడియోని చిత్ర బృందం గురువారం ఉదయం విడుదల చేసింది. నాయకానాయికలపై చిత్రీకరించిన శృంగార గీతమిది. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. అలాగే ఒకరిపై ఒకరికి ఉన్న మోహాన్ని తెలియజేస్తూ నిప్పు, నీరు నేపథ్యంలో పాటను చిత్రీకరించిన తీరు ఆకట్టుకుంటోంది. అమ్రిష్ గణేష్ స్వరపరిచిన సంగీతం ఓ కొత్త లోకంలోకి తీసుకెళ్లేలా అద్భుతంగా ఉంది. ఈ పాట విడుదల సందర్భంగా దర్శకుడు రత్నం కృష్ణ మాట్లాడుతూ, 'హైదరాబాద్‌లో వేసిన నాలుగు ప్రత్యేక సెట్స్‌లో ఈ పాటను చిత్రీకరించాం. పాటలో ముంబై, రష్యాకి చెందిన డ్యాన్సర్స్ కనిపిస్తారు. శిరీష్ అనే కొత్త కొరియోగ్రాఫర్ ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రంలోని ఐదు పాటలకూ ఆయనే నృత్య దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. శ్రేయ ఘోషల్ ఆలపించిన ఈ పాటకి నేను, రాంబాబు గోసాల కలిసి సాహిత్యం అందించాం' అని అన్నారు.



యూనిక్ కథతో పేక మేడలు

యువ నటుడు రాకేష్ వర్రే తన స్వీయ నిర్మాణంలో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ పతాకంపై హీరోగా చేసిన చిత్రం 'ఎవ్వరికీ చెప్పొద్దు'. తాజాగా ఆయన తన సొంత బ్యానర్‌పై 'పేకమేడలు' అనే నూతన చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

'నా పేరు శివ', 'అందగారం' వంటి హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్, నూతన నటి అనూష కృష్ణను తెలుగు తెరకి హీరో హీరోయిన్లుగా, నీలగిరి మామిళ్ళ అనే నూతన దర్శకుడితో పాటు 50 మంది నూతన నటీనటులు, ఎంతో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులను పరిచయం చేస్తున్నారు. 'పేకమేడలు' చిత్ర పోస్టర్, మోషన్ పోస్టర్‌ని చిత్రబృందం బుధవారం రిలీజ్ చేసింది. యూనీక్ స్టోరీలైన్‌తో పూర్తిస్థాయి ఎంటర్‌టైనర్‌గా రూపొందించిన ఈ చిత్రాన్ని ఆగస్టులో రిలీజ్‌కి సన్నాహాలు చేస్తున్నారు.



వినోద్ కిషన్

మనసుల్ని కదిలించే కథ

సాయికుమార్, ఆదిత్యా ఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి. దీపాలి రాజ్‌పుత్ కీలక పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'నాతో నేను'. శాంతి కుమార్ తూర్లపాటి (జబర్దస్త్ ఫేం) దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మించారు. నేడు (శుక్రవారం) గ్రాండ్‌గా విడుదల కానుందీ చిత్రం. ఈ సందర్భంగా మంగళవారం ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకగా వైభవంగా జరిగింది.



సాయికుమార్ మాట్లాడుతూ, 'మనసును కదిలించే కథతో సినిమా రూపొందించారు. పాటలు, మాటలు అన్ని చక్కగా కుదిరాయి. నిర్మాత తన శక్తి దాటి ఖర్చు చేశారు. అవుట్‌పుట్ బాగా వచ్చింది' అని తెలిపారు. "జబర్దస్త్ కమెడీయన్‌గా ప్రేక్షకుల ఆదరణ పొందాను. కమెడీయన్‌గా ఉన్న నేను దర్శకత్వం వహించే వరకూ వచ్చానంటే నా నిర్మాతలే కారణం. అందరి సహకారంతో సినిమా బాగా వచ్చింది' అని దర్శకుడు శాంతికుమార్ చెప్పారు. 'చక్కని కథకు అన్ని సమపాళ్లతో కుదరడంతో మా వరకూ ఇది పెద్ద సినిమాగా నిలిచింది' అని నిర్మాత ప్రశాంత్ టంగుటూరి చెప్పారు.

అయినా.. రిస్క్ చేశా

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్‌కేఎన్ నిర్మించిన చిత్రం 'బేబీ'. ఈ చిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ముఖ్య పాత్రధారులుగా నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది.



సాయి రాజేష్

ఈ సందర్భంగా దర్శకుడు సాయి రాజేష్ మీడియాతో మాట్లాడుతూ, 'సేలం జిల్లాలో ఇద్దరబ్బాయిలు కలిసి ఓ అమ్మాయి మీద క్రూరంగా దాడి చేసిన ఫోటోలు చూశాను. అసలు ఆ అమ్మాయికి ఏం జరిగి ఉంటుందని ఆమె పాయింట్ ఆఫ్ వ్యూలో ఆలోచించడం మొదలు పెట్టినప్పుడు ఈ బేబీ కథ పుట్టింది. ఈ సినిమా నా మనసుకు నచ్చింది. నా నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు సేఫ్ అవుతారని నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమా ఫ్లాప్ అవుతుందనే భయం కూడా ఉండేది. దీంతో నా కెరీర్ నాశనం అవుతుందని తెలిసినప్పటికీ రిస్క్ చేశాను. దర్శకుడు సుకుమార్ సినిమా చూసి ప్రశంసిస్తుంటే.. నాకు మాటలు రాలేదు' అని తెలిపారు.

ఆటలు

రోహిత్, జైస్వాల్ జోరు

- ఓపెనర్ల అజేయ అర్ధ శతకాలు
- భారత్ తొలి ఇన్నింగ్స్ 121/0

భారత్, విండీస్ రెండో టెస్టు తొలి రోజు



భారత్, విండీస్ చారిత్రక వందో టెస్టులో టీమ్ ఇండియా ఓపెనర్లు మెరుపు వేగంతో వంద పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. యశస్వి జైస్వాల్ (52 బ్యాటింగ్), రోహిత్ శర్మ (63 బ్యాటింగ్) ధనాధన్ షోతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 121/0తో అదిరే ఆరంభం దక్కించుకుంది. యువ బ్యాటర్ యశస్వి, కెప్టెన్ రోహిత్ ఓపెనింగ్ జోడీ వరుసగా రెండో ఇన్నింగ్స్‌లో 100కు పైగా పరుగుల భాగస్వామ్యంతో అదరగొట్టారు.

నవతెలంగాణ-పోర్ట్ ఆఫ్ స్పెయిన్



వెస్టిండీస్‌తో వందో టెస్టు పోరు సందర్భంగా కరీబియన్ దిగ్గజం బ్రియాన్ లారా నుంచి జ్ఞాపిక అందుకుంటున్న భారత కెప్టెన్ రోహిత్ శర్మ. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాలు సైతం భారత్‌తో వందకు పైగా టెస్టులు ఆడాయి.

కెప్టెన్ రోహిత్ శర్మ (63 బ్యాటింగ్, 102 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు), యశస్వి జైస్వాల్ (52 బ్యాటింగ్, 56 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీలతో కదం తొక్కుతున్నారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్ ఇండియాకు ఓపెనర్లు అజేయంగా 121 పరుగుల భాగస్వామ్యం అందించారు. వెస్టిండీస్ బౌలర్లు వికెట్ వేటలో పలుమార్లు ఆకట్టుకున్నప్పటికీ.. భారత ఓపెనర్ల దూకుడుతో తేలిపోయారు. తొలి సెషన్లో 26 ఓవర్లలో 4.65 రన్‌రేట్‌తో పరుగులు పిండుకున్న రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ భారత్ భారీ స్కోరుకు గట్టి పునాది వేశారు.

అదే దూకుడు :

యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ వరుసగా రెండో టెస్టులో సత్తా చాటుతున్నాడు. డొమినికా టెస్టులో అరంగేట్రం చేసిన యశస్వి జైస్వాల్ తొలి టెస్టులో భారీ శతకం బాదిన సంగతి తెలిసిందే. రెండో టెస్టులోనూ యశస్వి జైస్వాల్ అదే దూకుడుతో కదం తొక్కాడు. ఓ దశలో 100కు పైగా స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు సాధించాడు. ఎనిమిది ఫోర్లు, ఓ సిక్సర్‌తో 49 బంతుల్లోనే కెరీర్ రెండో 50 ప్లస్ ఇన్నింగ్స్ నమోదు చేశాడు. యశస్వి జైస్వాల్ విండీస్ పేసర్లను అలవోకగా ఎదుర్కొన్నాడు. యువ బ్యాటర్‌ను కరీబియన్లు పేస్ పిచ్‌పై సైతం ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోయారు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్ కొనసాగించాడు. యశస్వితో పోల్చితే కాస్త నెమ్మదిగా ఆడిన రోహిత్ శర్మ.. వరుసగా రెండో టెస్టులో ఓపెనింగ్ వికెట్‌కు అజేయంగా శతక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో రెచ్చిపోయిన రోహిత్ శర్మ 74 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. ఓపెనర్ల దూకుడుతో 10.4 ఓవర్లలో 50 పరుగులు సాధించిన భారత్.. 20.5 ఓవర్లలోనే వంద పరుగుల మార్క్ చేరుకుంది. తొలి రోజు లంచ్ విరామ సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 121/0తో పటిష్ట స్థితిలో నిలిచింది.

క్వీన్స్‌పార్క్ సహజసిద్ధంగా పేస్‌కు స్వర్గధామం. అందుకే టాస్ నెగ్గిన వెస్టిండీస్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. కానీ, ఆతిథ్య కరీబియన్లు ఆశించిన స్థాయిలో పిచ్ నుంచి పేస్‌కు సహకారం లభించలేదు. కీమర్ రోచ్, అల్జారీ జోసెఫ్, షానన్ గాబ్రియల్‌లు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. జోమెల్ వారికన్, జేసన్ హోల్డర్ మాత్రమే కాస్త పొదుపుగా బౌలింగ్ చేశారు. విండీస్ పేసర్లు కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు సంధించినా.. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ దూకుడుతో కరీబియన్లకు కష్టాలు తప్పలేదు. భారత ఓపెనర్ల మెరుపులతో తొలుత ఫీల్డింగ్ ఎంచుకున్న నిర్ణయంపై విండీస్ కెప్టెన్ అప్పుడే విమర్శలు ఎదుర్కొంటున్నాడు!.

స్కోరు వివరాలు :

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ 52, రోహిత్ శర్మ బ్యాటింగ్ 63, ఎక్స్‌ట్రాలు : 06, **మొత్తం : (26 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 121.**

బౌలింగ్ : కీమర్ రోచ్ 6-1-34-0, అల్జారీ జోసెఫ్ 6-0-30-0, షానన్ గాబ్రియల్ 4-0-24-0, జోమెల్ వారికన్ 5-1-17-0, జేసన్ హోల్డర్ 5-1-12-0.

క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ

- చైనా జోడీపై అలవోక విజయం
- ప్రణయ్, ప్రియాన్షు పరాజయం

కొరియా ఓపెన్ బ్యాడ్మింటన్



యోషు (దక్షిణ కొరియా) : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్, ఆసియా చాంపియన్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి కొరియా ఓపెన్ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ ప్రీ క్వార్టర్స్‌లో చైనా జోడీ హీ జీ టింగ్, జో హో డాంగ్‌లపై 21-17, 21-15తో వరుస గేముల్లో అలవోక విజయం సాధించారు. 43 నిమిషాల డబుల్స్ పోరులో భారత జోడీకి ఎదురేలేదు. మూడో సీడ్ సాత్విక్, చిరాగ్‌లకు తొలి గేమ్‌లో 13-13 వరకు గట్టి పోటీ ఎదురైంది. కానీ ఆ తర్వాత ఆసియా చాంపియన్స్ అసలు ఆట ఆడారు. చైనా షట్లర్లపై ఆధిపత్యం చూపిస్తూ ఆధిక్యంలోకి దూసుకెళ్లారు. 21-17తో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. ఇక రెండో గేమ్‌లో సాత్విక్, చిరాగ్ జోడీకి ప్రతిఘటన ఎదురు కాలేదు. విరామ సమయానికి 11-6తో ముందంజలో నిలిచిన సాత్విక్, చిరాగ్‌లు.. ద్వితీయార్థంలోనూ రెచ్చిపోయారు. 21-15తో మరింత ఆధిక్యంతో రెండో గేమ్‌ను, క్వార్టర్స్ బెర్త్‌ను దక్కించుకున్నారు. నేడు జరిగే క్వార్టర్‌ఫైనల్లో ఐదో సీడ్ జపాన్ జోడీతో సాత్విక్, చిరాగ్ పోటీపడనున్నారు.



పురుషుల సింగిల్స్‌లో భారత షట్లర్ల పోరాటానికి తెరపడింది. సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ 15-21, 21-19, 18-21తో హాంకాంగ్ షట్లర్ లీ చేతిలో పరాజయం పాలయ్యాడు. 66 నిమిషాల పాటు సాగిన మూడు గేముల మ్యాచ్‌లో ప్రణయ్ పోరాడి ఓడాడు. యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ సైతం 14-21, 21-19, 17-21తో మూడు గేముల పోరులో జపాన్ షట్లర్ కొడాయ్ నరోకకు తలొంచాడు. మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జోడీ 11-21, 4-21తో 33 నిమిషాల్లోనే కొరియా జోడీ చేతిలో ఓటమి చెందింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కి రెడ్డి, రోహన్ కపూర్ జంట 15-21, 12-21తో చైనా జోడీ ఫెంగ్, పింగ్‌ల చేతిలో పరాజయం పాలైంది.

జూనియర్లకు అన్షు మద్దతు

- ఆసియా క్రీడల రెజ్లింగ్ ట్రయల్స్





న్యూఢిల్లీ : భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) నిరంతర వివాదంలో పడింది. ఆసియా క్రీడలకు భారత జట్లను ఎంపిక చేసేందుకు నిర్వహించనున్న జాతీయ ట్రయల్స్ నుంచి అగ్రశ్రేణి రెజ్లర్లు బజరంగ్ పూనియా, వినేశ్ ఫోగట్‌లకు మినహాయింపు ఇవ్వటంపై ఆ విభాగాల్లో పోటీపడుతున్న జూనియర్ రెజ్లర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ వివాదంలో జూనియర్ రెజ్లర్లకు అన్షు మాలిక్ మద్దతుగా నిలిచింది. 'ఓ అథ్లెట్‌గా అతిపెద్ద లక్ష్యం భారత్‌కు ఒలింపిక్స్, ఆసియా క్రీడల్లో ప్రాతినిధ్యం వహించి పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయటం. ఆ హక్కును కాలరాస్తే అప్పుడేం చేయాలి? అని అన్షుమాలిక్ ట్వీట్ చేసింది. సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించాలనే జూనియర్ రెజ్లర్ల డిమాండ్ సమంజసం. అది వారి హక్కు. జూనియర్ రెజ్లర్లకు నా మద్దతు ఉంటుందని అన్షు మాలిక్ తెలిపింది. ఇదిలా ఉండగా, భారత రెజ్లింగ్ సమాఖ్య అడ్‌హాక్ కమిటీ... బజరంగ్, వినేశ్‌లకు సెలక్షన్ ట్రయల్స్ నుంచి మినహాయింపు ఇవ్వటంపై నిరసిస్తూ జూనియర్ రెజ్లర్లు, కుటుం సభ్యులు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు పి.టి ఉషను కలిసేందుకు ప్రయత్నిస్తున్నారు. సెలక్షన్ ట్రయల్స్‌లో వివక్ష పూరిత నిర్ణయాలు తక్షణమే ఉపసంహరించుకోవాలని కోచ్ వికాస్ భరద్వాజ్ అన్నారు.



మధ్యప్రదేశ్‌కు స్వర్ణం

14వ మాన్‌సూన్ రెగట్టా పోటీలు

హైదరాబాద్ : ఎడతెరపి లేని వర్షం, హుస్సేన్‌సాగర్‌లోకి నిరంతర వరద నడుమ 14వ మాన్‌సూన్ రెగట్టా పోటీలు మూడో రోజు సైతం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. రెగట్టా జట్టు విభాగంలో 30 రేసులు జరుగగా.. వర్షంలోనూ సెయిలర్లు రెట్టించిన ఉత్సాహంతో పోటీపడ్డారు. పసిడి పతక రేసులో ఎఎస్ఎస్ భోపాల్, నేవీ బాయ్ స్పోర్ట్స్ కంపెనీ (ఎన్‌బిఎస్‌సీ) గోవా పోటీపడగా.. మధ్యప్రదేశ్ స్వర్ణం సొంతం చేసుకుంది. ఎన్‌బిఎస్‌సీ గోవా రజత పతకంతో సరిపెట్టుకుంది. ఇక కాంస్య పతకం కోసం జరిగిన రేసులో తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ (టిఎస్ఏ) నిరాశపరిచింది. త్రిష సెయిలింగ్ క్లబ్ (మైసూర్) కాంస్య పతకం సొంతం చేసుకుంది. నాలుగేండ్ల విరామం అనంతరం సెయిలింగ్‌లో టీమ్ రేస్ నిర్వహించటం గమనార్హం. 14వ మాన్‌సూన్ రెగట్టా పోటీలు ఆదివారం ముగియనున్నాయి.

జాక్ క్రాలీ భారీ శతకం

- నాల్గో టెస్టులో ఆధిక్యంలో ఇంగ్లాండ్



మాంచెస్టర్ : ఇంగ్లాండ్ ఓపెనర్ జాక్ క్రాలీ (185 బ్యాటింగ్) భారీ శతకంతో చెలరేగాడు. మోయిన్ అలీ (54, 82 బంతుల్లో 7 ఫోర్లు), జో రూట్ (69 బ్యాటింగ్) సైతం అర్ధ సెంచరీలతో కదం తొక్కటంతో నాల్గో టెస్టులో ఆతిథ్య ఇంగ్లాండ్ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. ఆస్ట్రేలియాను తొలి ఇన్నింగ్స్‌లో 317 పరుగులకే కుప్పకూల్చిన ఇంగ్లాండ్.. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు దిశగా సాగుతోంది. బజ్‌బాల్ దూకుడుతో ఇంగ్లాండ్ బ్యాటర్లు చెలరేగటంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు సుమారు 6 రన్‌రేట్‌తో పరుగులు పిండుకుంది. జాక్ క్రాలీ, మోయిన్ అలీ, జో రూట్ మెరుపులతో రెండు సెషన్ల వ్యవధిలోనే ఇంగ్లాండ్ 300 పైచిలుకు పరుగులు సాధించింది. 55 ఓవర్లలో 323/2 పరుగులు చేసిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో ముందంజ వేసింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కారుణ్య నియామకాల కోసం 1,266 పోస్టుల అప్‌గ్రేడ్

- ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కారుణ్య నియామకాల కోసం వివిధ శాఖల్లో ఉన్న1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విధుల్లో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కారుణ్య నియామకాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 1,266 దరఖాస్తులు వచ్చాయి. వీరికి పోస్టింగ్ ఇచ్చేందుకు వీలుగా ప్రస్తుతమున్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను సూపర్ న్యూమరరీ కింద జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల వారీగా జాబితాను విడుదల చేసింది. ఈ పోస్టులను భర్తీ చేసే అధికారాన్ని ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించింది.

కుల గణనలో జనగణన చేపట్టాలి

- ఆ నిర్ణయం పై బీసీ సంఘాల హర్షం
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేని కలిసిన బీసీ నేతలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బెంగళూరులో 26 పార్టీ నేతలు నిర్వహించిన భారత జాతీయ ప్రజాస్వామ్య సమ్మిళిత కూటమి సమావేశంలో తీసుకున్న జనగణన చేపట్టాలనే నిర్ణయంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం నాడిక్కడ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేని బీసీ సంఘం నేతలు కలిశారు. పార్లమెంటులో బీసీ బిల్లు కోసం, బీసీల వివిధ డిమాండ్లపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఖర్గేని కలిసిన వారిలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘ కన్వీనర్ గుజ్జ కృష్ణ, అధికార ప్రతినిధి, ఢిల్లీ ఇన్‌చార్జి కర్రి వేణుమాధవ్, నందగోపాల్, రాజ్ కుమార్, బాషయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల కమిటీ చైర్మెన్‌గా రేవంత్ రెడ్డి

- ప్రకటించిన ఏఐసీసీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఈ ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్ రెడ్డి చైర్మెన్‌గా ఎన్నికల కమిటీని కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల కమిటీ ప్రతిపాదనలను ఆమోదించారని గురువారం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిటీలో చెర్మెన్‌తో సహా మొత్తం 26 సభ్యులు, ముగ్గురు ఎక్స్ అఫిషియో సభ్యులను నియమించింది.

చే గువేరా చెల్లెలు సెలియా గువేరా కన్నుమూత3

బ్యూనస్ ఎయిర్: అర్జెంటీనా మార్క్సిస్ట్ విప్లవకారుడు 'చే గువేరా' చెల్లెలు సెలియా గువేరా డి లా సెర్నా (93) బుధవారం అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో కన్నుమూశారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ అమెరికన్ ఆర్ట్ అండ్ ఈస్తటిక్ రీసెర్చ్ 'మారియో జె బుస్చియాజో', ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ యూనివర్సిటీ బ్యూనస్ ఎయిర్స్ సెలియా మరణాన్ని ధ్రువీకరించాయి. ఈ సందర్భంగా 'మా ఇనిస్టిట్యూట్‌కి ప్రిన్సిపల్, ఇన్వెస్టిగేటర్, అనేక రీసెర్చ్ ప్రాజెక్టుల డైరెక్టర్, ఆర్కిటెక్ట్, డెవలపింగ్ కంట్రీస్ స్పెషలిస్ట్ సెలియా గువేరా మరణాన్ని ప్రకటిస్తున్నందుకు మేము చింతిస్తున్నాము' అని ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ సోషల్‌మీడియా ద్వారా తెలియజేసింది. ముఖ్యంగా అనేక పరిశోధన ప్రాజెక్టులకు సెలియా డైరెక్టర్‌గా పనిచేశారని యూనివర్సిటీ గుర్తుచేసుకుంది. జిబిఎ (గ్రేటర్ బ్యూనస్ ఎయిర్స్) నార్త్ కారిడార్‌లో ఆమె అనేక శాస్త్రీయ సమావేశాల్లో పాల్గొన్నారని యూనివర్సిటీ పేర్కొంది. కాగా, బొలివియా మాజీ అధ్యక్షుడు ఈవో మోరేల్స్ సెలియా గువేరా మతికి తన సంతాపాన్ని తెలియజేశారు. సెలియా గువేరా కుటుంబానికి, లాటిన్ అమెరికన్ సోదరీ సోదరీమణులకు, ముఖ్యంగా అర్జెంటీనీయన్లకు, క్యూబన్లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు మోరెల్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అలాగే లెఫ్ట్ అండ్ వర్కర్స్ ఫ్రంట్-యూనిటీకి అర్జెంటీనా డిప్యూటీగా ఉన్న వనినా బియాసి సెలియా మతికి తన సంతాపాన్ని తెలిపారు. 'విద్యారంగానికి అంకితమైన మహిళ, ఎల్లప్పుడూ ఉద్యమకారులవైపు నిలబడుతుంది' అని వనినా తన ట్వీట్‌లో పేర్కొన్నారు. సెలియా 1929వ సంవత్సరంలో జన్మించారు. చేగువేరా కన్నా ఏడాదిన్నర చిన్నది.

గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఇద్దరు పోలీసుల సహా 9మంది మతి

నవతెలంగాణ-అహ్మదాబాద్: గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అహ్మదాబాద్‌లోని సరేజ్-గాంధీనగర్ జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ఇస్కాన్ పైవంతెన వద్ద జరిగిన కారు ఈ ప్రమాదంలో ఇద్దరు పోలీసులతోపాటు తొమ్మిది మంది మతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శంషాబాద్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అరెస్ట్

- రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

నవతెలంగాణ-శంషాబాద్



బాటసింగారంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సందర్శనకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చిన కిషన్‌రెడ్డి.. అక్కడి నుంచే నేరుగా బాటసింగారం వెళ్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు.. కిషన్‌గూడ టోల్‌గేట్ వద్ద ఆయనతోపాటు ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఇతర ముఖ్య నేతలను రాచకొండ సీపీ చౌహన్, శంషాబాద్ డీసీపీ కె.నారాయణరెడ్డి, పి.రామచంద్రారెడ్డి ఆడ్డుకున్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేయడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా, కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చింతల రామచంద్రారెడ్డి, తదితర రాష్ట్ర ముఖ్యనేతలను బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. స్థానిక నేతలను నందిగామ, కొత్తూరు పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి, రఘునందన్‌రావు మాట్లాడుతూ.. తమను అక్రమంగా నిర్బంధించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్ల సందర్శనకు వెళ్తే అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.

పరిశ్రమల రంగంలో తెలంగాణ నెంబర్ వన్

- 47 బిలియన్ కోట్ల పెట్టుబడులు... 30 లక్షల ఉద్యోగాలు
- ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా భిక్షపతి బాధ్యతల స్వీకరణ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పారదర్శక విధానాల వల్ల గత తొమ్మిదేండ్ల కాలంలో రాష్ట్రానికి 47 బిలియన్ కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, దానితో 30 లక్షల మంది యువతకు ఉద్యోగాలు లభించాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన మఠం భిక్షపతి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో కవిత గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తే ఫలితాలు ఎలా ఉంటాయనే దానికి భిక్షపతి నిదర్శనమని తెలిపారు. గ్రామ స్థాయిలో కార్యకర్తగా పనిచేసిన ఆయన్ను గుర్తించి సీఎం కేసీఆర్ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవి ఇవ్వడం సామాన్యమైన విషయం కాదని స్పష్టం చేశారు.వచ్చే ఎన్నికల్లో ఆంథోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించడానికి భిక్షపతి చేయూత, పదవి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిశ్రమల రంగంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి ఎదిగిందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రయివేటు రంగంలో కూడా లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తున్నదని వివరించారు. పరిశ్రమల శాఖలోని ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కూడా ముఖ్యమైనదని స్పష్టం చేశారు. ఉత్పత్తులను ఎగుమతులు చేసుకోడానికి పారిశ్రామికవేత్తలకు ఈ కార్పొరేషన్ వెన్నుదన్నుగా పనిచేస్తుందని చెప్పారు. కరోనా కన్నా ముందు రూ. 30 కోట్ల ఆదాయం ఉన్న కార్పొరేషన్ ప్రస్తుతం రూ. 130 కోట్ల లాభాల్లో ఉందని చెప్పారు. ఈ మొత్తం రూ. 1500 కోట్లకు చేరుకుంటుందనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌పై యుద్ధం మొదలైంది

- దమ్ముంటే 50 లక్షల ఇండ్లు కట్టాలి
- తొమ్మిదేండ్లలో ఒక్క రేషన్ కార్డూ ఇవ్వలేదు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



బీఆర్ఎస్‌పై యుద్ధం మొదలైందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మొదలుపెట్టిన యుద్ధానికి తాము సిద్ధమేనన్నారు. రెండు పడక గదుల ఇండ్ల పరిశీలనకు గురువారం శంషాబాద్ నుంచి బాటసింగారం బయలుదేరిన కిషన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. ఆపై అదుపులోకి తీసుకుని నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విడిచిపెట్టారు. అక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న కేంద్ర మంత్రిని పోలీసులు అడ్డుకోవడం, అరెస్టు చేయడం 75 ఏండ్ల భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారన్నారు. నేరస్తులు, ఉగ్రవాదులతో మాదిరిగా పోలీసులు తన పట్ల ప్రవర్తించారని విమర్శించారు. కేంద్ర మంత్రి హోదాలో రాష్ట్రంలోని రెండు పడక గదుల ఇండ్ల గురించి తెలుసుకునే హక్కు లేదా? అని ప్రశ్నించారు. దీనిపై పార్లమెంటు స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. కేసీఆర్ తొత్తుల్లాగా కాకుండా ప్రజాసేవకుల్లా పోలీసులు వ్యవహరించాలని సూచించారు. కేంద్రమంత్రి కాన్వాయ్‌కు డీసీఎంను అడ్డంపెట్టి ఆపేంత అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం జైలులో గదులు రెడీ చేసుకోవాలని హెచ్చరించారు. కేసీఆర్‌కు దమ్ముంటే తెలంగాణలో 50 లక్షల ఇండ్లు కట్టాలని సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వాటా తెచ్చే బాధ్యత తనదేనన్నారు. బీఆర్ఎస్‌ను గద్దెదించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఖరీదైన ఇండ్లు కట్టుకోవడానికి, విమానాలు కొనడానికి కేసీఆర్‌కు డబ్బులుంటాయిగానీ పేదలకు ఇండ్లు కట్టిచ్చేందుకు ఉండవా? అని ప్రశ్నించారు. పేదల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అరకొరగా కట్టిన ఇండ్లు కూడా తొమ్మిదేండ్లుగా ఎవ్వరికీ ఇవ్వ లేదన్నారు. ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేని, చేతకాని ప్రభుత్వం ఇదంటూ విమర్శించారు. కేసీఆర్ అభద్రతాభావంతో ఉన్నారు కాబట్టే బీజేపీ నేతలను అరెస్ట్ చేశారన్నారు. తమ రాజకీయ జీవితమే పోరాటాలతో ప్రారంభమైందనీ, ఎన్నో సార్లు జైలుకు వెళ్లామని చెప్పారు.

ఆర్టీసిలో ఎన్నికల నిర్వహణకు ఆర్నెల్ల గడువు కోరడం సరైందికాదు

- ఈయూ నేత రాజిరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీలో ఎన్నికలను నిర్వహించేందుకు ఆర్నెల్ల గడువు కావాలని కోరడం సరైందికాదని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఆర్టీసీలో ప్రతిఏటా జులై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలు స్లాక్ సీజన్‌గా ఉంటుందనీ, వర్షాలు పడటం వల్ల ప్రజలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉంటారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 18 నుంచి ఆగస్టు 18 వరకు ముహూర్తాలు కూడా లేవని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆగస్టు లోపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణి, ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు చిత్తుగా ఓడిపోతాయనీ, ఆ ప్రభావంతో వచ్చే సాధారణ ఎన్నికల్లో పార్టీకి నష్టం కలుగుతుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. టీఎంయూ నాదంటే, నాదంటూ థామస్‌రెడ్డి, అశ్వత్థామరెడ్డి కొట్టుకుంటున్నాయని విమర్శించారు. రెండు వర్గాల కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందనీ, ఆ యూనియన్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోవడంతో కూడా ఎన్నికలకు ఈ ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని పేర్కొన్నారు.

పవన్ కళ్యాణ్ యువతను మోసగించొద్దు

- తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసినంత మాత్రాన ఏమీ కాదు : సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పవన్ కళ్యాణ్ సంధాన కర్తగా వ్యవహరించొద్దని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసినంత మాత్రాన ఏమీ కాదని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనపై కె.నారాయణ గురువారం స్పందించారు. పవన్ కళ్యాణ్ చేగువేరా బొమ్మలతో కూడిన దుస్తులు ధరించేవారని, ఆయన లైబ్రరీలో కూడా వామపక్ష పుస్తకాలు ఉండేవని అన్నారు. ఆయన, మేము గతంలో దగ్గరయ్యామని పేర్కొన్నారు. వైసీపీని ఓడించాలని పవన్ తిరుగుతున్నారని, బీజేపీ, టీడీపీతో కలిసి వైసీపీని ఓడించాలని అనుకుంటున్నారని అన్నారు. అయితే ప్యాకేజీని పాచిపోయిన లడ్డుతో పోల్చిన పవన్, ఇప్పుడు ఇలా చేయడం ఏంటనీ ప్రశ్నించారు. బీజేపీతో కలుస్తానని చంద్రబాబు ఎక్కడా చెప్పలేదని, టీడీపీతో బీజేపీ కలుస్తుందో లేదో తెలియదని అన్నారు. పవన్ కళ్యాణ్‌ని యువత నమ్ముతుందని, వారికి అన్యాయం చేయొద్దని అన్నారు. విభజన హామీలు అమలు చేయడం లేదని, రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఏపీ మాత్రమేనని అన్నారు. ప్రత్యేక హెూదా పోయింది, ప్యాకేజీ లేదని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్ముతున్నారని, స్టీల్ ప్లాంట్ దొంగ చేతికి ఇచ్చినా రూ.3 లక్షల కోట్లు వస్తాయని, కానీ కేవలం రూ.30 వేల కోట్లకే ఆదానికి ఇచ్చేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఇది అడిగితే జగన్ జైలుకు వెళ్తారని పేర్కొన్నారు.

మణిపూర్ మండిపోతోందని, ఇవన్నీ ఎన్డీఏ చేస్తున్న కుట్రలని విమర్శించారు. గిరిజనులకు, గిరిజనేతరలకు గొడవలు పెట్టారని విమర్శించారు. కార్పొరేట్ వ్యవస్థలకు భూములు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. 55 వేల ఎకరాల భూమిని ఆదానికి ఇచ్చారని, మైతి, కుకి తెగలకు మధ్య కొట్లాట పెట్టారని విమర్శించారు. ప్రధాని మోడీ పార్లమెంట్ లోపల చెప్పాల్సిన అంశాన్ని బయట చెప్పుతున్నారని దుయ్యబట్టారు. సేవ్ మణిపూర్ పేరిట 26న దేశ వ్యాప్తంగా మణిపూర్‌కి మద్దతుగా ఆందోళన చేపడుతున్నామని అన్నారు.

రైతు బంధును పూర్తిస్థాయిలో ఎప్పుడిస్తారు?

- సీఎం కేసీఆర్‌కు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిందనీ, రైతు బంధును పూర్తిస్థాయిలో ఎప్పుడిస్తారని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఈమేరకు గురువారం సీఎంకు ఆయన లేఖ రాశారు. 'మాటలు కోటలు దాటుతాయి. పనులు గేటు కూడా దాటవు. అనే రీతిలో రైతు బంధు జమ చేస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. రైతు బంధు మాత్రం పూర్తి స్థాయిలో అందటంలేదని పేర్కొన్నారు. ఇంకా లక్షల మంది అన్నదాతలు ఆ నగదు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. బ్యాంకు అకౌంట్‌లో డబ్బులు ఎప్పుడు పడతాయి? మెసేజ్ వచ్చి సెల్‌ఫోన్ ఎప్పుడు మోగుతుందా? అని వారు ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెూల్డ్‌లో పెట్టిన అకౌంట్స్‌ను తిరిగి ప్రారంభించి రైతులకు నగదు అందేలా చూడాలని కోరారు. మిగిలిన రైతులకు కూడా రైతు బంధు వెంటనే జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే, రైతులతో కలిసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

111 జీవోపై కాంగ్రెస్ పోరాట కమిటీ కన్వీనర్ సంగిశెట్టి జగదీష్, సభ్యులుగా లుబ్నా, లిఖిత

రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన జీవో 111పై క్షేత్రస్థాయి పరిశీలన చేసేందుకు కాంగ్రెస్ పోరాట కమిటీని ఏర్పాటు చేసింది. కన్వీనర్‌గా సంగిశెట్టి జగదీష్, సభ్యులుగా లుబ్నా, లిఖితను నియమించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోదండరెడ్డి ప్రకటించారు.జీవో 111పై అన్ని వర్గాల ప్రజలను కలిసి పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు. జంట జలాశయాల పరిరక్షణ, చెరువుల రక్షణ, అక్కడి రైతుల ప్రయోజనాలను కాపాడేలా నివేదిక రూపొందించనున్నట్టు తెలిపారు. 111 జీవో పరిధిలో 84 గ్రామాలు ఉన్నాయనీ, ఆ జీవో ఎత్తేసేటప్పుడు ప్రభుత్వం అక్కడి గ్రామాల రైతులను పట్టించుకోలేదని కోదండరెడ్డి విమర్శించారు. 111 జీవో పరిధిలో మెజార్టీ భూమి బీఆర్ఎస్ నేతల కబ్జాలో ఉందని ఆరోపించారు.

త్వరలో బీసీ గర్జన కర్నాటక సీఎం సిద్దరామయ్య హాజరు వీహెచ్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో త్వరలో 'బీసీ గర్జన' నిర్వహించనున్నట్టు మాజీ ఎంపీ వి హనుమంతరావు చెప్పారు. ఈ సభకు కర్నాటక సీఎం సిద్దరామయ్య హాజరు కానున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీయే బీసీలకు న్యాయం చేసిందన్నారు.

బీసీ జనగణన చేసే దమ్ముందా? : రియాజ్

రాష్ట్రంలో బీసీ జనగణన చేపట్టే దమ్ము బీఆర్ఎస్ సర్కారు ఉందా? అని టీపీసీసీ అధికార ప్రతినిధి రియాజ్ ప్రశ్నించారు. బీసీ మంత్రులుగా చెప్పుకునే వారు కాంగ్రెస్ సామజిక న్యాయం గురించి మాట్లాడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నాలుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేస్తే మూడు చోట్ల బీసీ వర్గాలకు చెందిన వారే సీఎంలుగా ఉన్నాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి కనీసం బీసీని అధ్యక్షుడిని చేసే ధైర్యముందా? అని ప్రశ్నించారు.

కేసీఆర్ స్పందించాలి :దయాకర్

ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల గురించి స్పందించి...మాట్లాడాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బీసీకు ఎన్ని నిధులు ఖర్చుపెట్టారో మంత్రి తలసాని చెప్పగలరా? అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన అవినీతి ఆరోపణలు నిరూపించుకోలేక బీఆర్ఎస్ నేతలు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.

బీజేపీ చేతగానితనానికి మణిపూర్ నిదర్శనం ఏఐసీసీ ఆదివాసీ సెల్ ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేతగానితనానికి మణిపూర్ ఘటనలే నిదర్శమని ఏఐసీసీ ఆదివాసీ సెల్ ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్ విమర్శించారు. 85 రోజులుగా మణిపూర్ మండుతోందన్నారు. చాలామంది గిరిజనులు మణిపూర్‌ను వదిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆ రాష్ట్రంలో రెండు తెగల మధ్య బీజేపీ చిచ్చు పెట్టిందని విమర్శించారు. 12 మంది బీజేపీ ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి ఆ పార్టీ ఆదేశంమేరకు ఆందోళనలో పాల్గొంటున్నారని విమర్శించారు.

డబుల్‌బెడ్ రూమ్‌ల కోసం మంత్రి కిషన్‌రెడ్డి డ్రామా ఎమ్మెల్యే సీతక్క

బీఆర్ఎస్, బీజేపీల ఒప్పందంలో భాగంగానే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డబుల్‌బెడ్ రూం ఇండ్లను చూసేందుకు వెళ్లారని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ఎద్దేవా చేశారు. ఆయన్ను అరెస్టుచేయాల్సిన అవసరం లేదని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య ఎప్పటి నుంచో ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సీతక్క విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి తెలంగాణలో తిరిగే ముందు కేంద్ర మంత్రి హోదాలో ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటించాలని సూచించారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో అక్కడికి వెళ్లకుండా ఇక్కడేం చేస్తున్నారని నిలదీశారు. గుజరాత్‌లో మోడీ సీఎంగా ఉన్నప్పుడే గోద్రా ఘటనలో వేలాది మంది మహిళలు చనిపోయారని తెలిపారు. బీజేపీ సర్కార్ రాజకీయం కోసమే తప్ప ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, కిషన్‌రెడ్డి మణిపూర్ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే రాజీనామా చేయాలని కోరారు

. దేశ అస్థిరకు మోడీ విద్వేష రాజకీయాలే కారణం టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్

దేశంలోని నెలకొన్న అస్థిర పరిస్థితులకు మోడీ విద్వేష రాజకీయాలే కారణమని టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ విమర్శించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పాలక ఎన్డీఏను ఓడించేందుకు కాంగ్రెస్ పెద్దన్న పాత్రను పోషిస్తూ 26 ప్రతిపక్ష పార్టీల కూటమిని ఏర్పాటు చేసిందని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ రెచ్చగొట్టుడు రాజకీయాలతో మణిపూర్‌లో విద్వేష మంటలు చెలరేగుతున్నాయని విమర్శించారు. భారత ప్రజల విస్తృత ప్రయోజనాల కోసం, ఫెడరల్ స్ఫూర్తిని నింపేందుకు 'ఇండియా' కూటమిని బలోపేతం చేయాలని కాంగ్రెస్ భావిస్తున్నదని తెలిపారు.

ఇన్ఫోసిస్ రెవెన్యూ అంచనాలకు కోత

- క్యూ1లో రూ.5,945 కోట్ల లాభాలు
- తగ్గిన ఉద్యోగుల సంఖ్య



బెంగళూరు : దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రెవెన్యూ వృద్ధి అంచనాలను తగ్గించుకుంది. ఇంతక్రితం 4-7 శాతం వృద్ధి ఉండొచ్చని అంచనా వేయగా.. తాజాగా దీన్ని 1-3.5 శాతానికి కోత పెట్టుకుంది. గురువారం ఆ కంపెనీ ఆర్థిక ఫలితాలను ప్రకటించిన సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 10.9 శాతం వృద్ధితో రూ.5,945 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.5,360 కోట్ల లాభాలు ఆర్జించింది. గడిచిన క్యూ1లో కంపెనీ రెవెన్యూ 4.2 శాతం పెరిగి రూ.37,933 కోట్లుగా నమోదయ్యింది. 2023 జూన్ ముగింపు నాటికి ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 3,36,294కు తగ్గింది. ఇంతక్రితం మార్చి ముగింపు నాటికి ఈ సంఖ్య 3,43,234 గా ఉంది. బిఎస్ఇలో ఇన్ఫోసిస్ షేర్ 1.73 శాతం తగ్గి రూ.1,448.85 వద్ద ముగిసింది.

ఆపిల్ జిపిటి ఎఐ వస్తోంది...



న్యూయార్క్ : మానవుల ప్రమేయం లేకుండా సమాచార మార్పిడికి వీలుగా కృత్రిమ మేధా (ఎఐ) పరిశోధనలను టెక్ కంపెనీలు పోటాపోటీగా నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా లాంటి కంపెనీలు ఒక అడుగు ముందుకు వేయగా.. తాజాగా ఆపిల్ కంపెనీ కూడా జిపిటి ఎఐని ఆవిష్కరణకు కసరత్తు చేస్తోందని సమాచారం. తన కీలక డేటా సురక్షితంగా ఉండేందుకు ఆపిల్ తన ఉద్యోగులను చాట్‌జిటిపి వంటి ఎఐ టూల్స్‌ను వాడేందుకు అనుమతించడం లేదు. ఈ నేపథ్యంలోనే తమకంటూ ప్రత్యేకంగా ఎఐ టూల్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో కసరత్తు చేస్తోందని.. ఈ క్రమంలోనే సొంత జిపిటి ఎఐని తీసుకొస్తుందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది.

నెట్‌ఫ్లిక్స్ పాస్‌వర్డ్ షేరింగ్ రద్దు

న్యూఢిల్లీ : ప్రముఖ ఒటిటి సంస్థ నెట్‌ఫ్లిక్స్ తన వినియోగదారులు ఇకపై పాస్‌వర్డ్‌ను ఇతరులతో పంచుకోవడానికి వీలు లేకుండా నిర్ణయం తీసుకుంది. భారత్‌లో పాస్‌వర్డ్ షేరింగ్ విధానాన్ని నిలిపివేసినట్లు వెల్లడించింది. అయితే కుటుంబ సభ్యులు మాత్రం పాస్‌వర్డ్‌ను షేర్ చేసుకునేందుకు వీలు కల్పిస్తున్నట్లు పేర్కొంది. కుటుంబ సభ్యులతో కాకుండా ఇతరులతో పాస్‌వర్డ్ పంచుకుంటే అదనంగా సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

ఎంజి మోటార్ అమ్మకాల్లో 21% వృద్ధి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది ప్రథమార్థంలో తమ వాహన అమ్మకాల్లో 21 శాతం వృద్ధి చోటు చేసుకుందని ఎంజి మోటార్ ఇండియా తెలిపింది. 2023 జనవరి నుంచి జూన్ కాలంలో దేశంలో 29,000 యూనిట్ల అమ్మకాలు చేయగా.. గతేడాది ఇదే సమయంలో 24,000 యూనిట్ల విక్రయాలు జరిగాయని పేర్కొంది. తమ అమ్మకాల్లో ఎంజి హెక్టార్ ఎస్‌యువి, ఎంజి జడ్ఎస్ ఇవి ప్రధాన వాటా కలిగి ఉన్నాయని తెలిపింది.

ఆఫీస్ స్పేస్ డిమాండ్‌లో 6% పతనం వెస్టియన్ వెల్లడి



హైదరాబాద్ : దేశంలో కొత్త వ్యాపారాల విస్తరణలో మందగమనం చోటు చేసుకుంటుంది. ప్రస్తుత ఏడాది జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో ఆఫీసు స్పేస్ డిమాండ్‌లో 6 శాతం తగ్గుదల నమోదయ్యిందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ వెస్టియన్ వెల్లడించింది. గడిచిన ఏప్రిల్- జూన్ కాలంలో ఆఫీసు స్పేస్ అద్దె 13.9 మిలియన్ చదరపు అడుగులకు తగ్గిందని.. గతేడాది ఇదే కాలంలో 14.8 మిలియన్ చదరపు అడుగులుగా చోటు చేసకుందని పేర్కొంది. మరోవైపు బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్ నగరాలు మొత్తం ఆఫీసు లిజింగ్‌లో 8.2 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంతో ఏకంగా 59 శాతం వాటాను కలిగి ఉన్నాయని వెస్టియన్ పేర్కొంది. ముంబయి, పూణె, ఢిల్లీ-ఎన్‌సిఆర్, కోల్‌కత్తా నగరాలను ఈ రిపోర్ట్‌లో పరిగణలోకి తీసుకుంది.

చంద్రయాన్-3.. నాలుగో కక్ష్య పెంపు విజయవంతం

నవతెలంగాణ : బెంగళూరు: చంద్రుడిపై పరిశోధనలకుగానూ ప్రయోగించిన 'చంద్రయాన్-3' వ్యోమనౌక.. లక్ష్యం దిశగా సాగుతోంది. ఇప్పటివరకు మూడో కక్ష్యలో భూమిచుట్టూ చక్కర్లు కొట్టిన ఈ వ్యోమనౌకకు సంబంధించిన నాలుగో కక్ష్య పెంపును అంతరిక్ష పరిశోధన సంస్థ గురువారం విజయవంతంగా నిర్వహించింది. బెంగళూరులోని 'ఇస్ట్రాక్' కేంద్రం నుంచి ఈ విన్యాసాన్ని చేపట్టింది. చంద్రయాన్-3కి సంబంధించిన అయిదో, చివరి కక్ష్యను పెంచేందుకు జులై 25న మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య చేపడతామని ప్రకటించింది. నేడు అంతర్జాతీయ చంద్ర దినోత్సవం. ఈ సందర్భంగా చంద్రయాన్-3ని జాబిల్లికి మరింత చేరువ చేస్తూ.. భారత్ ఈ వేడుక చేసుకుంటోంది' అని ట్విటర్ వేదికగా ఇస్రో పేర్కొంది. జులై 14న ఈ వ్యోమనౌకను ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మరుసటిరోజు తొలిసారిగా దీని కక్ష్యను పెంచారు. ఇప్పటివరకు దశలవారీగా నాలుగుసార్లు పెంచి.. చంద్రయాన్-3 జాబిల్లికి చేరువచేస్తున్నారు. అయిదో కక్ష్య పూర్తయిన అనంతరం ఈ వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలోకి వెళ్తుంది. అంతా సజావుగా సాగితే ఆగస్టు 23న సాయంత్రం చంద్రుడిపై ల్యాండర్ అడుగు పెడుతుంది.

మీలా నేనూ మనిషినే: స్పీకర్

నవతెలంగాణ హైదరాబాద్: 'మీలా నేనూ మనిషినే సుమా విందు సమావేశానికి ముఖ్యమంత్రి ఆహ్వానించడంతో వెళ్లా. అక్కడే ఉన్న కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియాగాంధీని మర్యాదపూర్వకంగా పలకరించా. ఇందులో తప్పేమిటి? ఇది ప్రొటోకాల్ ఉల్లంఘన ఎలా అవుతుంది' అంటూ కర్నాటక శాసనసభలో స్పీకర్ యూటీ ఖాదర్ ప్రతిపక్షాలను బుధవారం ప్రశ్నించారు. ఐఏఎస్‌ల సేవలను రాజకీయ సమావేశం కోసం దుర్వినియోగం చేశారని, ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలైన బీజేపీ, జేడీఎస్ స్పీకర్ పోడియంలోకి వచ్చి ధర్నా చేస్తున్న సమయంలో స్పీకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ పదవి రాజకీయాలకు అతీతం, మీరు సోనియాగాంధీ సమావేశానికి వెళ్లడం ద్వారా ప్రొటోకాల్ వ్యవస్థకు కళంకం తెచ్చారంటూ బీజేపీ ఎమ్మెల్యే ఆర్ అశోక్ ఆరోపించడంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. తాను విందుకు మాత్రమే హాజరయ్యానని, రాజకీయ సమావేశంలో పాల్గొనలేదని స్పష్టత ఇచ్చారు. బీజేపీ నేతలు తనపై నిరాధార నిందలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నేతలు ఆహ్వానించినా తాను భోజనం చేసేందుకు వస్తానని, ప్రతిదాన్నీ రాజకీయ కోణంలో చూడటం సరికాదని స్పీకర్ వ్యాఖ్యానించారు.

ఆరోగ్య సేవకులపై అధికభారం

ఆన్‌లైన్ పేరుతో ఒత్తిడి

- సమాన పనికి సమాన వేతనం కరువు
- ఇంకెప్పుడు రెగ్యులర్ చేస్తారని రెండో ఏఎన్ఎంల ఆవేదన



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు చెబుతూ సేవలందిస్తున్న ఆరోగ్య కార్యకర్తలు పని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నారు. నిత్యం ప్రజా ఆరోగ్యం కోసం పరితపించే రెండో శ్రేణి ఆరోగ్య కార్యకర్తల దుస్థితి దయనీయంగా మారింది. పని భారంతో సతమతమవుతున్నారు. ఇంత చేసినా సమాన పనికి సమాన వేతనం లేదు. చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్న వీరికి గౌరవం లేదు.. ఉద్యోగ భద్రత లేదు. పనిభారం తగ్గించి రెగ్యులర్ చేయాలని రెండో ఏఎన్ఎంలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రెండో ఏఎన్ఎంలు ప్రభుత్వం అప్పగిస్తున్న అనేక పనులు చేస్తున్నారు. ఒక ఆరోగ్య కార్యకర్త పరిధిలో 4 గ్రామాలు ఉంటాయి. ఐదు వేల జనాభాకు వీరు సేవలు చేయాల్సి ఉంది. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి. మహిళ గర్భం దాల్చింది మొదలుకొని కాన్పు అయ్యే వరకు రెండో ఏఎన్ఎంలే అన్నీ చూసుకోవాలి. పల్స్ పోలియో, ఓఆర్ఎస్ పంచడం, నట్టల నివారణ మాత్రలు వేయడం, ఎన్‌సిడి, బీపీ, షుగర్, వంటి వ్యాధిగ్రస్తులకు మాత్రలు ఇవ్వాల్సి ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 700 మంది రెండో శ్రేణి ఏఎన్ఎంలు ఉన్నారు. రాష్ట్రంలో 4000 మందిపైగా విధులు నిర్వహిస్తున్నారు. వీరు కొంత కాలంగా తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ఆందోళన చేస్తున్నారు.

ఆన్‌లైన్‌తో నలిగిపోతున్న ఏఎన్ఎంలు

ఒక వైపు ప్రజా ఆరోగ్య సేవల విషయంలోనే తలమునకలు అవుతుంటే.. మరోవైపు చేసిన పనులకు సంబంధించి ఆన్‌లైన్ చేయాలంటూ పై అధికారుల నుంచి రెండో ఏఎన్ఎంలపై ఒత్తిడి వస్తోంది. ఔట్ పేషెంట్ ఆన్‌లైన్, ఇన్‌పేషెంట్, బ్లడ్ కలెక్షన్, లెప్రసీ సర్వే, క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ కావిటి స్క్రీనింగ్, స్కూల్ ఎడ్యుకేషన్ ఇలా మొత్తం 20 సేవలను ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. కలెక్టర్ మొదలు వైద్య అధికారుల వరకు అందరూ ఆన్‌లైన్ సమాచారం అడుగుతారు. ఒక ఆరోగ్య కార్యకర్త గ్రామాల్లో సేవలందిస్తూ ఇవన్నీ చేయాలంటే సాధ్యం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 11 గంటలకు ఫోన్ చేసి సమాచారం అడుగుతారని, నెట్ రావడం లేదన్నా వినిపించుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఇన్ని సేవలు చేసినా కనీస గుర్తింపు లేదు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి చావు ఖర్చులు అయినా ఎరగని క్షేత్ర స్థాయి సిబ్బంది ఉన్నారు.

జీతం తక్కువ ఖర్చులు ఎక్కువ

వేతనాలు తక్కువ ఇస్తూ.. అనేక ఖర్చులు వారిచేత పెట్టిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వ్యాక్సిన్ అమౌంట్ ప్రతి కార్యకర్తకూ ఇవ్వాలి. వచ్చినా పై అధికారులు తీసుకొని రెండు ఏఎన్ఎంలకు ఇవ్వడం లేదు. సేవలను ఆన్‌లైన్ చేయడానికి నెట్ బ్యాలెన్స్‌కు డబ్బులు ఇవ్వడం లేదు. నెట్‌కు ప్రతి నెలా రూ.నాలుగు వందలు, జిరాక్స్ కోసం ఆరు వందల ఖర్చు అవుతోంది. వైద్య రంగానికి సంబంధించిన అనేక పనులను ఆపరేటర్ చేయాల్సి ఉండగా ఏఎన్ఎం నుండే చేయిస్తున్నారు. వీటికోసం వచ్చిన నిధులను సూపర్‌వైజర్లు తీసుకుంటున్నారని తెలిసింది. పల్స్ పోలియో అమౌంట్ సైతం అందడం లేదు. ఔట్ సోర్సింగ్‌కు చెందిన మూడో శ్రేణి సిస్టర్స్‌కు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు.

పని ఒత్తిడితో క్షీణిస్తున్న ఆరోగ్యం

పదేండ్లుగా ఇదే వృత్తిలో ఉన్నాం. రోజుకు 15 గంటలు పనిచేస్తున్నాం. ఆన్‌లైన్ సేవలతో విసిగిపోతున్నాం. పని ఒత్తిడితో ఆరోగ్యం చెడిపోతుంది. రాత్రి 11 తర్వాత కూడా సమాచారం అడుగుతున్నారు. ఒత్తిడి తట్టుకొని పనిచేస్తున్నా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించడం లేదు. వర్క్‌లోడ్ తగ్గించాలి.

సుగుణ, 2 ఏఎన్ఎం, నాగర్‌కర్నూల్

వర్క్‌లోడ్ తగ్గించాలి

హెల్త్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. పని భారం తగ్గించి 8 గంటల పని అమలు చేయాలి. ఇఎస్ఐ వర్తింపజేయాలి. ఎవరైనా ఉద్యోగి మరణిస్తే.. వారి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం చేస్తాం



ఫసియొద్దీన్, రాష్ట్ర అధ్యక్షులు-
తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్

రెండో శ్రేణి ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

రెండో శ్రేణి ఏఎన్ఎంలు పనిభారంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. ఏండ్ల తరబడి పనిచేసినా వారిని రెగ్యులర్ చేయడం లేదు. పీఆర్సీని అమలు చేయడంలో పూర్తిగా వివక్ష చూపుతున్నారు. ఎటువంటి పరీక్షలు లేకుండా వీరిని రెగ్యులర్ చేయాలి. 100 శాతం గ్రాస్ శాలరీని అందజేయాలి.

ఆర్.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగర్‌కర్నూల్



మోడీ ఇంతకాలం ఎందుకు మాట్లాడలేదు? : సీతారాం ఏచూరి



మణిపూర్ అల్లర్లపై ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో సమాధానం చెప్పాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి డిమాండ్ చేశారు. 'మణిపూర్ వివాదంపై స్పందించేందుకు మోడీకి 75 రోజులు పట్టింది. ఇంతకాలం ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారు? మణిపూర్ అంశాన్ని పార్లమెంట్‌లో చర్చకు ఎందుకు అనుమతించడం లేదు. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?' అని ఏచూరి ప్రశ్నించారు. 'మే 4న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు నిన్న విడుదలయ్యాయి. ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని మార్చాలి. బాలికలపై దాడి చేసిన నిందితులకు మరణశిక్ష విధించాలి. అది చట్టప్రకారమే అమలు చేయాలి.' అని డిమాండ్ చేశారు.

ఊమెన్ చాందీకి ఘనంగా తుది వీడ్కోలు

- 150 కిలోమీటర్లు సాగిన అంతిమయాత్ర



తిరువనంతపురం : కేరళ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఊమెన్ చాందీ అంత్యక్రియలు గురువారం ఘనంగా కొట్టాయంలో జరిగాయి. బుధవారం తిరువనంతపురం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర 150 కిలోమీటర్లు సాగి, గురువారం తెల్లవారు జామున 5:30 గంటల సమయానికి ఊమెన్ చాందీ స్వస్థలం కొట్టాయం చేరుకుంది. తరువాత కొద్ది సేపు కొట్టాయం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) కార్యాలయం ముందు ముందు ఊమెన్ చాందీ భౌతిక కాయాన్ని ఉంచారు. ఉదయం 11 గంటల సమయంలో తిరునక్కర మైదానంలో అంత్యక్రియలను నిర్వహించారు. అంత్యక్రియలకు భారీగా ప్రజలు హాజరయ్యారు. బుధవారం సాయంత్రం నుంచే కొట్టాయం వీధులన్నీ జనంతో నిండిపోయాయి. పోలీసులు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పవన్ కల్యాణ్‌పై పరువునష్టం కేసు

- ఉత్తర్వులు జారీచేసిన అజయ్‌జైన్




అమరావతి : వలంటీర్లపై వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై పరువు నష్టం కేసు నమోదు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. పవన్‌పై కేసు నమోదు చేయాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించారు. వలంటీర్లను, ఆ విభాగంలో పనిచేస్తున్న మహిళలను కించపరిచేలా పవన్ కల్యాణ్ వాఖ్యలు ఉన్నాయని, అవమానకరమైన, విషపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు అందులో పేర్కొంది. ఈ మేరకు సెక్షన్ 199/4 కింద కేసు నమోదుకు ఆదేశించడంతోపాటు నోటీసును మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో అందించారు. నిరంతరం ఇంటింటికీ తిరిగి సేవలు చేస్తున్న ఈ వ్యవస్థకు దురుద్దేశాలు ఆపాదించారని నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 9న ఏలూరులో జరిగిన వారాహి విజయయాత్రలో వలంటీర్లపై పవన్ కల్యాణ్ పలు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 29 వేలమంది మహిళలు మిస్సయ్యారని, వారిలో 14 వేలమంది ఆచూకీ ఉందని, మిగిలిన వారి ఆచూకీ తెలియడం లేదని, ఎన్‌సిఆర్‌బి నివేదికలో ఈ విషయాలు తెలిశాయని విమర్శించారు. అలాగే వలంటీర్లు ఇళ్లలోకి వెళ్లి ఒంటరి మహిళల వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారని, ఈ డేటా ఎవరి వద్దకు వెళు తుందో కూడా తెలియదని పేర్కొన్నారు. అజయ్ జైన్ జారీచేసిన నోటీసులో ఈ అంశాలన్నిటినీ ప్రస్తావించారు. విమర్శలు చేస్తే కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని సీనియర్ న్యాయవాదులు చెబుతున్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేసే హక్కు ఉందని, తప్పని తేలితే చెప్పాలి తప్ప కేసులు నమోదు చేసి వేధించడం సరికాదని పేర్కొన్నారు.

అరెస్టు చేసుకోండి పవన్

తాను దెబ్బలు తినడానికి రెడీగా ఉన్నానని, అరెస్టు చేసుకోవచ్చని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ తెలిపారు. కేసు నమోదు చేసినంత మాత్రాన భయపడేది లేదని అన్నారు. డేటా చౌర్యం ప్రమాదకరమైందని హెచ్చరించారు. సేకరించిన డేటా ఎక్కడకు వెళుతుందో, ఎవరికి చేరుతుందో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నిటినీ కేంద్ర హోంశాఖ దగ్గరకు తీసుకెళతానని పవన్ తెలిపారు.

విద్య ప్రతి విద్యార్థి హక్కు

- ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ
- ముగిసిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర



భీమవరం : విద్య అనేది ప్రతి విద్యార్థికీ జన్మహక్కుగా ఉండాలని ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ అన్నారు. అయితే, నేడు దేశంలో అటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ విద్యాలయాల్లో సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11న నరసాపురంలో ఎస్ఎఫ్ఐ ప్రారంభించిన విద్యార్థి సంగ్రామ సైకిల్‌యాత్ర గురువారం భీమవరంలో ముగిసింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి.వాసు అధ్యక్షతన లాంచీలరేవు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభలో నితీష్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పేరుకుపోయిన విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ 77ను తీసుకొచ్చి పేద విద్యార్థులందరికీ ఉన్నత విద్యను దూరం చేసిందన్నారు. 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తాము అధికారంలోకి రాగానే మెగా డిఎస్‌సి నిర్వహించి భర్తీ చేపడతామని ఇచ్చిన హామీని జగన్మోహన్‌రెడ్డి విస్మరించారని తెలిపారు. పాఠశాలలు ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం జిఒ 117 ద్వారా మూసివేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, జిఒ 77 రద్దు చేయాలని, పీజీ విద్యార్థులకు విద్యా దీవెన అమలు చేయాలని డిమాండ్ చేశారు. సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.ధనుష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాన్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ధర్మాసనానికి ఢిల్లీ ఆర్డినెన్స్ కేసు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీల విషయంలో కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ ఆప్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గురువారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే కేసును రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేస్తున్నట్లు తెలిపింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అందుబాటులో వుంచుతామని వెల్లడించింది. ఈ పిటిషన్‌పై తమ వైఖరి తెలియచేయాలంటూ సుప్రీం కోర్టు ఇటీవల కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీలో పాలనా సర్వీసులపై నియంత్రణ అధికారం స్థానికంగా ఎన్నికైన ప్రభుత్వానికే ఉంటుందని సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం మే నెలలో కీలక తీర్పు వెలువరించింది. అయితే అధికారాల నియంత్రణ విషయంలో లెఫ్టినెంట్ గవర్నర్‌ను తుది మధ్యవర్తిగా చేస్తూ కేంద్రం మే 19న ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. ఆప్ ప్రభుత్వం దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా విమర్శించింది. ఆర్డినెన్స్‌ను రద్దు చేయడంతోపాటు దానిపై మధ్యంతర స్టే విధించాలని 'సుప్రీం'లో పిటిషన్ వేసింది. అయితే, మధ్యంతర స్టే విధించేందుకు నిరాకరించిన సుప్రీం కోర్టు కేంద్రానికి, లెఫ్టినెంట్ గవర్నర్‌కు నోటీసులు జారీ చేసింది. తాజాగా కేసును రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది.

ఢిల్లీ ప్రభుత్వ పిటిషన్ తిరస్కృతి

అయితే 370వ అధికరణ కేసు కన్నా ముందుగా ఈ పిటిషన్‌ను విచారించాలని, దీనిపై జాప్యం జరిగితే పాలనా యంత్రాంగంలో ప్రతిష్టంభన నెలకొంటుందని ఢిల్లీ ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ పేర్కొన్నారు. ఆయనచేసిన అభ్యర్థనను చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తిరస్కరించింది.

చీతాల మృతిపై వివరణివ్వండి : సుప్రీం

న్యూఢిల్లీ: 'ప్రాజెక్ట్ చీతా'లో భాగంగా విదేశాల నుంచి తీసుకొచ్చిన చీతాలు ఒక్కొక్కటిగా మరణిస్తుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి 20 చీతాలను తీసుకొచ్చారు. వాటిని మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో విడిచిపెట్టారు. ఇందులో ఇప్పటి వరకు 8 చీతాలు మరణించాయి. మరో రెండు చీతాల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. విదేశాల నుంచి తీసుకొచ్చిన వాటిలో 40శాతం చీతాలు మత్యువాత పడ్డాయని, ఇది మంచి సంకేతం కాదని పేర్కొంది.



మీడియాతో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

7న ఢిల్లీలో నిర్వాసితుల ధర్నా

తక్షణమే వరద సహాయక చర్యలు చేపట్టాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

రాజమహేంద్రవరం : గోదావరి వరద బాధితులకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం కాఫర్ డ్యామ్ కారణంగా మూడేళ్లుగా విలీన మండలాలు పూర్తిగా ముంపునకు గురౌతున్నాయన్నారు. గతేడాది వరదలకు ప్రభుత్వం తాగునీరు కూడా అందించలేకపోయిందని గుర్తు చేశారు. కొండలు, గుట్టలపైకి వెళ్లి నిర్వాసితులు ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు. టార్పాలిన్లు, కొవ్వొత్తులు సైతం అందించలేదని విమర్శించారు. గతేడాది అనుభవాలతో అయినా ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నిర్వాసితులకు పునరావాసం తన బాధ్యత కాదంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు అండగా అన్ని పార్టీలు కలిసి రావాలన్నారు. జాతీయ సమస్యగా పరిగణించి ఆగస్టు 7న ఢిల్లీలో జరగబోయే ధర్నాకు తరలి రావాలని కోరారు. పోలవరంపై పార్లమెంటులో వైసిపి, టిడిపిలకు చెందిన ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కోరారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రాజెక్టు నిర్మాణంలో తొలుత నిర్వాసితులకు న్యాయం చేయాలని సెక్షన్ 90 స్పష్టంగా చెబుతోందన్నారు. పునరావాసం కేంద్ర ప్రభుత్వం బాధ్యతేనని తెలిపారు. ప్రాజెక్టు అంచనా విలువ రూ.55 వేలకోట్లలో రూ.35 వేల కోట్లు పునరావాసానికే ఖర్చు చేయాలని తెలిపారు. ఈ గణాంకాలే పునరావాసం ప్రాధాన్యతను వివరిస్తున్నాయన్నారు. పోలవరం నిర్వాసితుల పోరాటానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 1.06లక్షల కుటుంబాలల్లో 12 వేల కుటుంబాలకు మాత్రమే పరిహారం అందించారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

రాబోయే ఎన్నికల్లో పొత్తులపై ఓ విలేకరి ప్రశ్నించగా... బిజెపితో ప్రత్యక్షంగా.. పరోక్షంగా కలిసి పనిచేసే పార్టీలతో కలిసి వెళ్లబోమని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జనసేన, బిజెపిల పొత్తు ఆత్మహత్యా సదృశ్యమన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న అనేక ప్రాంతీయ పార్టీలు భూస్థాపితం అయ్యాయని, వర్తమాన రాజకీయాలే ఒక ఉదహరణ అని వివరించారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్, టిడిపి అధినేత చంద్రబాబు ఖచ్చితమైన అభిప్రాయం ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నించారు. యుసిసిని మైనార్టీలే కాదు హిందూ మహిళలు కూడా అంగీకరించబోరన్నారు. ఆ చట్టం అమల్లో ఉన్న గోవాలోని బహుభార్యత్వాన్ని ఇందుకు ఒక ఉదాహరణగా చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించే చట్టాల అవసరం ఉందని చెప్పారు. వైసిపి, జనసేన, టిడిపిలు గోడమీద పిల్లుల్లా వ్యవహరించడం తగదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్ పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్‌తో జాగ్రత్త

టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వర్షాల నేపథ్యంలో విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘుమా రెడ్డి ప్రజలకు సూచించారు. విద్యుత్‌కి సంబంధించి ఎలాంటి అత్యవసర పరిస్థితి వున్నా 1912 / 100 / స్థానిక ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్‌తో పాటు విద్యుత్ శాఖ ప్రత్యేక కంట్రోల్ రూమ్ 7382071574, 7382072106, 7382072104 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. దీనికి తోడు సంస్థ మొబైల్ యాప్, వెబ్‌సైట్, ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా కూడా విద్యుత్ సంబంధిత సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వానాకాలం ముగిసేవరకూ ప్రతి జిల్లా, సర్కిల్ కార్యాలయాల్లోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి చీఫ్ జనరల్ మేనేజర్, సూపరిండెంట్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వాతావరణంలో వస్తున్న మార్పులను నిరంతరం గమనిస్తూ ఎప్పటికప్పుడు క్షేత్ర సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలనీ, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించామన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి 345 కరెంట్ స్తంభాలు విరిగిపోయాయనీ, వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంత వర్షమున్నప్పటికీ ఎక్కడ కూడా కరెంట్ పోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. ఇంజినీర్స్, ఇతర అధికారులు హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్టు వివరించారు.

ప్రజలకు సీఎండీ సూచించిన జాగ్రత్తలివే

- వర్షాలు పడేటప్పుడు స్టే వైర్, విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలబడరాదు. వాటికి దూరంగా ఉండాలి. పశువులను, పెంపుడు జంతువులను కూడా వాటివైపు వెళ్లనీయొద్దు.
- రోడ్లమీదగానీ, నీటిలో కాని విద్యుత్ తీగ పడి ఉంటే తొక్కకూడదు. వాటి మీద నుంచి వాహనాలు నడపరాదు. ఎక్కడైనా తెగిపడ్డట్టు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలి.
- విద్యుత్ స్తంభాలను, స్టే వైర్ల ను తాకరాదు. ఒక వేళ ఎవరైనా తాకి విద్యుత్ షాక్ బారిన పడ్డప్పుడు వారిని రక్షించడానికి విద్యుత్ ప్రవాహకాలైన లోహపు రాడ్లను ఉపయోగించకుండా చెక్క/ ప్లాస్టిక్‌తో చేసిన పైప్‌లను మాత్రమే వాడాలి.
- చెట్ల కొమ్మలు, వాహనాలు, భవనాలపై తెగి పడ్డ తీగలుంటే అప్రమత్తంగా ఉండాలి.



- భారీ గాలులు, వర్షం పడేటప్పుడు విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులున్నట్లయితే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసి వెంటనే కంట్రోల్ రూమ్ కి తెలపాలి.
- విద్యుత్ అంతరాయం ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్ కు సంప్రదించే వినియోగదారులు తమ బిల్లుపై ముద్రితమైన యూఎస్‌సీ నెంబర్‌ను సిద్ధంగా ఉంచుకోవాలి.
- లోతట్టు ప్రాంతాలు, ముంపునకు అవకాశమున్న ప్రాంతాల్లో నివసించే వినియోగదారులు నీటి ప్రవాహం అధికంగా నున్నప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలపాలి.
- అపార్ట్‌మెంట్‌లలోని సెల్లార్లల్లోని మీటర్ల వల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దయచేసి వాటిని పై పోర్షన్‌లో పెట్టుకోండి. ఇంకా సెల్లార్‌ల్లో ఉన్న మీటర్లను పై పోర్షన్‌లలోకి పెట్టేందుకు విద్యుత్ సిబ్బందిని సంప్రదించండి.

24 గంటలూ అందుబాటులో కంట్రోల్ రూమ్

టీఎస్ఎన్పీడీసీఎల్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతి ఒక్క సర్కిల్ పరిధిలో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు అధికారులను ఆదేశించారు. డైరెక్టర్లు, ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిళ్ళ సూపరింటెండింగ్ ఇంజినీర్లతో రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాల పై అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క స్టాఫ్ విధిగా హెడ్ క్వార్టర్స్‌లో ఉంటూ సేవలందించాలని ఆదేశించారు. అత్యవసరంగా స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాలలో విద్యుత్ సంస్థకు ఎక్కువ నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సత్వర చర్యలు తీసుకుంటూ నష్టం వాటిల్లకుండా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల తరలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి తీర ప్రాంతాలైన భద్రాచలం, భూపాలపల్లి, మంథని పరిసర ప్రాంతల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎక్కడా విద్యుత్ అంతరాయాలు లేకుండా సరఫరా అందించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల వెహికల్ ను సిద్ధంగా పెట్టుకోవాలని తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబరు.1800 4250028 కు లేదా 1912 కు ఫోన్ చేయాలని సూచించారు. సమీక్షలో డైరెక్టర్లు బి. వెంకటేశ్వర రావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్ రెడ్డి, ఇన్‌చార్జి డైరెక్టర్ వి.తిరుపతి రెడ్డి, సీజీఎంలు, 16 సర్కిళ్ల ఎస్ఈలు పాల్గొన్నారు.